VISALANDHRA VIJAYAWADA Phone No. 396

+01670

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. H-203 A

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28.00	30.00
ఆరు మాసాలు	14.00	15.00
మూడు మాసాలు	7.00	7.75
ఒక మాసం	2.40	2.60

విశాలాంధ్ర

విజయవాడ] 8-3-1964 • ఆదివారం [సంపుటి 13 సంచిక 339



గుంటూరులో ఫ్యాక్టరీలవద్ద 25 వేలమంది కార్మికుల ప్రదర్శన

తమ కోర్కెలకై శ్రమజీవుల దేశవ్యాపిత ఆందోళనోద్యమంలో ద్వితీయ ఘట్టం ప్రారంభం

15 నిమిషాలు ఆలస్యంగా పనికి హాజరు

గుంటూరు, మార్చి 7

గుంటూరు పట్టణంలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న 25 వేల మంది కార్మికులు ఈరోజు ఉదయం పనులలోకి వెళ్ళేముందు 15 నిమిషాలసేపు ఆయా ఫ్యాక్టరీల, కంపెనీల, ముందు నిలబడి తమ జాతీయ కోర్కెలను తీర్చాలని నినాదాలు చేశారు.

దీనితో అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్మికుల జాతీయ కోర్కెలు సాధించడానికి ఇచ్చిన పిలుపులో ద్వితీయ ఘట్టం ప్రారంభమైంది.

(ప్రథమ ఘట్టం గతనెల 20 వ తేదీనుండి 28 వ తేదీ వరకు జరిగిన నిరాహారదీక్ష)

గుంటూరులో జరిగిన ఈ ప్రదర్శనలో మునిసిపల్, ఇంజనీరింగ్, పొగాకు, ప్రెస్ కార్మికులు తదితర పారిశ్రామిక సంస్థలలోని కార్మికులు పాల్గొన్నారు.

గుంటూరు పొగాకు కంపెనీ ఉద్యోగుల నిరాహారదీక్ష విరమణ

15 వేలమంది సమక్షాన

గుంటూరు, మార్చి 6

గుంటూరులోని గోగినేని అండు మిట్టపల్లి (జి. టి. యల్) పొగాకు కంపెనీనుండి తొలగించిన 12 మంది ఉద్యోగులను తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతూ గత 11 రోజులనుండి యిక్కడ నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీయుతులు కోడుగడ్డ రామకోటి, కోడుగడ్డ దేవసహాయం బొమ్మినేని వెంకటేశ్వర్లు నేడు మధ్యాహ్నం తమ దీక్షను విరమించారు.

ఇండియన్ టుబాకో అసోసియేషన్ ప్రతినిధి శ్రీ వై. కె. యస్. ప్రకాశరావు, గోర్డెన్ టుబాకో కంపెనీ మేనేజరు శ్రీ మంగళదాసుగార్లు ఉభయులూ యే తీర్పు యిచ్చినా ఆ తీర్పును తొలగించబడిన ఉద్యోగులు, మేనేజిమెంటు ఉభయులూకూడ ఆమోదించేహామీపై ఈ దీక్షను విరమించారు.

జి. టి. యల్ కంపెనీ మేనేజిమెంటు వద్దనుండి తొలగించబడిన 12 మంది ఉద్యోగులు రిట్రెంచిమెంటు కాంపన్‌సేషన్ తీసుకున్నారు గనుక, జి. టి. యల్ మేనేజిమెంటుకుగానీ, గోగినేనిఅండ్‌మిట్టపల్లికంపెనీ మేనేజిమెంటుకు గానీ వీరి విషయంలో యెట్టిబాధ్యత లేదని మేనేజిమెంటువారు గతంలో వాదించారు.

కాగా ప్రస్తుతం వీరి నిరాహారదీక్ష తరువాత గతంలో తొలగించిన ఉద్యోగుల నందరినీ తిరిగి పనిలోకి తీసుకొనడానికి మేనేజిమెంటు అంగీకరించింది

వీరిని శాశ్వతంగా తీసుకొనేది లేదా తాత్కాలికంగానా లేక రోజువారి కూలీమీదనా, నెలజీతంపైన తీసుకుంటారా అనే విషయంపై ఎంప్లాయీస్ యూనియన్‌కూ మేనేజిమెంటుకూ ఒప్పందం కుదరలేదు.

ఈ విషయమై రెండు మూడు రోజులలో మధ్యవర్తులు తీర్పు ఇవ్వనున్నారు.

జయంతి పొగాకు కంపెనీవద్ద నిరాహార వ్రతం కొనసాగించిన కోడుగడ్డ రామకోటికి ప్రభుత్వ లేబరు ఆఫీసరు మజ్జిగ ఇవ్వడంతో ఈ నిరసన దీక్ష ముగిసింది.

ఈ సందర్భంలో 15వేల మంది కార్మికులు హాజరయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ మల్లయ్యలింగం టుబాకో ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఆచారి ఈ సందర్భంలో ప్రసంగించారు.

అలాగే గోగినేని అండు మిట్టపల్లి కంపెనీ వద్ద కాశీ విశ్వేశ్వర పొగాకు కంపెనీ వద్ద నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీయుతులు కోడుగడ్డ దేవసహాయం, బొమ్మినేని వెంకటేశ్వర్లు 2 వేల మంది కార్మికుల సమక్షంలో తమ దీక్షను విరమించారు.

కాశ్మీర్ విషయమై టాల్బోట్ చర్చలు

భారత ప్రభుత్వ మంత్రులతో

న్యూఢిల్లీ, మార్చి 6

భారత ప్రభుత్వ మంత్రులతోనూ, అధికారులతోనూ తాను జరిపే చర్చలలో కాశ్మీర్ సమస్య కూడా ఒక విషయంగావుంటుందని అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి ఫిలిప్ టాల్బోట్ నేడిక్కడ అన్నారు.

మద్రాసునుండి నేటిరాత్రి యిక్కడికివచ్చిన టాల్బోట్ విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ ఉభయులకు ఆసక్తిదాయకమైన అనేక విషయాలనుగురించి తాను చర్చలు జరుపుతానని. ఆ విషయాలలో కాశ్మీర్ సమస్య కూడా ఉంటే తాను చాలా సంతోషిస్తానని అన్నారు.

భారతప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చలలోకి తీసుకురాకపోతే మీరే ఆ విషయాన్ని తీసుకువస్తారా అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఒకసారి చర్చలలోకి దిగినాక ఏ విషయమైనా చర్చలలోకి రావచ్చునని ఆయన అన్నారు.

పాకిస్తాన్ చైనా వైపు మొగ్గుచున్నదృష్ట్యా భారత-అమెరికాల మధ్య సంబంధాలు బలపడటానికి వీలున్నదా అని అడిగిన దానికి సమాధానం చెబుతూ చాలా కాలంగా భారత-అమెరికాలమధ్యమంచిసంబంధాలున్నాయనిఅన్నారు.

ప్రశ్న: సూపర్‌సానిక్ విమానాల పట్ల ఇక్కడ ఆసక్తిని చూపుతున్నందువల్ల వాటి సప్లయివిషయమై ఏమైనాచర్చలు జరుపుతారా?

టాల్బోట్: ఏ ప్రత్యేక విషయంపైనా చర్చలు జరపడానికి రాలేదు సైనికసహాయం విషయమై భారత - అమెరికాలమధ్య సంభాషణలు జరిగాయి

ఈ పర్యటన సాధారణమయినదేనని, వివిధ దేశాలలో తన పర్యటనలో ఇది కూడా ఒకటని ఆయన అన్నారు

రేపు రక్షణమంత్రి చవాన్‌తో ఆయన సంభాషణలు జరుపుతారు తర్వాత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీయమ్. జె. దేశాయి, విదేశాంగ కార్యదర్శి వై. డి. గుండేవియాలతో కూడా చర్చలు జరుపుతారు.

“భద్రతా సమితి సమావేశానికి మంత్రులు వెళ్ళరు”

విదేశాంగశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6

పాకిస్తాన్ ప్రభుత్వ విజ్ఞప్తిని పురస్కరించుకొని భద్రతాసమితి అధ్యక్షులు తిరిగి సమితి సమావేశాన్ని ఏర్పాటుచేస్తే భారత ప్రభుత్వం ఆ సమావేశానికి ఏ మంత్రినీ పంపదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

1948 వ సంవత్సరంనుండి భద్రతాసమితి ఎజెండాలో ఈ సమస్య ఉన్నదృష్ట్యా అటువంటి సమావేశంలో భారత ప్రభుత్వం పాల్గొన్నా, పార్లమెంటు సమావేశం జరుగుతుండగా ఏమంత్రినీ న్యూయార్కు పంపటం సాధ్యంకాని పని అని ఆయన అన్నారు.

భద్రతాసమితి సమావేశానికి హాజరుకావటానికి భారత ప్రభుత్వం ఏమాత్రం జంకదని, గత సమావేశంలో మన వైఖరిని విద్యామంత్రి అతి స్పష్టంగా వివరించారనీ ఆయన అన్నారు.

తేదీ ఆ ప్రతినిధి ఈ దిగువవిషయాలను చెప్పారు.

మొన్నటి భద్రతా సమితి సమావేశం 38 (2) రూలు క్రింద వాయిదా వేశారు.

38 (2) వ రూలు క్రింద సమావేశం నిరవధి [illegible] రూలు ప్రకారం ఏదో ఒక తేదీవరకు వాయిదా వేయవచ్చు.

చర్చను తాత్కాలికంగా వాయిదా వేయమని ఫిబ్రవరి 17 వ తేదీన పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భద్రతా సమితిని కోరారు తన ప్రభుత్వంతో చర్చలు జరపడానికి ఆ వ్యవధి కావాలని ఆయన అన్నారు.

మూడు వారాలుగా సమితి సమావేశంలో పాల్గొంటున్న భారతప్రతినిధి ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. అందరూ అప్పటికే మాట్లాడటం పూర్తయినది గనుక ఒకటి రెండు రోజులయితే ఉంటానని భారత ప్రతినిధి చెప్పారు. పాకిస్తాన్ ప్రతినిధి ఒక్కరి సౌకర్యంకోసం సమావేశం వాయిదా వేయడానికి వీలులేదని స్పష్టం చేశారు.

అయినా సమితి అధ్యక్షులు 38 (2) రూలు క్రింద సమావేశాన్ని వాయిదా వేశారు.

ఇప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వం భద్రతాసమితి అధ్యక్షునికి పంపిన లేఖ భారత ప్రభుత్వానికి కూడా అందింది. ఈ విషయమై భారతవైఖరిని త్వరలో సమితి అధ్యక్షునికి అందచేస్తాం.

భద్రతాసమితి సభ్యదేశాల రాయబారులతో శ్రీ ఝా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 6

భద్రతాసమితిలో సభ్య దేశాలకు చెందిన రాయబారులలో కామన్‌వెల్తు కార్యదర్శి శ్రీ యస్. ఝా నేడు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యాలయంలో నేడు సంభాషణలు జరిపారు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, మొరాకో రాయబారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

కాశ్మీర్ విషయమై తిరిగి భద్రతాసమితి సమావేశం జరపాలని పాకిస్తాన్ ప్రతిపాదన దృష్ట్యా భారతవైఖరిని ఆయా రాయబారులకు శ్రీ ఝా తెలియచేశారు

మేనెలలో కృశ్చేవ్ కైరో సందర్శన

కైరో, మార్చి 6

అస్వాన్ డాం వద్ద నైలునది జలాలను మళ్ళించే సందర్భంగా జరిగే ఉత్సవాలకు హాజరయ్యేందుకుగాను వచ్చే మేనెలలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ కైరో వెళనున్నారు ప్రపంచంలో కెల్లా ఎత్తయిన ఈ డాంను సోవియట్ ఆర్థిక సాంకేతిక సహాయంతో ఐక్య అరబ్ రిపబ్లిక్ నిర్మిస్తూంది.

గత పదిరోజులుగా మాస్కో, కైరోల మధ్య ఈసందర్శన విషయమై సంప్రదింపులు జరిగాయని అధికారవర్గాలు నేడు తెలియచేశాయి.

పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూర్ 70 వ ఏట నేడు మృతిచెందారు.

చౌ - సిరిమావో చర్చలపై నివేదిక

భారతప్రభుత్వానికి అందజేత

కొలంబో, మార్చి 7

భారత-చైనా సరిహద్దు వివాదంపై చైనా ప్రధాని చౌ-ఎన్-లై, సిరిమావో బండారు నాయకేల మధ్య జరిగిన సంప్రతింపులను గురించిన నివేదిక భారత ప్రభుత్వానికి అందిందన్ని రూఢిగా తెలుస్తోంది

కొలంబో ప్రతిపాదనలను ఆచరణలో ఆమోదించడానికి చైనా సిద్ధంగా ఉన్నదనే

(మిగతా 2 వ పేజీలో)

తూర్పుగోదావరి జిల్లా రామచంద్ర పురంలో శ్రీయుతులు కాకి సూరిరెడ్డి, రాజారెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణమూర్తి గార్ల నాయకత్వాన సత్యాగ్రహం జరిపిన 51 మందిగల పురుషుల దళం. మొదటి భాగం ఆసందర్భంలో జరిగిన కాడెద్దుల పూరేగింపు.

బోధన్, గన్నవరం మొదలగుచోట్ల కాంగ్రెసువారి సత్యాగ్రహం

హుజూర్‌నగర్, మానుకోటల్లో స్త్రీల పికెటింగ్

రక్షణచట్టం క్రింద సత్యాగ్రహుల అరెస్టులు

విజయవాడ, మార్చి 6

రాష్ట్రమంతటా అనేక కేంద్రాలలో సత్యాగ్రహం ఉధృతంగా కొనసాగుతోంది బోధన్, గన్నవరం మొదలగు కేంద్రాలలో కాంగ్రెసు వాదులు తమ పార్టీ జెండాలతో వచ్చి సత్యాగ్రహంలో పాల్గొన్నారు హుజూర్‌నగర్, మానుకోట మొదలగుచోట్ల పెద్దఎత్తున స్త్రీలు పికెటింగ్ చేశారు.

కోట్టిపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్, కమ్యూనిస్టు స్వతంత్ర పార్టీలకు చెందిన రైతు, వ్యవసాయ కార్మికులు 88 మంది శ్రీ పాకలపాటి వెంకటరత్నంగారి నాయకత్వాన 6 వ తేదీన స్థానిక తహసీల్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు.

తాలూకా కేంద్రంలో యీ సత్యాగ్రహ దళానికి నియోజకవర్గ ఆ వ కార్యాచరణ సమితి సమావేశకర్త శ్రీ మానికొండ సుబ్బారావు. శ్రీ నండూరి సీతాపతి, శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ ప్రభృతులు స్వాగతమిచ్చారు.

సత్యాగ్రహులందర్నీ సాయంత్రం మూడు గంటలకు పోలీసులు అరెస్టు చేశారు.

భీమవరం

భీమవరానికి 12 మైళ్ళ దూరంలో ఉన్న కలగొట్ల గ్రామానికి చెందిన 26 మంది శ్రీ దండ్రెడ్డి వెంకటరత్నం నాయకత్వాన భీమవరం తహసీల్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. వీరిలో 25 ఎకరాలకు పైబడిన ధనిక రైతులు కూడ ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.

సత్యాగ్రహులను పోలీసులు తాలూకా కార్యాలయ ద్వార వద్ద అటకాయించారు.

నరసన్నపేట

కోమర్తి గ్రామానికి చెందిన 28 మంది దళం శ్రీయుతులు టి. అంజలప్పలు, కె అనిరివాడు, జి సుబ్బయ్యగార్లనాయకత్వాన నరసన్నపేట తహసీల్ కార్యాలయంముందు ఈ నెల 6 వ తేదీన శాంతియుతంగా పికెటింగు చేశారు.

కరీంనగర్

ఈ నెల రెండవ తేదీన 30 మంది దళం, 3 వ తేదీన 50 మంది దళం, నాలుగవ తేదీన 40 మందిదళం కరీంనగర్‌లో సత్యాగ్రహం చేశారు, వీరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ దళాలకు శ్రీయుతులు ముత్యాలు, కాయకొండ నారాయణ, నర్లపురం ఐక్కారెడ్డి నాయకత్వం వహించారు. వీరందరూ 30 మైళ్ళు నడిచివచ్చి సత్యాగ్రహం చేశారు.

కరీంనగరంలో 2వ తేదీన రెండు గ్రామాల ప్రజలు శ్రీ ముత్యాలు నాయకత్వములో సత్యాగ్రహం చేశారు పాల్గొన్నగ్రామాలు: ఇందుర్తి నర్సింగాపురం. ఇందుర్తి గ్రామం కరీంనగరానికి 20 మైళ్ళదూరం. కాలినడకన ముప్పైమంది మండుటెండలు లెక్కచేయక కరీంనగరంవచ్చి సత్యాగ్రహంలోపాల్గొన్నారు. అందరూ అరెస్టు చేయబడి సాయంత్రం విడిచిపెట్టబడ్డారు.

మూడవ తేదీన అయిదు గ్రామాల ప్రజలు తండలు పైగా కరీంనగరం వచ్చి చేరారు ఇందులో దేవత నారాయణగారి నాయకత్వములో కొండగ్రామం రైతులు, వ్యవసాయ కూలీలు 18 మైళ్ళనుండి కాలినడకన వచ్చి చేరారు తదుపరి తీగలగుట్టపల్లి, దుర్శాపురం, చర్లపురం, గంగిపెల్లి రైతాంగం ఒకరి పిదప ఒకరు బారులుతీరి శ్రీ నారాయణగారి నాయకత్వములో కలెక్టరు ఆఫీసు ముందు పికెటింగు చేసి అరెస్టు అయ్యారు. పోలీసు పెండల్లో ఆపిన ఈ సమరాన్ని ఇది యింతటితో అంతమయిందని అధికార్లు అంచనావేశారు. కాని, మున్నరిగొన్న ఉత్సాహంతో సత్యాగ్రహులు వస్తున్నారు. ఎండల తీవ్రం హెచ్చుతున్నా సత్యాగ్రహుల సంఖ్య తగ్గటంలేదు. రైతాంగం మోటలు, యాత్రాలు, గూడలతో, దివారాత్రం పనులలో మునిగివున్నా, నీరులేక పైరు ఎండుతున్నా కరీంనగర్‌వచ్చి సత్యాగ్రహం చేస్తూనే వున్నారు, తుది విజయం లభించేవరకు పట్టినపట్టు విడిచేదిలేదని చాటి చెప్పుతున్నారు. (వి. వి.)

నల్లగొండ

దాసగూడెం, గుమ్మళ్ళబావి, యెల్లారెడ్డిగూడెం గ్రామాలకు చెందిన 48 మంది శ్రీ ఇల్లెందుల పిచ్చయ్య (ఎల్లారెడ్డి గూడెం పంచాయతీ అధ్యక్షులు) శ్రీ చూకుళ్ళ ముత్తయ్య నాయకత్వాన నల్లగొండ జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ఈ నెల 6 వ తేదీన పికెటింగ్ చేశారు.

దర్శి

నెల్లూరుజిల్లా దర్శి తాలూకా తూర్పు చౌటపాలెం గ్రామానికి చెందిన 35 మంది శ్రీయుతులు అబ్రహాం యేసుగార్లనాయకత్వాన దర్శి తహశీల్ కార్యాలయం ముందు ఈ నెల 2 వ తేదీన సత్యాగ్రహం చేశారు.

మారెళ్ళ, వుప్పలపాడు గ్రామాలకుచెందిన 23 మంది శ్రీయుతులు గెద్దం గోపాలస్వామి, జక్కుల చినకోటయ్య, ముంగర నరసారెడ్డి గార్ల నాయకత్వాన ఈనెల 6 వ తేదీ జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

కావలి

నెల్లూరుజిల్లా కావలి తాలూకా చేవూరు, చెన్నాయపాలెం గ్రామాలకు చెందిన 17 మంది శ్రీ అజయకుమార్ నాయకత్వాన కావలి తాలూకా కార్యాలయం ముందు ఈనెల 6 వ తేదీన సత్యాగ్రహం చేశారు.

బోధన్

బోధన్ తాలూకా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ పరుచూరి సూర్యనారాయణ నాయకత్వాన 40 మంది దళం బోధన్ ఆర్. డి. వో కార్యాలయం ముందు ఈ నెల 6 వ తేదీన సత్యాగ్రహం చేశారు. ఈ దళంలో శ్రీయుతులు వి బాలయ్య, కన్నెగంటి నరసింహారావు, శివరామకృష్ణ, కొత్త హనుమంతరావు, గద్దె కృష్ణమూర్తి టి కృష్ణమూర్తిగార్లతోపాటు మరో ఆరుగురు స్త్రీలుకూడా పాల్గొన్నారు.

దీనికి ముందు బోధన్ మున్సిపాలిటి మాజీ అధ్యక్షులు, ప్రముఖ కాంగ్రెసువాది అయిన శ్రీ రాముపులు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె వెంకటేశ్వర్లు శ్రీ కొత్త నాగయ్య బహిరంగసభలో సత్యాగ్రహ లక్ష్యాలను గురించి ఉపన్యసించారు.

సభానంతరం శ్రీయుతులు కె.వెంకటేశ్వర్లు పరుచూరి సూర్యనారాయణ, పరుచూరి సీతారామయ్య, పోటూరి ప్రకాశరావు, కొత్త నాగయ్య గుత్తికొండ రాఘవయ్యగార్ల నాయకత్వాన ప్రదర్శన జరిగింది. సత్యాగ్రహులు ఊరేగింపుగా నినాదాలు యిస్తూ ఆర్. డి వో కార్యాలయం ముందు చేరి సత్యాగ్రహంచేశారు సత్యాగ్రహులను చూడడానికి ఆర్. డి. వో

(మిగతా 5 వ పేజీలో)

సబ్ జైళ్లలో సత్యాగ్రహుల దుస్థితి

విజయవాడ, మార్చి 6

ఈ నెల నాల్గవతేదీన విజయవాడ సబ్‌జైలులో నిర్బంధించిన సత్యాగ్రహులకు భోజనం సరిగా పెట్టకుండా ఇబ్బందిపెట్టారు. కనీసం మజ్జిగ, చారు బనా ఇవ్వకుండా పచ్చళ్ళతో భోజనం పెట్టారు అదేమంటే, గవర్నమెంటు డబ్బు ఇవ్వదనీ, అంతకన్నా ఎక్కువ పెట్టలేమనీ చెప్పారు

గన్నవరం సబ్‌జైలులో వండుకొనుటకు పాత్రలు లేవు. త్రాగుటకు మంచి నీళ్ళు ఇవ్వరు. తాలూకావద్ద ఉన్న ఉప్పునీరు తెచ్చుకు త్రాగాలి (లేదా) మానాలి. ఇక క్రిమినల్సుకూ, సత్యాగ్రహులకూ రేషన్‌లోగాని, ఇతర సౌకర్యాలలో గాని ఏమాత్రం తేడా చూపుట లేదు. ఇక, తాలూకా సబ్‌జైలు పాయిఖానాదొడ్లు చూద్దామా? నరకమంతా అక్కడేవున్నట్లు కనపడుతుంది. దాదాపు 15 రోజులైనా అయివుంటుంది - అవి బాగుచేసి. పురుగులుపడి వున్నాయి వాసన భరించలేకుండా వున్నాం. భోజనం 8 బొస్సులదొప్పున ఇస్తారు ఒక కాయకూర, పప్పు మాత్రం యిస్తున్నారు. ఒకపూట మజ్జిగ ఇస్తారు. వండుకొనుటకు దాపలుకూడా లేవు. 15 మందికి రెండు గొంగళ్లు, రెండు పట్టాలుమాత్రం ఇచ్చారు. కే గురు వుండే సెల్లులో 15 మందిని పెట్టారు. ఈ విధమైన ఇబ్బందులు రాజకీయ ఖైదీలకు కలిగిస్తున్నారు.

ఆదాయం పన్ను రేటు తగ్గుదల

బడ్జెట్ ప్రతిపాదనలపై ఆర్థికశాఖ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6

ఆదాయం పన్ను, అధిక లాభాలపన్నుల విధానాన్ని పునఃవ్యవస్థీకరించి వాటి స్థానంలో సర్‌ఛార్జి, సాంవత్సరిక డిపాజిట్ పథకాలను ప్రవేశ పెట్టడంవల్ల, అనేకస్థాయిలలోకట్టవలసిన ఆదాయంపన్ను చాలావరకు తగ్గుతుందని ఆర్థికమంత్రిత్వశాఖ నేడు ఒక ప్రకటనలో వివరించింది.

వివిధరకాల ఆదాయవర్గాలవారు కట్టవలసిన సాంవత్సరిక డిపాజిట్లనుగురించి ఈప్రకటనలో

(మిగతా 2 వ పేజీలో)

గుత్తపెట్టుబడుల పెరుగుదలకు దోహదంచేసే బడ్జెట్

లోక్‌సభలో ప్రసంగిస్తూ కాంగ్రెసు సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 6

బడ్జెట్‌పై నేడు తిరిగి లోక్‌సభలో చర్చ ప్రారంభమైనప్పుడు కాంగ్రెసు సభ్యులైన శ్రీ అజిత్ ప్రసాద్‌జెయిన్, శ్రీ భగవత్ ఝా ఆజాద్ లు, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి కె వాసుదేవన్‌నాయర్‌గార్లు మాట్లాడుతూ గుత్తపెట్టుబడుల సమస్యను, ఆర్థికాధికారం కేంద్రీకరణ జరగడం - ఈ రెండు సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించడం అవసరమని హెచ్చరిక చేశారు.

మన ప్రభుత్వ పారిశ్రామిక విధానంలోని సూత్రాలకు విరుద్ధంగా ఈ బడ్జెట్ వుందన్నారు

శ్రీ కృష్ణమాచారి ప్రయివేటురంగాన్ని సమర్థించే వాడుగా తయారయ్యారని శ్రీ వాసుదేవన్‌నాయర్ విమర్శించారు

ఈవేళ చర్చలోపాల్గొన్నవారంతాప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వ్యవసాయాభివృద్ధికి యివ్వవలసిన ప్రాధాన్యత యిచ్చివుండలేదని విమర్శించారు

చర్చలో ఆర్థిక, ప్రణాళికాశాఖల మంత్రి శ్రీ బలీరామ్ భగత్ జోక్యం కల్పించుకొని మాట్లాడుతూ పారిశ్రామిక విధానానికి, భువనేశ్వర్ కాంగ్రెసు సోషలిస్టు లక్ష్యానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా వుందనే సభ్యుల ఆరోపణలను నిరాకరించారు.

బడ్జెట్‌లోని ప్రతిపాదనలుదేశాన్నిసోషలిజం వైపుకు తీసుకొని వెళ్ళగలవని ఆయనన్నారు.

శ్రీ అజిత్ ప్రసాద్ జెయిన్ ప్రసంగిస్తూ కాంగ్రెసు భువనేశ్వర్‌లో సోషలిజాన్ని అంగీకరించిందనీ, దానిని చేయడానికి చాలా పనులు చేయవలసి వుందని అన్నారు.

ఆర్థికమంత్రి బడా పెట్టుబడిదారులకు పన్నుల విషయంలో ఇచ్చిన సౌకర్యాల వల్ల సంపద కేంద్రీకరణకు తోడ్పడుతున్నారని తెలిపారు.

గుత్తపెట్టుబడులపై దర్యాప్తుకు ఒక కమిషను వేయగలమన్న ఆర్థికమంత్రి వాగ్దానాన్ని గురించి శ్రీ జెయిన్ ప్రస్తావించి, గతంలో మన అనుభవాన్నిబట్టి ఈకమిషన్‌లుభయాందు చేసే నివేదికలు బయటపడటానికి ఆ తరువాత అవి అమలు జరగడానికి 'చాలా సంవత్సరాలు" పడుతున్నాయని అన్నారు. గుత్తపెట్టుబడిదారీ వర్గాలు యింకా పెరుగకుండా ఆర్థికమంత్రి చూడాలన్నారు.

విదేశ పెట్టుబడులను భారత దేశంలోకి బాగా ఆహ్వానించడం తనకు అంతగా యిష్టం లేదన్నారు. అయితే విదేశపెట్టుబడులకు తాను పూర్తిగా వ్యతిరేకం కాదన్నారు.

వ్యవసాయోత్పత్తిని పెంచడానికి తగిన ఉత్సాహంయిచ్చి వుండవలసిం దన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. పి. వాసుదేవన్‌నాయర్ (కేరళ) మాట్లాడుతూ, ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని ఆ కమ్మంత్రి విధ్వంసం చేస్తున్నా రన్నారు [illegible] ఒక సంక్షోభంలో వున్నప్పుడు ప్రయివేటు రంగానికి పూర్తిగా అనుకూలంగా ఆర్థికమంత్రి వున్నారన్నారు.

అనేక సంవత్సరాలపాటు ప్రణాళికలను అమలు జరిపిన తరువాతకూడా తిండిగింజలను విదేశాలనుండి దిగుమతిచేసుకోవడం కొనసాగింపైన విషయ మన్నారు.

శ్రీ భగవత్‌ఝా ఆజాద్ (కాంగ్రెసు-బీహార్) బడ్జెట్ సోషలిస్టు లక్ష్యాలకు విరుద్ధ గావుందనీ, 1956 లోచేసిన పారిశ్రామికవిధాన తీర్మానానికి విరుద్ధంగా వుందన్నారు.



హుజూర్‌నగర్ తహసీల్దార్ ఆఫీసు ముందు బ్లాక్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకర లక్ష్మీనర్సయ్యా నాయకత్వాన ఫిబ్రవరి 29 న సత్యాగ్రహం జరిపినదళం

నెల్లూరు జిల్లా సుళ్ళూరుపేటలో సత్యాగ్రహ దృశ్యం

మన రాజకీయాలు

పారిశ్రామిక విధానాలలో మితవాదంవైపు మొగ్గు

మార్చి 7 వ తేదీ ఉదయం. ధరల అదుపు పన్నుల తగ్గింపు వేతనాల హెచ్చింపు - తదితర కోర్కెలసాధనకై దేశవ్యాపితంగా కార్మికవర్గం తమ పనులలో ప్రవేశించే ముందు ఫ్యాక్టరీ గేట్లఎదుట 15 నిమిషాల సేపు నిరసనప్రదర్శన చేస్తున్నారు.

అఖిలభారత కార్యాచరణసమితి పిలుపు మేరకు జరుగుతున్న ఆందోళనలో ఇది రెండో మెట్టు. ఫిబ్రవరి 20-22 తేదీలలో దేశవ్యాపితంగా 60 వేలమంది కార్మిక ప్రతినిధులు నాయకులు, మూడురోజులపాటు నిరాహారదీక్ష చేయటంతో ఈ కార్యాచరణలో మొదటిదశ ముగిసింది.

నిత్యజీవితావసర వస్తువులైన కిరోసిన్, అగ్గిపెట్టెలు, పొగాకు, కాఫీ, వనస్పతి మొదలైన సరుకులపై గత సంవత్సరం కేంద్రప్రభుత్వం విధించిన ఎక్సైజ్ పన్నుల ఫలితంగా ఆ వస్తువుల ధరలన్నీ పెరిగాయి. ధాన్యం ధరలు, నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. పంచదార పరిస్థితి అలాగేఉంది.

ఈసారి బడ్జెటులో ఈ పన్నుల భారం తగ్గించవలసిందిగా కార్మికవర్గం దేశవ్యాపితంగా ఆందోళన చేసింది. కాగా గతవారం ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెటులో పేదప్రజలకు సహాయపడే ఒక్క సౌకర్యమూలేదు.

నిర్బంధ పొదుపు పథకంరద్దు ఒక్కటే చెప్పుకోదగిన అంశం.

ధరల పెరుగుదల ఎంత విపరీతంగా ఉందో ప్రతినిత్యమూ వెల్లడవుతూనే ఉంది.

ఆంధ్రదేశంలో గత నెల రోజులలో బియ్యంధరలు నూటికి 15 వంతులు పెరిగాయి ఈ ధరలు ఇంకా పెరిగే సూచనలే ఉన్నాయి.

కేంద్ర ఆర్థికమంత్రి పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక సమీక్షలో, 1963 మార్చి, 1964 జనవరి నెలల మధ్య టోకు ధరలు 7.2 శాతం పెరిగినట్లు అంగీకరించారు. కాని వాస్తవానికి ఈ పెరుగుదల ఇంకా హెచ్చుగానే ఉన్నది.

టోకుధరల పెరుగుదల ఇంత హెచ్చుగా ఉన్నా ప్రభుత్వం తయారుచేసే ధరలసూచి ఈ పెరుగుదలను వ్యక్తం చేయటం లేదు లెక్కల తయారీలో జరుగుతున్న ఈ మోసానికి వ్యతిరేకంగా, బొంబాయి, అహమ్మదాబాద్ కార్మికవర్గాలు పోరాడి కొన్ని విజయాలు సాధించాయికాని, ఇతర కేంద్రాలలోనూ, రాష్ట్రాల్లోనూ ఈ మోసంకొనసాగుతూనేఉంది. ధరల పెరుగుదల ఆందోళన కరమని ఆర్థిక మంత్రి అంగీకరిస్తున్నారేగాని పెరుగుదల అరికట్టేందుకు బడ్జెట్‌లో ఎట్టి ప్రతిపాదనలూలేవు పైగా ధరల కంట్రోళ్ళ విధానానికి తాను వ్యతిరేకినని ఆర్థిక మంత్రి ఒక విదేశ పత్రికకిచ్చిన గోష్టిలో ఇలా అన్నారు "అధిక లాభాలను అరికట్టటంలో కంట్రోళ్ళ కంటే ద్రవ్య చలామణిలోమార్పులు ఎక్కువసమర్థవంతమైనవి"

కృష్ణమాచారి పై మాటలకర్థం దేశీయ, విదేశీయ పెట్టుబడిదారులకు మరింతగా సౌకర్యాలుకలిగించటమే. అందుకుఈసారిబడ్జెట్ ప్రతిపాదనలే తార్కాణం. ఈ విధానంవలన ధరలు తగ్గకపోగా మరింత పెరుగుతాయి.

గుత్త పెట్టుబడిదారులకుసౌకర్యాలు

దేశీయ గుత్త పెట్టుబడిదారులకు బడ్జెట్‌లో ఎన్నో సౌకర్యాలు కల్పించబడ్డాయి.

అధిక లాభాల పన్ను స్థానంలో సర్‌టాక్సు విధించబడ్డది ఇందువలన గుత్త పెట్టుబడిదారుల కెంతటి సౌకర్యం కలిగిందో వివరిస్తూ ప్రభుత్వమే అధికార పూర్వకంగా ఒక ప్రకటన చేసింది.

ఏటా 4 లక్షల కంటె హెచ్చు లాభాలు వచ్చి, ఆ లాభాలు, మూలపెట్టుబడిపై 20 శాతం కంటె హెచ్చుగా ఉన్నప్పుడు మాత్రమే సర్‌టాక్సు విధించబడుతుంది ఋణాల పెట్టుబడిని లెక్కగట్టేటప్పుడు రిజర్వు నిధులను, అప్పుగాతెచ్చిన పెట్టుబడినికూడా అందులో కలుపుతారు.

అంతేకాదు కొన్ని నిర్దిష్టమైన పరిశ్రమలకు 10 శాతం రిబేటు యివ్వబడుతుంది దాదాపు అన్ని కీలకపరిశ్రమలు ఈ మినహాయింపును పొందుతాయి

కనుక "సర్‌టాక్సు విధింపు అదనపులాభాల పన్నుకంటే గమనింప తగినంత తక్కువగా ఉంటుందని"అధికార ప్రకటన గుత్త పెట్టుబడి దారులకు హామీ ఇస్తున్నది.

ఖర్చు పన్నును తిరిగివిధించినమాట నిజమే. కాని సుమారు 3 వేల కోట్లవరకు ఉన్న గుత్త ధనాన్ని బయటకు లాగటానికిగాని, పన్నుల ఎగవేతను అరికట్టటానికిగాని ఎట్టిచర్యలు, తీసుకోకుండా ధనిక వర్గాలపై ఖర్చుపన్ను విధించానని ఆర్థిక మంత్రి చెప్పుకోవడం ప్రజలను మోసపుచ్చటానికేగాని ఇంకెందుకూ కాదు.

గుత్త పెట్టుబడుల పెరుగుదలను పరిశీలించేందుకు మరొక కమిషన్‌ను నియమిస్తున్నట్లు ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన నిష్ప్రయోజనం ఈ విషయమై ఇదివరకే అనేక కమిషన్లు పనిచేసి, నివేదికలు ప్రచురించాయి.

గుత్త పెట్టుబడిదారులు చేస్తున్న మోసాలను బహిర్గతం చేసే వివియన్ బోస్ కమిషన్ నివేదిక సిద్ధంగా ఉంది.

సంపద కేంద్రీకరణ ఎలా పెరిగిపోతున్నదీ వివరించే మహలనోబిస్‌కమిటీ నివేదిక ప్రథమ భాగం ప్రభుత్వానికి అందింది కాని ప్రభుత్వం ఆ నివేదికను ప్రచురించకుండా తొక్కిపట్టింది

ఈకమిటీ పరిశీలన సరియైన ప్రాతిపదికపై జరిగలేదంటూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారులు ఏవో అభ్యంతరాలు లేవదీస్తున్నట్లు వింటున్నాము

ఇదివరకే తయారైన నివేదికలను ఒక వైపున బుట్టదాఖలుచేస్తూ, మరొక కమిషన్‌ను నియమిస్తామనటం ప్రజల కళ్ళుగప్పి, కాల యాపనకొరకు కాకపోతే మరెందుకు

ఆర్థిక వ్యవస్థలో గుత్త పెట్టుబడుల ప్రాబల్యం ప్రభుత్వానికి తెలియదు కనుకనా?

దేశంలోని అన్నికంపెనీలలోని వాటాదార్లలో, 1 శాతం, మొత్తం వాటాలలో 50.45 శాతంపై ఆధిపత్యం కలిగి ఉన్నారు దేశంలోని మొత్తం ప్రైవేటు పెట్టుబడి అయిన 2800 కోట్ల రూపాయలలో 600 కోట్ల రూపాయల పెట్టుబడిపై ఇద్దరు గుత్తపెట్టుబడి దారులు పెత్తనం కలిగిఉన్నారు. కంపెనీ లా చట్టం అమలు జరుగుతున్నతీరు పరిశీలించిన శ్రీ ఆర్. కె. నిగాం వెల్లడిచేసిన సమాచారాన్ని అనుసరించి వివిధపరిశ్రమలలోను, 1640 డైరెక్టర్ల పదవులు, ఇరవై బ్యాంకుల ఆధీనంలో ఉన్నాయి బ్యాంకింగ్ పెట్టుబడి. పారిశ్రామిక పెట్టుబడికలిసి. గుత్త పెట్టుబడిగా ఎలా రూపొందుతున్నదో తెలుసుకునేందుకు ఈ సమాచారంచాలదా?

సమాచారం లేకకాదు, ప్రభుత్వానికి తెలియకా కాదు

ఉత్పత్తిని పెంచటానికి ప్రైవేటు పెట్టుబడిదారులకు ప్రోత్సాహమివ్వాలనేది ఆర్థిక మంత్రి విధానం. ప్రభుత్వరంగం ఇప్పటికే చాలా విస్తరించిందని, ఇక ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం కలిగించాలనేది ఆయన సిద్ధాంతం. కనుకనే జాతీయం చేయబడిన భీమా కార్పొరేషన్ నిధులు తిరిగి ప్రైవేటు రంగానికి పోకుండా నిరోధించవలసిందిగా ఎంత ఆందోళన చేసినా ఆర్థికమంత్రి అంగీకరించటంలేదు.

విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం

విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు మరిన్ని సౌకర్యాలు కలిగించి, దేశంలోని ప్రభుత్వ రంగంలోకిసైతం, ఆ పెట్టుబడిని ప్రవేశపెట్టాలని కృష్ణమాచారి ప్రయత్నిస్తున్నాడు ఆ లక్ష్యంతో బడ్జెటులో అనేక సౌకర్యాలు కలిగించారు.

విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు కలిగించిన సౌకర్యాలను వివరిస్తూ అధికార ప్రకటన ఇలా తెలియజేస్తున్నది.

"కీలక వస్తూత్పత్తికి చెందిన భారతీయ కంపెనీ విదేశీ వాటాదారులకు పంచిపెట్టే లాభాలపై ఆదాయం పన్నులో 10 శాతం రిబేటు ఇవ్వబడుతుంది. భారతీయ కంపెనీలు విదేశీయులకిచ్చే రాయల్టీలపై 25 శాతంమాత్రమే పన్ను విధించబడుతుంది. విదేశీసాంకేతిక నిపుణులకు,వారిపిల్లల చదువులు మొదలయిన వాటికి మరికొన్ని సౌకర్యాలు కలిగించబడినాయి"

విదేశాలనుండి అప్పురూపంలో సాయం పొందితే, ఋణభారం పెరుగుతున్నదని, కనుక మన పరిశ్రమలలో విదేశీయులకు ఈక్విటీ వాటా లివ్వటంద్వారా ఋణభారం తగ్గించవచ్చని ఆర్థికమంత్రి అంటున్నారు.

ఎచ్చికుదిరింది, కోళ్ళ తలకుమ్మటమన్నట్లున్న"ఈవాదన.

ఋణభారం అయితే ఇంత అని తెలుస్తుంది, ఈరోజు కాకపోతే రేపైనా తీర్చుకోవచ్చు. అలాకాక ఈక్విటీ వాటాలు, పేరుతో అనిశ్చితంగా పరిశ్రమలలోకి కూడా విదేశీయులను ఆహ్వానించటమంటే, మొత్తం పరిశ్రమలలో విదేశీయులకు వాకిళ్లు తెరవటమౌతుంది.

విదేశీ పెట్టుబడులపై 1949 లో ప్రధాని నెహ్రూగారు చేసిన ప్రకటనకూ, 1956 పారిశ్రామిక విధాన తీర్మానానికీ ఈ ధోరణి పూర్తిగా విరుద్ధమైనది

నూనె, శుద్ధికరణాల ఉత్పత్తి, విద్యుత్ పరిశ్రమ, పెట్రోలియం, రసాయనిక వస్తువులు మొదలైన అన్ని కీలక పరిశ్రమల లోనూ విదేశీ ప్రైవేటు పెట్టుబడులకు స్థానం కల్పించాలని ఆర్థికమంత్రి యోచిస్తున్నాడు.

ఈ ప్రమాదకరమైన పంథాలో అప్పుడే కొన్నిచర్యలు కూడా తీసుకుంటున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.

బొకారో లో అమెరికన్లకు వాటా?

ఎన్నో సంవత్సరాలు అమెరికాతో నిష్ప్రయోజనమైన బేరసారాలుసాగింది. చిట్టచివరకు బొకారో ఉక్కుకర్మాగారాన్ని మన స్వంత పెట్టుబడులతో, స్వంత సాంకేతిక నైపుణ్యంతో నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నాము. ఈ నిర్ణయం మేరకు ఉక్కుగనులమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ఈ నిర్మాణ వ్యవహారమంతా భారతీయకంపెనీఅయిన దాసుర్‌కంపెనీకి అప్పగించినట్లు గత సెప్టెంబరులోనే ప్రకటించారు.

కాని ఆర్థికమంత్రి కృష్ణమాచారి ఇందులో వేలుపెట్టి అమెరికాకుచెందిన 'కోపర్స్‌కంపెనీ' సంస్థను ఇందులో ప్రవేశపెట్టించటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ కంపెనీ ప్రతినిధులు ఢిల్లీవచ్చి ఆర్థిక మంత్రిత్వశాఖతో చర్చలు జరుపుతున్నారు.

బొకారో నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహాయం తాము చేస్తామని, అయితే ఈ కంపెనీతో తమకు వాటాలు కావాలని వారు కోరుతున్నారు.

బొకారో కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో నిర్మించినట్లయితే సాయం చేయకూడదని అమెరికా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆ చర్చలను భగ్నం చేసిన కంపెనీ ఇదే. ఆ కంపెనీ నేడు, బొకారో కర్మాగారంలో వాటాలు కావాలని ముందుకొస్తున్నది.

ఇందుకు భారత ప్రభుత్వం అంగీకరించటమంటే, కీలక పరిశ్రమలను ప్రభుత్వరంగంలో నిర్మించాలనే మూల విధానాన్ని విసర్జించినట్లే అవుతుంది.

ఆర్థికమంత్రి కృష్ణమాచారి విదేశీ పెట్టుబడులపైగల మోజు ఇంతటితో ఆగలేదు

వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలలోసైతం విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు ప్రవేశం కల్పించాలని ఆర్థికమంత్రి కేంద్ర మంత్రివర్గ ఉపసంఘంలో ఒక ప్రతిపాదన చేసినట్లు పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీ దాజీ బడ్జెట్‌పై చర్చలో వెల్లడించారు

ఇలాంటి వార్తలను ఆర్థికమంత్రి మాటల్లో నిరాకరించవచ్చుగాక, కాని ఆయన బడ్జెటు ప్రతిపాదనలను చూసినా, విదేశీ ప్రయివేటు పెట్టుబడులపై ఆయనకుగల వ్యామోహం చూసినా, బొకారో విషయంలో ఆయన వైఖరి చూసినా, పై వార్తలన్నీ నిజమేనని, వీలుదొరికితే. మొత్తం భారత ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని తల్లక్రిందులు చేయటమే కృష్ణమాచారి లక్ష్యమని స్పష్టంకాగలదు.

'భువనేశ్వర్ తీర్మానాలకు సమాధి': 'జాతికే ప్రమాదం'

కనుకనే కృష్ణమాచారి బడ్జెటు ప్రతిపాదనలు కమ్యూనిస్టు తదితర ప్రజాతంత్ర వాదుల విమర్శలకేగాక పెక్కుమంది కాంగ్రెసువాదుల తీవ్రవిమర్శలకు సైతం గురైనాయి.

కాంగ్రెసుసభ్యుడు అదిల్కార్ ఇలాఅన్నారు

'కాంగ్రెసుపార్టీ, కాంగ్రెసు ప్రభుత్వమూ ఆమోదించిన విధానాలను కృష్ణమాచారి వక్ర మార్గాన పట్టిస్తున్నారు...బడ్జెట్ ప్రసంగం లోని ధోరణికి మసాని ఒకడే సంతృప్తిని వెలిబుచ్చాడు. ఆర్థిక మంత్రి విదేశీ పెట్టుబడులకు ద్వారాలు పూర్తిగా తెరిచాడు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటు రంగానికి ఉపకరణగా చేస్తున్నారు. భువనేశ్వర్ తీర్మానాలకు, ప్రసంగాలకు ఇది పూర్తిగా విరుద్ధం"

మరొక కాంగ్రెసు సభ్యుడు పరాశర్ ఇలా అన్నాడు.

'సోషలిజం నినాదాన్ని [illegible] శస్త్రాలతో అలంకరించి శ్మశాన వాటికలో సమాధికై ఆర్థిక మంత్రి మోసుకు వెళ్తున్నాడు"

కృష్ణమాచారి బడ్జెట్‌ప్రతిపాదనలు, ప్రస్తుత ప్రభుత్వ విధానాలను మితవాదంవైపు మళ్ళించాయి. ఈ అంశాన్ని కాంగ్రెసు వాదులుసైతం గుర్తిస్తున్నారు. బడ్జెట్‌ప్రతిపాదనల అంతర్యం వెల్లడైనకొద్దీ ఈ అంశం మరింతగా విదితం కాగలదు.

భారతదేశంలో విదేశీపెట్టుబడులు ఇప్పటికే ప్రమాదకరమైన స్థాయిలో ఉన్నాయి.

1950 లో విదేశీ ప్రయివేటు పెట్టుబడుల మొత్తం 300 కోట్లుకాగా, 1962లో ఈమొత్తం 850 కోట్లు అయింది. 1948 విదేశీ కంపెనీలతో మిలాఖతైన దేశీయ కంపెనీల సంఖ్య 71 కాగా, 1962 కు ఈ సంఖ్య 1442 కు పెరిగింది.

మన ఆర్థికవ్యవస్థపై ఇప్పటికే ఇంత పెద్ద ప్రాబల్యం వహిస్తున్న విదేశీ ప్రయివేటు బడులను మరింతగా ఆహ్వానించటం దేశ ఆర్థికాభివృద్ధికేకాదు సార్వభౌమత్వానికే హానికరం.

అమెరికన్ల ఆధీనంలోఉన్న ప్రపంచబ్యాంకి డైరెక్టర్లకు, ప్రభుత్వరంగ పరిశ్రమల్లోకిసైతం విదేశీ ప్రయివేటు పెట్టుబడులు ప్రవేశించే అవకాశం కలిగిస్తామని ఆర్థికమంత్రి హామీ యిచ్చినట్లు పత్రికలలో ఇదివరకే వార్తలు వచ్చాయి.

"బ్యాంకుల జాతీయకరణ కోర్కె చాలా కొద్దిమంది వ్యక్తంచేస్తున్నారు, దానిని పెద్దగా పట్టించుకోనక్కరలేదు"ని లండన్‌లో ప్రచురిత మయ్యే ఎకనామిస్టు పత్రికా విలేకరి కిచ్చిన గోష్టిలో చెప్పినట్లు కలకత్తానుండి వెలువడే స్టేట్సుమన్ పత్రిక ప్రకటించింది.

కృష్ణమాచారి విశ్వరూపం నేటి బడ్జెటుతో వెల్లడైంది. బ్యాంకుల జాతీయకరణకై సర్వ వ్యాపితంగా వ్యక్తమౌతున్న కోర్కె పట్ల ఆయన నిరసన భావమూ, విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు,దేశీయ గుత్త పెట్టుబడిదారులకు, ఆయన కలిగిస్తున్న సౌకర్యాలు నేడు వ్యక్త మౌతున్నాయి. భువనేశ్వర్ మహాసభ చర్చలలో కాంగ్రెసు ప్రతినిధులు వ్యక్తంచేసిన ప్రజాతంత్ర కోర్కెలపట్ల ఆర్థిక మంత్రి కిగల వైముఖ్యంకూడా విదితమౌతున్నది.

కనుకనే ఈ బడ్జెట్ ప్రతిపాదనలు మొత్తం దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని. ఈ ప్రమాదాన్నెదుర్కొనేందుకు ప్రజాతంత్ర వాదులందరూ ఐక్యం కావలెనని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం తన ప్రకటనలో స్పష్టం చేసింది

"భారతీయ ప్రణాళికా మార్గాన్ని, ప్రభుత్వం ప్రకటించిన ప్రతి ఒక్క విధానాన్ని మార్చివేయాలని కృష్ణమాచారి ప్రయత్నిస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం.

"ప్రభుత్వ రంగంలోకి సైతం విదేశీ ప్రైవేటు పెట్టుబడులను ఆర్థికమంత్రి ఆహ్వానిస్తున్నాడు. ఇంతకాలంగా ప్రపంచ బ్యాంకి అధికారులు కోరుతున్నది ఇదే.

"పాలకవర్గ పార్టీకి చెందిన కాంగ్రెసు వాదులపై, కాంగ్రెసు తీర్మానాలను చిత్తశుద్ధితో విశ్వసించే ప్రజాతంత్రవాదులైన కాంగ్రెసు వాదులపై, నేడు ప్రత్యేక బాధ్యతఉన్నది.

"ఈ బడ్జెట్ ప్రతిపాదనల్లో వ్యక్తమైన జాతీయప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు, భారత కమ్యూనిస్టులు అందరు అభ్యుదయ శక్తుల తోనూ చేతులు గలుపుతారు"

ధరల అదుపుకై, బ్యాంకులను జాతీయం చేయాలని, ధాన్యంలో టోకువ్యాపారం ప్రభుత్వమే చేయాలని దేశ వ్యాపితంగా ఆందోళన జరుగుతోన్నది.

కాని కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో నిశ్చితమైన వైఖరి అవలంబించటం లేదు.

ప్రభుత్వమే ధాన్య వ్యాపారం చేయాలనే వాంఛ మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు వెలిబుచ్చాయి తమ మూడు రాష్ట్రాలు ఒక యూనిట్‌గా ఏర్పడి, ధాన్య వ్యాపారాన్ని నిర్వహిస్తామనిఅందుకనుమతించ వలసిందని కేంద్రాన్ని కోరుతున్నాయి.

కాగా ఉత్తర ప్రదేశ్, మద్రాసు, పంజాబ్ ప్రభుత్వాలు పైప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నాయి. ఆంధ్రప్రభుత్వమూ అదే వైఖరి అవలంబిస్తున్నది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య నిరంతర చర్చలతో కాలం గడుస్తున్నది. ధరలు ఈలోగా విపరీతంగా పెరుగుతున్నాయి.

ప్రజల ఇబ్బందులను ఏమాత్రం గమనించక భువనేశ్వర్ తీర్మానాలను బుట్టదాఖలుచేసి, విదేశీ, దేశీయ ప్రయివేటు పెట్టుబడిదారులకు ఇతోధిక సౌకర్యాలు కలిగిస్తున్న ప్రభుత్వ విధానాలను ఓడించేందుకే, నేడు కార్మిక వర్గము, జాతీయ కార్యాచరణలో రెండో ఘట్టంగా, ఫ్యాక్టరీల ఎదుట, పరిశ్రమల ఎదుట ప్రదర్శనలు సాగిస్తున్నది.

* * *

తప్పుడు లెక్కలు, తప్పుడు వాదనలు

అదనపు భూమిశిస్తు రద్దుకు, బంజర్ల పంపకానికి ఆంధ్రలో నెల రోజులకు పైగా జరుగుతున్న సత్యాగ్రహం, రాష్ట్రంలో నలు మూలలకూ వ్యాపించింది. 100 కి పైగా కేంద్రాలలో సత్యాగ్రహం జరుగుతున్నది ఇప్పటికి 70 వేల మంది సత్యాగ్రహం చేశారు. అన్ని పార్టీలవారు ఇందులో పాల్గొంటున్నారు.

కాగా ఈ వాస్తవాన్ని గుర్తించక తప్పుడు లెక్కలతో ప్రజలను మోసపుచ్చాలని ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డి, తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని కొన్ని పత్రికలు విఫలయత్నం చేస్తున్నాయి.

1956-57 లో భూమి పన్ను డిమాండ్ ప్రభుత్వ లెక్కల ననుసరించే 6 కోట్ల 87 లక్షలు, 1963—64 లో ఈ మొత్తం 17 కోట్ల 36 లక్షలు. అంటే గత ఏడేండ్లలో 11 కోట్ల పైచిలుకు భూమిశిస్తు పెరిగిందని స్పష్టం ఈ పద్దులో శిస్తు బకాయిల వసూళ్లున్నవి అనిప్రభుత్వం అనవచ్చు కాని ఆ బకాయిల వసూళ్ళు ఎంతో కొంత ప్రతి ఏటా ఉండేవే. కనుక శిస్తు పెరుగుదల 10 కోట్లకు పైగా ఉన్నదనే వాస్తవాన్ని ఆ వాదన కాదనలేదు.

1962 జూలైలో అదనపు శిస్తు చట్టం అమలులోకి వచ్చింది, ఈ చట్టం ఫలితంగా సుమారు 3 కోట్ల శిస్తు భారం పెరిగింది. పైన తెలియ జేసిన లెక్కలు కూడా ఆ అంశాన్ని నిరూపిస్తున్నాయి.

కాగా ముఖ్యమంత్రి ఏవో తప్పుడు లెక్కలు ప్రకటిస్తూ శిస్తు పెరుగుదల, 6 కోట్లపై చిలుకు అని ఒక సారి, 3కోట్లపై చిలుకని మరొకసారి అంటున్నారు.

ఈ లెక్కల గారడీలతో ప్రజలు మోస పోయే రోజులు ఏనాడో గడచిపోయాయి.

అలాగే కొన్ని పత్రికలు తప్పుడు వాదనలు చేస్తున్నాయి

సత్యాగ్రహ ఆయుధం గాంధీజీసిద్ధాంతాలలో విశ్వాసమున్నవారుమాత్రమే వినియోగించాలట. తదన్యులు ఆ పోరాటరూపాన్ని చేపట్టి, సత్యాగ్రహాన్ని కళంకం చేస్తున్నారట!

సత్యాగ్రహం, నిరశనదీక్ష, హర్తాలు మొదలైన పోరాటరూపాలు గాంధీజీ ప్రారంభించిన మాట నిజం. ఆ పోరాట రూపాలు జాతీయ సాంప్రదాయాలుగా,వారసత్వంగారూపొందాయి.

ధర్మబద్ధమైన కోర్కెల సాధనకై, శాంతి యుతమైన పద్ధతులలో ఆందోళన చేయటమే సత్యాగ్రహ మూలసూత్రం

అదనపు శిస్తురద్దుకు బంజర్లపంపకం కొరకు యావత్ప్రజానీకాన్ని కదలిస్తున్న కోర్కెలు ధర్మబద్ధమైనవని ఈ నాటికైనా ప్రతిఒక్కరూ గుర్తించగలిగిఉండాలి.

పోలీసులు ఎంత రెచ్చగొట్టినా. ఈ సత్యాగ్రహోద్యమం శాంతియుతంగాజరుగుతున్నదనే విషయమూ విదితమే.

గాంధీజీ శిష్యులమని చెప్పుకునేవారు సత్యాగ్రహ పోరాట రూపంపై తమకే గుత్తాధికార మున్నదనుకునే అహంకారాన్ని వదుల్చుకోవటం మంచిది.

ధర్మబద్ధమైన కోర్కెలకొరకు, శాంతి యుతంగా సాగుతున్న ఈ సత్యాగ్రహోద్యమం కోర్కెలు నెరవేరేవరకు కొనసాగుతుందనే విషయంలో సందేహంలేదు ఆంధ్రలో నలు మూలలా నేడు వ్యక్తమౌతున్న మహోత్సాహమే అందుకు తార్కాణం, నిజపరిస్థితులను చూపటానికి, కళ్ళు, ప్రజల బాధలు వినటానికి చెవులూ, ఉన్నవారందరూ గుర్తించవలసిన అంశం ఇది.

— బలరామమూర్తి

టాల్బోట్, మీదేశం తిరిగిపో!

అమెరికా విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ టాల్బోట్ ! నీకు భారతదేశంలో స్వాగతం దొరుకుతుందని ఆశలు పడేవు అటువంటి ఆశలు పెట్టుకోవటం నువ్వు మూటా - ముల్లె కట్టుకుని ఎంత తొందరగా వెళితే అంత మంచిది నీకూ, నీ ప్రభుత్వానికి కూడ. నువ్వు శత్రుభావంతో మా దేశం చూడటానికి వచ్చావని ప్రతి దేశభక్తునికి తెలిసిపోయింది. ఇక ఇంటికి వెళ్ళిపో !!

వెనక ఒకసారి జాన్‌ఫాస్టర్ డల్లెస్ వచ్చి నప్పుడుకూడా 'యాంకీ, ఇంటికి వెళ్ళిపో' అని ఇండియా గద్దించిన సంగతి గుర్తుచెప్పుకో.

ఇవ్వాళ నీకు అంతకంటే తీవ్రంగా ఇండియా హెచ్చరిక ఇస్తోంది. "స్వతంత్ర కాశ్మీరులోయ" అనే కాలదోషం పట్టిన పాత పథకంద్వారా కాశ్మీరును అమ్మడానికి భారత దేశంపై నువ్వు ఒత్తిడి బెదిరింపులు తేదలచి నట్లు పత్రికా వార్తల ప్రకారం స్పష్టంగా అర్థ మయింది.

ఆజాద్‌కాశ్మీరు, హిందూ జమ్మూ, బౌద్ధ లడక్‌లుగల కాశ్మీరులోయ భారత దేశంతో వుండటం, హుంజా, గిల్గిట్ (ఇప్పటికే అమెరికన్ సైనిక, వైమానిక కేంద్రాలుగా ఉపయోగింపబడుతున్న ప్రాంతాలు) పాకిస్తాన్‌కింద ఉండడం అనే స్వతంత్ర కాశ్మీరు పథకం నీ సంచిలో ఉన్నట్లు "టైమ్స్ ఆఫ్ ఇండియా' వాషింగ్టన్ విలేకరి బయట పెట్టాడు ఇది నిజమేనని 'హిందూస్తాన్ టైమ్సు' విలేకరికూడా ధృవపర్చాడు

ఈ ప్రతిపాదనల్లో ఒకటి భారతదేశాని కనుకూలంగా ఉన్నట్లు, ఇంకొకదాన్ని పాకిస్తాన్ ఎదిరిస్తున్నట్లు ఆ విలేకరు లిద్దరూ వ్రాశారు. (పాకిస్తాన్‌లోని సామ్రాజ్యవాద అనుకూల విలేకరులుకూడా ఇదే పథకాన్ని ఇందుకు విరుద్ధమైన వాదనలతో అక్కడ అమ్ముజూపుతున్న సంగతి గమనించదగింది.)

"పాకిస్తాన్ వాదిస్తున్నట్లు మతదృష్టిగల రెండుజాతుల సిద్ధాంతానికి చోటులేదనడంవల్ల స్వతంత్ర కాశ్మీర్ అనే ఈ పరిష్కారానికి ఒప్పుకోవడం న్యూఢిల్లీకి సులభం కావచ్చు" (హిందూస్తాన్ టైమ్సు) అని వారి ప్రచారం.

మన భూభాగాన్ని రెండువేరులా కట్టబెట్టా లని వీరివాదం అది "రెండుజాతుల సిద్ధాంతం' మీద విజయమని మనల్ని నమ్మింప జూస్తున్నారు. మధ్యలో సామ్రాజ్యవాదులు మాత్రం తమకు కావలసినదికాస్తా కాజేస్తూనే వున్నారు

ఈ పథకం ప్రకారం జమ్మూ - లడక్‌లు భారతదేశానికే ఉంటాయట. పాకిస్తాన్ తన క్రింద వున్న ప్రాంతాన్నంతనూ ఇవ్వవలసి వస్తుందనీ వీరంటున్నారు.

ఇదెలా వుందంటే చిన్న దొంగ మన భూభాగం కాజేశాడు. దాన్ని దొంగల నాయకుడి (అమెరికాకు) కివ్వమంటున్నారు. అలా అయితే చిన్నదొంగ చేయలేనిదాన్ని పెద్దదొంగ పూర్తిజేసి మొత్తం మన భూభాగాన్నంతనూ కాజేయగలడని ఉద్దేశం.

ఇంతకంటే విచిత్రం ఇంకొకటి చూడండి, "స్వతంత్ర కాశ్మీరు ఉద్యమం ఎంత ప్రజా రంజకంగా ఉందో ఇటీవలి శ్రీ నగర్ గల్లంతుల మూలంగా న్యూఢిల్లీకి తెలిసివుండవచ్చు' అని ఈ విలేకరులు వ్రాస్తున్నారు. ఈ పథకం అంగీకరించకపోతే మరింత "గల్లంతులు" జరుగుతాయనే బెదిరింపుకూడా అందులో గర్భితమై ఉంది.

"స్వతంత్ర" కాశ్మీర్ స్థాపనకు టాల్బోట్ ప్లానులోవున్న'విశేషాలను'గురించి "టైమ్స్ఆఫ్ ఇండియా" పత్రిక స్తోత్రపాఠాలు చేసింది, "భారతవాదనను గుర్తించి జనవాక్యసేకరణకు స్వస్తి చెప్పినట్లు వ్రాసింది.

మిస్టర్ టాల్బోట్ !

భారత ప్రజలు —[illegible] బుద్ధులని మీ ప్రభుత్వం అభిప్రాయమా ! జనవాక్యసేకరణలేకుండానే మేము కాశ్మీరును కట్టబెట్టి జనవాక్య సేకరణకు స్వస్తి జరిగినట్లు మేము తంకలెగరవేయాలని మీ ఉద్దేశమా? ఆహా ! ఏమి తెలివితేటలు !!

భారతదేశంపై మీరొలికిస్తున్న కరుణా రసాన్ని "టైమ్స్ ఆఫ్ ఇండియా" విలేకరి ఎలా వర్ణిస్తున్నాడో చూడండి : "పాకిస్తాన్ చైనాలుకలిసి సంయుక్త చర్యలు తీసుకుంటే కాశ్మీర్‌లోని భారత సైన్యాలు విచ్ఛిన్నమౌతాయని అమెరికన్ యుద్ధతంత్రజ్ఞులు ఆవేదన పడుతున్నారు అని అతగాడు వ్రాస్తున్నాడు. అబ్బ! "సామ్రాజ్యవాదులకు ఎంత" చింత.

చైనా దాడినాటి నుండి స్నేహితుల్లాగా భోజులుపెట్టి రోజురోజూ సామ్రాజ్యవాదులు ఆడేనాటకమంతా భారత ప్రజలకు అర్థ మయింది. అంతేకాదు అమెరికన్ సామ్రాజ్య వాదం పాకిస్తాన్ సైనిక నియంతృత్వానికి మద్దతిస్తూ భారతదేశంమీద సైన్యాలను ఉరికించమని ఉబ్బేస్తున్న సంగతికూడా భారత ప్రజలకు తెలుసు

నిన్నగాక మొన్న పాకిస్తాన్ నావికాదళానికి శక్తివంతమైన జలాంతర్గామి నివ్వాలని అమెరికాచేసిన నిర్ణయం మీరెంత మొసలి కన్నీళ్ళు కారుస్తున్నా మీ కుట్రను బహిర్గతం చేస్తూనేవున్నది.

మిస్టర్ టాల్‌బోట్ : నీ సంచిలో ఉన్న దంతా పాతసరుకే. ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు అది నుంచీ కాశ్మీరు లోయను కబళించాలనే జూస్తున్నారు. ఇవ్వాళ్ళ "స్వతంత్ర కాశ్మీరు" అనే పథకం వెనక కూడా అదే' మోసం వుంది. అందుకే మొన్న భద్రతా సమితిలో సైతం మీ ఆంగ్లో-అమెరికన్ ప్రతినిధులు భుట్టోనే బలపర్చారు.

మా పార్లమెంటుల్లో హోం మంత్రి శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి మాట్లాడుతూ భద్రతాసమితిలో భారత ప్రతినిధి చేసిన వాదనాల్ని పూర్తిగా బలపర్చిన సంగతి నువ్వువినే వుంటావు. జనా 'టాల్బోట్ ప్లాన్" అనేది ఊహాగాన మని ఆయన అంటున్నారు అది మాటి నువ్వేమన్నా భ్రమపడతావేమో! నీ ఎదుట నిజం చెప్పడానికి ప్రభుత్వ ప్రతినిధులు ఏమైనా సంకోచించినా, భారత ప్రజలు మాత్రం ఊరుకోరని తెలుసుకో తమ మాతృభూమిని సామ్రాజ్యవాదానికమ్మడానికి భారత ప్రజలు సుతరాం అంగీకరించరని గ్రహించు.

మిస్టర్ టాల్బోట్: ఈ దేశంలో మీ ఏజెంట్లున్న సంగతి మాకు తెలుసు ఇక్కడ అతి వాద అభివృద్ధి నిరోధక శక్తులు కాశ్మీరును అమ్మివేయాలని తమ అమెరికన్ యజమానులతో పాటు వంతపాడుతున్న సంగతి మాకు తెలుసు జనాభా మార్పిడి విషయమై మీ తరపున మతోన్మాదులు వ్యవహరిస్తున్న సంగతి కూడా తెలుసు.

కాశ్మీరులోయను అంతర్జాతీయం చేయడానికి కాంగ్రెసుపార్టీలో కూడా కొంతమంది సుముఖ మని న్యూఢిల్లీలోని మీ అమెరికా విలేకరి ఒక తప్పు వ్రాసిందికూడా మేము గమనించకపోలేదు

మిస్టర్ టాల్బోట్ : ఇదంతా నిజమని ఒప్పి

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురంలో సత్యాగ్రహం చేసిన మహిళాదళం: దళానికి శ్రీమతి పుష్పావతి, శ్రీమతి మహమ్మద్ జైతునుద్దీన్ నాయకత్వం వహించారు.

సత్యాగ్రహోద్యమ విచ్ఛిత్తికై ప్రభుత్వం కొత్త ఎత్తుగడలు

కార్యకర్తలకు సూచనలు

మార్చి 4 వ తేదీ విశాలాంధ్ర సంచికలో దేశరక్షణ చట్టం క్రింద సత్యాగ్రహులను అరెస్టు చేస్తున్న సందర్భంలో కార్యకర్తలకు కొన్ని సూచన లివ్వబడినవి అందులో దౌర్జన్యం, విధ్వంస చర్యలు మొదలైన నేరాలను మోపిన సందర్భంలో, సత్యాగ్రహులు 'డిఫెన్సు' పెట్టవచ్చునని చెప్పబడింది

కాని దేశరక్షణ చట్టంతోపాటు, ఇండియన్ పీనలుకోడు 353, 447 సెక్షనులనుగూడ తగిలించి సత్యాగ్రహులమీద కేసులు పెడుతున్నట్లు రిపోర్టులు వచ్చినవి, పై సెక్షనుల ప్రయోగాన్నిబట్టి ప్రభుత్వ అఫీసులలోనికి అక్రమ ప్రవేశం, దౌర్జన్యం ఉపయోగించి ప్రభుత్వోద్యోగుల విధి నిర్వహణకు అంతరాయం కలుగజేయడం, మొదలైన ఆరోపణలుగూడ సత్యాగ్రహులమీద మోపబడుతున్నట్లు తేలుతున్నది. అంతేగాక దేశ రక్షణ చట్టం 35 (6) రూలు క్రింద 5 సంవత్సరాలు శిక్ష పడుతుందని సత్యాగ్రహులను భయపెట్టి, క్షమార్పణలు ఇప్పించ ప్రయత్నాలు జరుగుతున్నట్లుగూడా రిపోర్టులు వస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్ అంతటా ఉవ్వెత్తున నిరాఘాటంగా సాగుతున్న సత్యాగ్రహోద్యమాన్ని దెబ్బ తీయడానికి, ప్రభుత్వం ఈ కొత్త ఎత్తుగడలను అనుసరిస్తూంది, గతంలోవలెనే ఈ ఎత్తుగడలనుగూడ భగ్నంచేసి సత్యాగ్రహోద్యమాన్ని జయప్రదంగా నిర్వహించడానికి కార్యకర్తలు పూనుకోవాలి.

శ్రీ చండ్ర రాజేశ్వరరావు

(1) మార్చి 4 వతేది 'విశాలాంధ్ర'లో ప్రకటించబడిన దెశ రక్షణ చట్టం రూల్సుతోపాటు, పై జెప్పబడిన ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్‌లను ప్రయోగించినప్పటికీ, సత్యాగ్రహులు జామీను తీసుకోడం గాని, డిఫెన్సు పెట్టడంగాని, చేయనవసరంలేదు. తాము దౌర్జన్యం చేయలేదనీ, అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆదేశానుసారం బంజరు భూముల పంపకానికి, అదనపు భూమిశిస్తు చట్టం రద్దుకు శాంతియుతంగా సత్యాగ్రహం చేశామనీ, స్టేట్మెంటు మాత్రం ఇవ్వాలి.

2. దేశ రక్షణ చట్టం 35 (6) రూలు క్రింది సత్యాగ్రహులకు 5 సంవత్సరాల వరకు శిక్ష, లేక జరిమానా లేక శిక్ష జరిమానా రెండూ, విధించడానికి అవకాశమున్న మాట నిజమే శిక్షలకు జరిమానాలకు సత్యాగ్రహులు బెదిరిపోరు. ప్రతి సత్యాగ్రహికి 5 సంవత్సరాల శిక్షవేస్తే ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చించాలిసిఉంది ప్రభుత్వానికి 5 సంవత్సరాలపాటు వేలాది సత్యాగ్రహులకు తిండిపెట్టి పోషించడానికి శక్తివుంటే రైతులు చెల్లించిన అదనపు శిస్తు మేరకు జైళ్ళలో ఉండి తినడానికి సత్యాగ్రహులకూ ఎట్టి అభ్యంతరంలేదు.

కనుక సత్యాగ్రహులతో జైళ్ళను నింపి ప్రభుత్వశక్తిని పరీక్షించాలి. సత్యాగ్రహోద్యమాన్ని దెబ్బగొట్టడానికి ప్రభుత్వం ప్రయోగించుతున్న కొత్త ఎత్తుగడలను భగ్నంచేసి సత్యాగ్రహోద్యమాన్ని కార్యకర్తలు విజయవంతంగా కొనసాగించాలి.

కాశ్మీర్ సమస్యపై అమెరికా వైఖరి

డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 6

15 సంవత్సరాల తరువాతకూడ కాశ్మీరుసమస్యా పరిష్కార మార్గం విస్పష్టంగా గోచరించటంలేదని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నేడిక్కడఅన్నారు.

నేడిక్కడ పత్రికాగోష్టిలో ఆయన ప్రసంగిస్తూ భారత పాక్ దేశాలమధ్య సంబంధాలను మెరుగుపరచేందుకై మార్గాలనుఅన్వేషించుటమే ఉభయదేశాల అతిముఖ్యకర్తవ్యమనిఅన్నారు

కాశ్మీరు సమస్యమీద అమెరికా వైఖరిని అనేక సంవత్సరాలుగా ఐరాసలోని తదితర చోట్ల వ్యక్తీకరించటం జరిగిందని, ఈ మధ్య చౌ-ఎన్-లై పాక్ పర్యటనవల్ల ఆ విషయమై తమ వైఖరిలో ఎట్టి మార్పు వచ్చిందని తాను భావించుటలేదని డీన్‌రస్క్ అన్నారు.

ఈ ఉప ఖండంలోని ఉభయ దేశాలు సన్నిహిత సహకారంతో కలసి పని చేసుకొ గల్గినట్లయితే, ఉపఖండం ఏ విదేశదాడికయినా అభేద్యంగా ఉండగల్గుతుందని, పైగా ఆర్థిక సాంఘిక రంగాలలో శీఘ్ర అభివృద్ధి సాధించ గల్గుతారని, అదే అమెరికాకుగల ప్రత్యేక ఆసక్తికి కారణమని ఆయన అన్నారు. అటువంటి సహకారం లేని పక్షంలో, ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తత ఏర్పడినప్పుడల్లావారికి మాత్రమే సమస్యలుకాక,అమెరికాపైనవిపరీత భారం పడుతున్నదని ఆయన అన్నారు. ఎందు చేతనంటే ఆ దేశాల సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలకై అమెరికా ఆర్థిక సహాయం చేయవలసివస్తుందని డీన్‌రస్క్ అన్నారు.

అందుచేత ఈ సమస్య ఒక పరిష్కారానికి రాగలదని ఆశిస్తున్నమన్నారు.

చైనాను ఫ్రాన్సు గుర్తించటంపై అమెరికా ఆందోళన చెందిందని ఆయన పునరుద్ఘాటించారు చైనా పొరుగు దేశాలపై ఆదేశం దురాక్రమణ విధానాన్ని అవలంబిస్తుందని, చైనాను ఫ్రాన్సు గుర్తించటం ద్వారా ఆ విధానాన్నిప్రోత్సహిస్తుండటంతో స్వేచ్ఛా ప్రపంచం' ప్రయోజనాలలో తీవ్రపరిణామాలు ఏర్పడుతున్నాయని డీన్‌రస్క్ అన్నారు.

పోయేవు మితవాద శక్తులే భారత దేశమని భ్రమించబోకు పాలకపక్షంలో ఉన్నా, బయట ఉన్నా అవి దేశాభిప్రాయాన్ని ప్రతిబింబించవు మీకు ఎన్ని డాలర్లయినా వుండవచ్చు మా మాతృభూమిగాని, మా ప్రజలు గాని అమ్ముడవడానికి లేరని గ్రహించు నీ సంచులు బిగించు. ఇంటికి దారిపట్టు భారతదేశం స్వాతంత్ర్యాన్ని తన భూభాగాన్ని కాపాడు కోడానికి నడుం బిగించివున్నది, కాశ్మీరు మా మాతృభూమిలో భాగం.

సామ్రాజ్య వాదులారా ! బహు పరాక్ !! కాశ్మీరు ఎన్నటికీ మీది కాజాలదు (న్యూఏజ్ మార్చి 7)

టర్కీ విదేశాంగమంత్రితో మాస్కో ప్రయాణాన్ని విరమించుకున్నారు. రష్యామీద అబద్ధాలు ప్రచారం చేస్తున్నంతకాలమూ మాస్కోలోని అమెరికా పత్రిక 'టైమ్' కార్యాలయాన్ని మూసివేయవలసినదిగా సోవియట్ ప్రభుత్వం ఆపత్రిక విలేకరిని హెచ్చరించింది

చౌ-సిరిమావో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

అభిప్రాయాన్ని చౌ-ఎన్-లై శ్రీమతి సిరిమావోకు తెలియజేశారని, అయితే వాటిని పూర్తిగా ఆమోదించే విషయమై ఆయన ఏమీ చెప్పలేదనీ అభిజ్ఞులద్వారా తెలుస్తోంది.

లడక్‌లోని నిస్సైనిక ప్రాంతంలో చైనా నెలకొల్పిన ఆరు గస్తీ కేంద్రాలతోపాటు భారతదేశంకూడ ఆరు గస్తీ కేంద్రాలను నెలకొల్పుకోవడమో లేక, గస్తీ కేంద్రాలను వదలుకొని ఉభయదేశాలు వెనక్కు తగ్గడమో ఈ రెండు ప్రతిపాదనలకు చౌఎన్‌లై విముఖంగా లేరని తెలుస్తోంది.

పై రెండు ప్రతిపాదనలలో ఏది భారత దేశానికి సమ్మతమైతే దాన్ని చైనా కూడా ఆమోదించినట్లయితే, భారతదేశం సరిహద్దు వివాద సందర్భంలో అవలంబించిన తన వైఖరిని మార్చుకొనడానికి సంసిద్ధంగా వుందేమో శ్రీమతిసిరిమావో తెలుసుకోవాలని చౌ-ఎన్-లై ఆమెకు సూచించడం ఈ చర్చలలో తేలిన కొత్త అంశం.

భారత - చైనాల మధ్య ప్రత్యక్ష సంప్రదింపులవిషయమై భారతప్రభుత్వ వైఖరి ఎలా వుంటుందో అని ఇక్కడ రాజకీయ పరిశీలకులు ఆదుర్దాతో వేచి చూస్తున్నారు. భారతదేశం తన వైఖరిని శ్రీమతి సిరిమావోకు తెలియజేసిన వెంటనే ఆమె ఆ విషయం చైనాకు అంద చేస్తారు.

వారం, పది రోజుల తరువాత ఈ విషయమై చైనా కొన్ని నిర్దిష్టమైనచర్యలు తీసుకో గలదని వీరి అంచనా.

నికరలాభం రూ. 4 లక్షలుమించి తేనే సర్‌టాక్స్

పెట్టుబడిదార్లకు టి. టి. కె. సౌకర్యాలు

న్యూఢిల్లీ మార్చి 5

ఒక కంపెనీకిగానీ లేక సంస్థకుగానీ సంవత్సరానికి4 లక్షలకంటే ఎక్కువ లాభంవచ్చి ఆలాభంకంపెనీపెట్టుబడులలో 20 శాతంకంటే అధికంగా లేకపోతే ఆయా కంపెనీలు, సంస్థలుసర్‌టాక్స్ కట్టనవసరంలేదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది కంపెనీ పెట్టుబడి అంటే రిజర్వు నిధులు, అప్పుగా తెచ్చిన పెట్టుబడులుకలిపి పరిగణనలోకి తీసుకుంటారు.

అధిక లాభాల పన్నును రద్దుచేసి ఈ సర్ టాక్సును ఆర్థిక మంత్రి కృష్ణమాచారి తన బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

చట్టరీత్యా లాభాలను పెట్టుబడిపై 6 శాతానికి బదులు 10 శాతంవరకూ గుంజటాని అంగీకరించి దానిపై సర్‌టాక్సు వర్తింప చేయకపోవటంవల్ల రిజర్వు నిధులపాటుతో బయటనుండి టర్నోవర్‌కోసం తెచ్చే నిధులు కూడా పెట్టుబడిగా పరగణించి ఆ పెట్టుబడిలో 20 శాతం కనీస లాభం వస్తేనే సర్‌టాక్సు విధించటంవల్ల కొన్ని ప్రత్యేక పరిశ్రమలకు సర్‌టాక్సును 20 శాతం లాభాల వరకు మినహాయించటంవల్ల, ఎక్కువ ఆదాయం వచ్చే వర్గాల వారిపై పడే అధికలాభాల పన్ను కంటే సర్‌టాక్స్ చాలా తక్కువగా వుంటుంది

ఆదాయంపన్ను చెల్లించేయుండు మొత్తం లాభాలనుండి అభివృద్ధి నిధులు, వగైరా పద్దుక్రింద మినహాయింపులు వున్నట్లే టాక్స్‌కు కూడా వుంటాయి.

ఆదాయంపన్ను

(4 వ పేజీ తరువాయి)

వివరించారు.

రూ 15,000 ఆదాయంవచ్చే హిందూ అవిభక్త కుటుంబం, ప్రస్తుత ప్రవేశపెట్టినవిధానం క్రింద క్రింద కట్టే పన్ను, డిపాజిట్ కలిపి 1963-64 నిర్బంధపొదుపు పథకం, ఆదాయపు పన్ను కన్నా కొంచెం ఎక్కువగానేవుంటుంది [illegible] మొత్తంకం [illegible] ప్రస్తుత పథకంలో సాంవత్సరిక డిపాజిట్ చేసే మొత్తం హెచ్చుగావుంటుంది అందువల్ల రు 15000 ఆదాయంవచ్చే అవిభక్త హిందూ కుటుంబం చెల్లించే ఆదాయం పన్ను 1963-64 కన్నా ఈ పథకంవల్ల తగ్గుతుంది.

1963-64 సంవత్సరంలో నిర్బంధపొదుపు పథకంక్రింద కట్టిన వారి డబ్బు తిరిగి వడ్డీతో యిచ్చివేస్తారు అయితే ఇది వేతనాలు తీసుకునే ఉద్యోగులకు వర్తించదు

ఇబ్రహీంపట్నంలో సత్యాగ్రహం.

ఇబ్రహీంపట్నం మార్చి

ఎలిగినేడు గ్రామంనుండి వచ్చిన [illegible] మంది ఇబ్రహీంపట్నంలో శ్రీయమ్. జంగయ్య గారి నాయకత్వాన నేడు తాలూకా కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు.

సంగారెడ్డి

మంథపురంనుండి 16 గురు సత్యాగ్రహులు 20 మైళ్ళు కాలినడకన వచ్చి సంగారెడ్డి కలెక్టరు కార్యాలయం ముందు పికెటింగ్ జరిపారు.

దేవరకొండ

దేవరకొండలో శ్రీ నారాయణాచారిగారి నాయకత్వాన 68 మంది తహశీల్ కార్యాలయం ముందు పికెటింగ్ చేశారు. వీరిలో 6 [illegible] వృద్ధులున్నారు.

మేడ్చల్

హైద్రాబాద్ జిల్లా మేడ్చెల్ తహశీల్ కార్యాలయం ముందు శ్రీ పెంటయ్యగారి నాయకత్వాన 16 మంది నిన్న సత్యాగ్రహం చేశారు. ఈ కేంద్రంలో నిన్ననే సత్యాగ్రహం ప్రారంభం అయ్యింది.

విజయవాడలో

గుంటుపల్లి గ్రామానికి చెందిన 30 మం రెండు దళాలుగా నేడు విజయవాడ తాలూకా కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. శ్రీ కిలారు ప్రసాదరావు, శ్రీ చెరుకూరి కో శ్వరరావుగారలు ఈ దళాలకు నాయకత్వం వహించారు.

కాంగోలో సోవియట్ వైఖరి: కొందరు సాగిస్తున్న దుష్ప్రచారం

ఒక పాఠకుని ప్రశ్నకు శ్రీ మోహిత్‌సేన్ జవాబు

ప్రశ్న : కాంగో వ్యవహారాల్లోకి ఐరాసను తీసుకొని వచ్చుట ద్వారా కాంగోను అణచి వేయడంలో అమెరికాతో సహకరించిన సోవియట్‌యూనియన్ సిగ్గుమాలిన వైఖరికి ఎలాంటి సాకు చూపగలరు? (పి. టి. వర్గీస్, కొట్టాయం, కేరళ.)

జవాబు ఈ ప్రశ్న తప్పదు భోగట్టాతో, మరో మాటలో చెప్పాలంటే అర్ధసత్యమైన ప్రచారంతో కూడి వుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకులు చేస్తున్న విషపూరిత అబద్ధాల [illegible] ఈ ప్రశ్న అనుగుణంగా వుంది.

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీకి జూలై 14 న వ్రాసిన బహిరంగలేఖపై చైనా కమ్యూనిస్టుపార్టీ చేసిన వ్యాఖ్యలో ఇలా అంది

"కాంగో సమస్య సందర్భంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు వహించినపాత్ర పరిశీలించుదాం. వలసవిధానానికి వ్యతిరేకంగా కాంగో ప్రజల సాయుధ పోరాటానికి క్రియాత్మక సహోద్దు ఇవ్వ నిరాకరించడమే గాక, కాంగోలో వెలిగిన అగ్నికణాన్ని ఆర్పివేయడానికి అమెరికా సామ్రాజ్యవాదంతో "సహకరించేందుకు" ఆదుర్దా కనపరచిరి.

కాంగో సమస్యపై సోవియట్ యూనియన్ వహించిన పాత్రను పరిశీలిద్దాం. కాని ఇదే సమయంలో మరో విషయం కూడా గమనించుదాం. ఆ సమయంలో చైనా కమ్యూనిస్టుపార్టీ ఏంచేస్తున్నది?

వలస విధానానికి వ్యతిరేకంగా నిస్సందేహంగా అది గర్జనలు, పెడబొబ్బలు పెట్టిన మాట నిజమే కాంగో ప్రజలకు సహాయపడటానికి ఆచరణలో చేసిన పనిఏమిటి? ఒక్కటి కూడా లేదు.

పీడితులైన, పోరాటంలో మునిగి తేలుతున్న కాంగో ప్రజలకు సహాయపడుటలో చైనా పార్టీ నాయకత్వం ఒక్క నిర్దిష్ట చర్య కూడా చేయలేదు

చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి ప్రపంచంలోని మంచి ఉద్దేశ్యాలన్నీ ఉన్నాయి గాని, శాసనార్భాటాలు, ప్రదర్శనలు తప్ప ఏదన్నా చేయడానికి భౌతిక సాధనాలు ఏమీ లేవు. స్పష్టంగా కనపడే ఈ విషయమన్నా వారికి కొంత వినయాన్ని నేర్పివుండాల్సింది. కాంగో విషయంలో గాని, ప్రపంచంలో మరొకచోట గాని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అది మహా అయితే, సోవియట్ యూనియన్‌తో పోల్చి చూసినప్పుడు ద్వితీయ శ్రేణికి చెందిన పాత్రను మాత్రమే వహించగలదు.

[illegible], ముకావోలకు వ్యతి [illegible] కార్యాచరణ కొనసాగించి సామ్రాజ్యవాదంలోని చిన్న భాగానికి కొంతపని కల్పించియున్నట్లయితే, చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం ఒక రకంగా సహాయపడి ఉండేది, కాని ఈనాటి వరకు చైనా నాయకత్వం ఈ విషయంలో ఏమీ చేయలేదు.

చైనా నాయకత్వం ఏమిచేసి ఉండవచ్చు

ఆఫ్రికా - ఆసియారాజ్యాలను ప్రజలను సమీకరించి ఐక్యపరచడంద్వారా చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం ఇంకోవిధంగా సహాయపడగల్గి యుండేది. కాంగోకు సహాయపడటానికై దౌత్య తదితర చర్యలకు సమష్టి పథకాన్ని రూపొందించుటలో అది చాలా ప్రధాన పాత్ర వహించగల్గియుండేది. కాని 'సరిహద్దు సమస్యల'లోను విదేశాలలోనిచైనా జాతి సమస్యలలోను,భారతదేశాన్ని "బట్టబయలు చేయడం"లోమునిమగ్నమయిన,చైనాఈఅత్యవసర కర్తవ్యానికి కాలాన్ని వ్యయపరచలేకపోయింది.

ఇక కాంగో సమస్యకు వద్దాం. చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వమూ, పై ప్రశ్న వ్రాసిన పాఠకుడూ ఒక చిన్న వాస్తవ విషయాన్ని చెప్పరెందుచేత? 1960 జూలైలో కాంగోకు ఐరాస సేనల్ని అత్యవసరంగా పంపవలసిందని అర్థించింది ప్యాట్రిక్ లుముంబా కాని మరొకరుకాదు. ఐరాస సేనలకు కాంగో ప్రజలు హృదయపూర్వకంగా స్వాగతమిచ్చారు.

ఆకాలంలో, ద్రోహి షోంబే బెల్జియన్ తదితర కిరాయి సైనికుల్ని ఉపయోగించి, కాంగోను ఎచ్చిత్తి చేయాలనీ, లుముంబా ప్రభుత్వాన్ని కూలద్రోయాలని ప్రయత్నిస్తున్నాడు. లుముంబా పట్ల విశ్వాసం ప్రదర్శించిన సాయుధ సేనలకు పరిస్థితిని అదుపులో పెట్టడం అసాధ్యమైంది. అందుచేతనే ఐరాసకు అతా ఉద్వేగంలో విజ్ఞప్తి చేయడం.

లుముంబా మాత్రమే కాదు విజ్ఞప్తి చేసింది. ఆఫ్రో - ఆసియా దేశాలన్నీ కూడా ఐరాస వెంటనే వేగంగా కదలి పనిచేయాలనికోరాయి. తమ సాయుధ సైన్యాలు మొదలైన వాటిని సహాయమిస్తామని చెప్పాయి, కాని అనాడు సోవియట్ యూనియన్, ఐరాస సేనల్ని కాంగోకు పంపాలనే తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేసి వున్నట్లయితే, చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం ఎప్పుడూ పొగుడుతూ వుండే జాగృత ఆఫ్రికా, ఆసియా అంతటికీ తాను విరోధిఅయి వుండేది.

ఐరాస క్రింద పనిచేసే కాలలు భద్రతా సంఘం పూర్తిపెత్తనం క్రింద ఉండాలని మొదటినుండీ కూడా సోవియట్ యూనియన్ పట్టుబట్టింది. ఇప్పుడు దాదాపు పాశ్చాత్య దేశాలతో పొందిన కాలలకు బదులుగా సోషలిస్టు దేశాలకూ ఆఫ్రికా - ఆసియాలకూ ఒకప్రక్క పాశ్చాత్య దేశాలకు మరొకప్రక్క సమానమైన ప్రాతినిధ్యం ఉండాలని పట్టుబట్టింది. అలాంటి కంట్రోల్ లేకుండా, ఐరాస నిర్మాణంలో అలాంటి మార్పులేకుండా ఐరాస తీసుకొనే చర్యలలో తప్పక అపాయం ఇమిడి వుంటుందని సోవియట్ యూనియన్ స్పష్టంగా హెచ్చరించింది.

ఆఫ్రికా-ఆసియా దేశాల వైఫల్యం

ఈ ముఖ్యసమస్యపైన దురదృష్టవశాత్తు ఆఫ్రికా-ఆసియా దేశాలు స్పష్టమైన వైఖరి దేనినీ తీసుకోనలేక పోయాయి

'త్రియోకా' పథకం (సోషలిస్టు దేశాలకు, పెట్టుబడిదారీ దేశాలకు, తటస్థ దేశాలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలనే పథకం) ఆచరణయోగ్యం కాదని నొక్కి చెప్పడంలో భారత ప్రభుత్వం నాయకత్వం వహించడం లజ్జాకరమైన విషయం

కాంగోలోకి ఐరాస సేనలు పోగానే సోవియట్ యూనియన్ పదే పదే ప్రపంచ ప్రజలందరి దృష్టికి ఒక విషయాన్ని స్పష్టం చేసింది లుముంబా ప్రభుత్వానికి సహాయం చేయడం, బెల్జియన్ తదితర కిరాయి సేనలు ఉపసంహరించుకొనేటట్లు చేయడమే ఐరాస సేనల కర్తవ్యమని చెప్పింది కాంగో అంతరంగ విషయాలలో ఐరాస జోక్యం చేసుకొనే హక్కేమీలేదని అది తెలియజేసింది

దురదృష్టవశాత్తు,ఆనాటి కాంగోప్రభుత్వం, ఆఫ్రికా, ఆసియా యితర ప్రభుత్వాలు యీ హెచ్చరికలకు సమయం మించిపోయేదాకా తగినంతగా లక్ష్యపెట్టలేదు.

స్టాన్లీవిల్లీలో తన సేనల్ని సుసంఘటితం చేసుకోడానికి బదులుగా, తన ప్రభుత్వంతో సహకరించకుండా" స్వతంత్ర పాత్ర వహించుతున్న ఐరాససేనల్ని ఉపసంహరించవలసిందని కోరడానికిబదులుగా ఐరాస"రక్షణ"క్రింద ఏకారణంవల్లనో లుముంబా లియోపోల్డువిల్లీలో ఉండవలసివచ్చిందనీ, అక్కడ ఆయన శక్తివంతమైన స్థానంలోలేడనీ దురదృష్టవశాత్తు వ్రాయవలసివస్తోంది.

శక్తివంతమైన ఆఫ్రికా రాజ్యాలైన ఘనా, ఐక్యఅరబ్‌రిపబ్లిక్‌లు ఆ కాలంలో ఐక్యంగా పనిచేయలేదనీ, కాంగోకు సహాయపడటానికి తగువిధంగా తమ సేనల్ని మోహరించలేదనీ దురదృష్టవశాత్తువ్రాయవలసి వస్తోంది. భారతదేశం నాయకత్వాన కొన్ని ఆసియా దేశాలు, కాంగోను సంరక్షించడానికిగానీ, ఐరాస ఆదేశాన్ని ఐరాస సేనలు నిర్వర్తించేటట్లు చేయడంలోగానీ, విఫలమయ్యాయి.

అన్నిటికన్నా, కాంగోలోని జాతీయ ప్రభుత్వం అనైక్యతతో దేశంలో ఉన్న సైన్యాలను అదుపులో ఉంచుకోగల శక్తి గలిగి లేదని దురదృష్టవశాత్తు వ్రాయవలసి వస్తోంది. షోంబే ద్రోహి అవడమేగాక, కసావుబూ అడోలా, మొబుటూ మొదలుగా అనాడు ప్రభుత్వంలో కీలకస్థానమాక్రమించిన నాయకులు, సామ్రాజ్యవాదులు ఎలా చెబితే అలా పడిచారు.

లుముంబా అసమానమైన దేశభక్తి దనదనంలోనూ, ప్రపంచంలోనూ, ఆఫ్రికాలోను జాతీయ స్వాతంత్ర్య ఉద్యమ మహావీరులలో ఆత్మార్పణ గావించిన మహావీరులలో ఆయన పేరు చిరకాలం ఉంటుందనడంలో ఎట్టి సందేహము లేదు. యావత్తు కాంగోలోను ఆయనా, ఆయన పార్టీ ఈ నాటికీ ఎక్కువ ప్రఖ్యాతికల్గియున్నవనడంలో సందేహంలేదు అయితే, అక్కడి జాతీయ ఉద్యమం బలహీనమైనదీ, అపరిపక్వమైనదీ అవడానికి సందేహం లేదు.

అటవిక జాతుల వేర్పాటుతత్వం బలీయంగా వుంది. కార్మికవర్గం సంఖ్యలో తక్కువగా ఉండటమే గాక, తగినంత సంఘటితమై లేదు. దాదాపు మేధావి వర్గం అంటూ లేదనే చెప్పాలి. రైతాంగం తగినంతగా చైతన్యవంతమై లేదు. పెట్టుబడిదారీవర్గం మాత్రమే నిరంకుశాధికార రూపంలో తలఎత్తడం ప్రారంభమైంది. పరిస్థితికి తగినట్లుగా సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు దేశంలో బలంగాలేవు.

ఈ సందర్భంలో సోవియట్ యూనియన్ అది చేసిన దానికన్నా ఇంకా ఎక్కువ ఏమిచేయగలిగివుండేది? ఐరాస భవనాలపైన తన రాకెట్లను ప్రయోగిస్తానని అది బెదిరించి యుండలేదుగదా! కాంగోకు సోవియట్ సైన్యాలను పంపాలని చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం కూడా సూచించియుండలేదు. ఆ రోజుల్లో ఈ రూపంలో (సైన్యాలను పంపడం) సహాయం పంపాలని లుముంబాగాని, మరొకరుగాని అడిగి యుండలేదు.

ఈ విషయాలన్నీ మరచిపోయి మరొక ప్రత్యామ్నాయం చూపకుండా ఊరికేసోవియట్ యూనియన్‌ను నిందింపుతూ పోవడం చిత్తశుద్ధిలేమికి పరాకాష్ఠ తప్పమరేమీకాదు.

ఐరాస సేనల్ని ఉపసంహరించాలని సోవియట్ యూనియన్ పట్టుబట్టినప్పుడు క్రమక్రమంగా ఆఫ్రికా - ఆసియా దేశాలు ఒక్కొక్కటిగా దానితో ఏకీభవించడం ప్రారంభించాయి. సోవియట్ వైఖరిని బలపరచక పోవడంతోబాటు, కాంగో ప్రజలకు తాను చేయగల్గిన సహాయం చేసినపుడు తన సైనికులను కాంగోకు పంపడంద్వారా భారత ప్రభుత్వం మన దేశానికి అప్రతిష్ఠ చేకూర్చింది, ఆఫ్రికా ప్రభుత్వాల ప్రజల మనస్సులకు నొప్పి కల్గించింది

భద్రతాసంఘం ఆదేశాన్ని కాంగోలోని ఐరాస సేనలు నిర్వహించని నాటినుండి ఈనాటివరకూ సోవియట్ యూనియన్ ఆ సేనలకు ఖర్చులను చెల్లించలేదు. కొన్ని ఆఫ్రికా ఆసియా దేశాలు, కొంత ఆలస్యంగానైనా సోవియట్ తీసుకున్న ఈ వైఖరితో ఏకీభవించాయి

ఈ విషయాలన్నీ అందరికీ తెలిసినవే. వీటిని చైనాపార్టీ నాయకత్వం అణచివేయడం అత్యంత చిత్తశుద్ధివిహీనతకుని దర్శనం కాంగోలోని విషాద దుఃఖ పరిణామాలకు సోవియట్ యూనియన్‌ను నిందించిన ఆఫ్రికా లేక, ఆసియా దేశపు రాజకీయవేత్త, పలుకుబడిగల ప్రజా నాయకుడు ఒక్కడైనా లేకపోటానికి కారణం పైనచెప్పిన ఈఅంశాలవల్లనే

ఆఫ్రికా - ఆసియా ప్రజల ఆగ్రహం లుముంబా హత్యతో తీవ్రస్థాయికి చేరింది. దానిని సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా, వారి కీలుబొమ్మలకు వ్యతిరేకంగా గాక, సోవియట్ యూనియన్ సోషలిస్టు శిబిరాలకు వ్యతిరేకంగా న్ని రెడగొట్టదలచుకున్నది చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఎంతటి విప్లవ కాంక్ష!

ఆఫ్రికా, ఆసియా ప్రజలు తమ బలహీనతలనుమరచిపోవాలనీ, సామ్రాజ్యవాదంపట్ల తమకున్నభ్రమలను గమనించకుండా ఉండాలనీ, చైనాకమ్యూనిస్టుపార్టీనాయకత్వంకోరుతున్నది. సామ్రాజ్యవాదం తాత్కాలికంగా విజయం పొందినప్పుడల్లా, సోవియట్‌యూనియన్‌ను బలిపీఠపు మేకను చేయాలని అది ప్రయత్నించుతోంది. ఆఫ్రికా-ఆసియా సామ్రాజ్య వ్యతిరేక చైతన్యస్థాయిని పెంచడానికి ఎంతమంచిమార్గం!

ఏదైనా కాస్త విలువగల్గిన కాంగో నాయకుడుగాని, రాజకీయవేత్తగాని ఒక్కడైనా సోవియట్ వ్యతిరేకమైన వాదనలను, బలపరచడంలేదు చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం అలాంటి దురదృష్టస్థితిలో వుంది సామ్రాజ్యవాద వ్యతిరేక యోధులకు తమ స్నేహితులెవరో, తమకు ఎవరు సహాయం చేయగలరో తెలుసు.

సామ్రాజ్యవాదులెంత రాక్షసత్వం ప్రదర్శించుతున్నా కాంగో ప్రజలు తిరిగి కదులుతున్న చిహ్నాలు కనపడుతున్నాయి

"పేస్, ప్రీడం, సోషలిజం" అనే పత్రికకు (1963 డిసెంబర్)లో ఇచ్చిన ఇంటర్వ్యూలో లుముంబా అనుచరుడైన 'మ్యాంబా ముకన్యా' ప్రస్తుత క్లిష్టపరిస్థితికిగల పూర్వచరిత్రను చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కాంగోలో వివిధ ప్రాంతాలలో తలఎత్తిన తిరుగుబాట్లు, కాంగోలో సామ్రాజ్యవాదులు అగ్నిపర్వతంపై కూర్చున్నారని స్పష్టమౌతున్నది. అది ఎప్పుడైనా బ్రద్దలు కావచ్చు"

ఇదీ నిజమైన విప్లవధోరణి. పైన అడిగిన ప్రశ్నలోని సోవియట్ వ్యతిరేక నిందల ధోరణికీ దీనికీ సామ్యంలేదు.

◆◆◆

సత్యాగ్రహ సమరం

శ్రీ బుయ్యా రత్నం

ఊరు ఊరున
వాడ వాడన
సాగి పోతుంది
మ్రోగి పోతుంది
సత్యాగ్రహ సమరం
ముందు కెళుతుందీ!
అధికశిస్తులు
అధికధరలు
మోయనంటుంది- అది
తీయ మంటుంది!
ఆంధ్రప్రజల
ఆర్తనాదం
వినమంటుంది!
నిలవనంటుందీ!
బరువు బ్రతుకులు
కరువు బ్రతుకులు
గడపబోమంటుంది-ప్రజ
అవి తీర్చమంటుంది.
లాకప్పులు
లాఠీచార్జీల్
తెలుగు ప్రజలకు
తెలుసుగనకనె
లొంగిపోనంది
సత్యాగ్రహ సమరం
సాగిపోతుందీ!

◆◆◆



మూలాలకు డిజైన్ : కుమారి కనక మేడల భారతి

---

* కళ్లు తెరవండి!

చట్టబద్ధంగా రౌడీల్ని రెచ్చగొట్టి
అహింసాయుతంగా హింసని చేబట్టుతున్నారు
శాంతి భద్రతలు మృగ్యమయ్యా యంటూ
చట్టాన్ని చాపలబుట్టలో పెట్టుతున్నారు;
ప్రభుత్వాల్ని కలంపోటుతో పడగొట్టి
రాజ్యాంగాన్ని మొలబంటిలోతున పాతిపెట్టుతున్నారు
ఏవిటీ కుటిల చాణక్య తంత్రమంటే
ఇదే నిఖార్సయిన ప్రజాతంత్రమని బూకరిస్తున్నారు.
ప్రజల దైన్యాన్ని చూడరు, ప్రజా గోడు వినరు, ప్రజతో మాట్లాడరు;
కన్నా కనిపించనట్లు, విన్నా వినిపించనట్లు, వాయున్నా లేనట్లు
అధికార రోగపూరిత బధిరాంధక శవాలాగ
ఆలనాటి మూడుకోతుల నీతిని అనుసరిస్తున్నారు శుద్ధంగ.
నిత్యం జాతిపితని జపిస్తూ
నిరంతరం విజాయితీని పారాయణిస్తున్నారు
మద్యపాన నిషేధంపేరిట తాగుడు నిషేధించి
ఇంటింటా బట్టీలుపెట్టి సారా సరఫరా జేస్తున్నారు.
లంచగొండితనం నిర్మూలింపబడాలని
బోదన్ పంచదార ఫ్యాక్టరీలో బోధిస్తున్నారు
బంధుప్రీతి అవాంఛనీయమని
సర్వీస్ కమిషన్ ఆఫీసుబైట బోర్డుకట్టారు.
జీవకారుణ్య దృష్టితో హాస్టలూ
సర్వోదయంకోసం శరణాలయమూ పెట్టి
శ్రమ ఫలితానికి పాతికేకరాల సుక్షేత్రంలాంటి పొలమూ, వో మేడా కట్టి
సోషల్ సర్వీస్‌కి పార్లమెంటుసీటూ, పద్మవిభూషణ బిరుదూ పొందుతున్నారు
అపూర్వంగా ఆహారధాన్యాలు పండాయి
అంచేత వాటి ధరలు ఆకాశాన్నంటాయి
భేష్ - ఆరోగ్యకరమైన ప్రోగ్రెస్ సాధించారు
కాబట్టి గద్దీగాదంలో విటమిను లున్నాయని
గంభీరోపన్యాసం దంచుతున్నారు
మూలబడ్డ దేవుళ్ళంతా మసిలాని ఘుస్తాబు జేసుకొని
జనానికి అదురుపాన్ని ముదనష్టాన్ని కలిసిరావడాన్ని ప్రసాదిస్తున్నారు
పూజాపునస్కారాల వ్రతాల బాబాల మహాత్మ్యాల పిచ్చి బాగా పెచ్చరిల్లి
నానాటికీ ముదిరి నారికేళ పాకానబడుతోంది
పెట్టుబడికీ కట్టుకథకీ అంకితమైన గొలుసు పత్రికలు
ప్రజలకి భక్తినీ ముక్తినీ టన్నులకొద్దీ భావస్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తున్నాయి
కుటిలరాజనీతి మోపేతి గంజినీళ్ళు త్రాగే సాహితీ వంది మాగధులూ
ప్రగతిశీలపదజాలం ముసుగులో యే యెండకా గొడుగుపట్టే కుహనాకవులూ
ఆధునిక తెలుగుసాహితీ సరస్వతిని అప్రదిష్టపాల్జేస్తున్నారు.
లక్ష్మి యిచ్చే లంచాలకి సరస్వతి 'మంచా లేస్తోంది
దొనేషన్ల ముడుపులకి టెక్నికల్ సీట్లు అమ్ముడైపోతున్నాయి
కాలేజీలు రెడీమేడ్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీల్లా మారి
అగస్త్యభ్రాతలకి ఎంజినీర్ల డాక్టర్ల
ఉడుపుల్ని తొడిగి అందంగా ముస్తాబు జేస్తున్నాయి
ధనంతో హార్స్‌రేస్‌లో వోడిన మేథస్సు తమస్సులోకి పారిపోతోంది.
పరువూ ప్రతిష్టా పెళ్ళి ప్రేమా
నీతి నిజాయితీ ఆడదీ అనురాగం
పదవీ అధికారం ఎన్నికల రాజకీయం
సర్వం చేస్తోన్నాయి పైసాకి దాసోహం
ధనమూల మిదం జగత్తంటూ
అంతా చెక్కభజన జేస్తూ జపిస్తున్నారు అమూల్య మంత్రం.
~~ఆదర్శాల శేఖరాళ్ళ-లేళ్ళ కుతుకల్ని~~
ధనం వ్యాఘ్రం క్రూరంగా కొరికేసి రక్తం పీల్చేస్తోంది
ధనం వర్తమాన సమాజంలో సర్వాన్ని నిర్ణయించే ఆదిశక్తి అవతారం దాల్చింది
జీవితం దారుణ మృగ సంకులితమైన బృహదరణ్యంగా మారింది.
స్వాతంత్ర్యానికి పూర్వం నివురు గప్పిన నిప్పులా వున్న
మతవాద మితవాద ప్రతిపక్షుల వెయ్యి పడగల నాగులు
బాగా పుంజుకొని పదవుల్లో దూరి కాలకూటవిషం గక్కుతున్నాయి
స్వాతంత్ర్య భానుణ్ణి ఫ్యూడల్ శక్తుల రాహుకేతువులు మింగేశాయి
దేశానికి గ్రహణం బట్టింది-
జాతి వెన్నెముకన అవినీతి రాచపుండు పుట్టింది
దారుణమైన ఆపరేషన్ జరగాలి.
ప్రజా తంత్రానికి బదులు ఏకపక్ష నియంతృత్వం
ప్రజా చైతన్యానికి బదులు నిరాశ నిస్పృహ నిర్లిప్తత నిస్తేజం
శాస్త్రీయ చింతనకి బదులు స్వార్థపర సంకుచిత ధోరణుల పునరుజ్జీవనం
వీరేశలింగానికి బదులు పుచ్చి గవులు కంపుకొట్టే శుద్ధవైదీకం
మాలపల్లికి బదులు మనుధర్మ శాస్త్రం
గిడుగు రామ్మూర్తికి బదులు చిన్నయ సూరితత్వం
అప్పరాయ కవీంద్రులకి బదులు అప్పకవీయం
మానవతకి బదులు మాలక్షాకితనం
ఆధునిక మానవునికి బదులు ఆప స్తంబునినాటి ద్విపాదపశువు
మళ్ళీ విజృంభించే అపాయం మున్నెన్నడూ లేనంతగా నేడుంది
కళ్ళు తెరవండి కవులూ వాళ్ళు విరవండి రచయితలూ
బహు పరాక్ పొయట్స్! పీకేర్ ఫుల్ రైటర్స్!

— సి. విజయలక్ష్మి

ఈ వారం విశేషాలు

మనదేశంలో

ఫిబ్రవరి **29**-1964-'65 సంవత్సరానికి రూ. 2090 కోట్ల ఆదాయం, రూ. 2041 కోట్ల వ్యయం కల బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పార్లమెంటుకు సమర్పించారు.

•• బడ్జెట్‌లో భువనేశ్వర్ ప్రజాస్వామిక సోషలిజపు దృష్టి ఏమీలేదని కమ్యూనిస్టు సభ్యులు వ్యాఖ్యానించారు.

•• రాష్ట్ర మంతటా జరుగుతున్న సత్యాగ్రహ సందర్భంగా పలుచోట్ల సత్యాగ్రహులపై లాఠీ చార్జీలను, వీరిపై దేశ రక్షణ చట్టాన్ని ఉపయోగించడంపైన శ్రీ సుందరయ్య ప్రభృతులు శాసనసభలో రెండు వాయిదాతీర్మానాలను ప్రతిపాదించారు.

మార్చి — **1** సాధారణ పేద ప్రజానీకానికి, కార్మికవర్గానికి సౌకర్యాలు కల్పించే అంశాలేవీ బడ్జెట్‌లో లేనిని కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగే వ్యాఖ్యానించారు.

— **2** ఆదనపుశిస్తురద్దు, బంజర్లసత్వర పంపకం సమస్యలపై ఇంతవరకు 140 కేంద్రాలలో 86 వేలమంది సత్యాగ్రహంచేసినట్లు అఖిలపక్ష కార్యాచరణసమితి ప్రకటించింది.

— **3** శాంతియుతంగా సత్యాగ్రహం జరుపుతున్న వారిపై లాఠీలను, బాష్పవాయువు ప్రయోగించి, పోలీసులు జరిపిన దౌర్జన్యాలు, అమానుషము,లజ్జాకరము అని శాసనసభలో వాయిదా తీర్మానాలపై ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్య, వావిలాల ప్రభృతులు తెలియజేశారు.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యాచరణ సమాఖ్య సమితి పిలుపు ననుసరించి నేడు మద్రాసు రాష్ట్రంలో దాదాపు 1500 మంది నిరాహారదీక్ష ప్రారంభించారు.

— **4** ప్రతిపక్షనాయకులు,శ్రీ సుందరయ్య ప్రభృతులు ప్రతిపాదించిన రెండు వాయిదా తీర్మానాలు స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శాసనసభలో త్రోసిపుచ్చారు.

•• రక్షణ చట్టంక్రింద 866 మంది సత్యాగ్రహులను అరెస్టు చేశారు.

•• హాంగ్‌కాంగ్‌లో రక్షణశాఖ విమానసంస్థారి

(మిగతా 8 వ పేజీలో)

విశాలాంధ్ర

పోర్చుగీసునియంత సాలజార్‌పై కేప్‌వెర్డీ ప్రజల పోరాటం

శతాబ్దాల దోపిడి తుదముట్టించడానికి కృతనిశ్చయం

పోర్చుగీస్ వలసమైన కేప్‌వెర్డీ, అట్లాంటిక్ సముద్రంలో సెనిగల్‌కు ఎదురుగాఉన్న ద్వీపసముదాయం. దీనిలో పది పెద్ద దీవులు - శాన్ అంటావో, శాన్‌వైసెంట్, శాంతాలూజియా, సాల్, బోవావిస్టా, శాన్‌నికోలాస్, శాన్‌తియాగో, మాయివో, ఫోగో, బ్రావా - ఇంకా మరికొన్ని చిన్నిదీవులు ఉన్నాయి దీని మొత్తం వైశాల్యం 4033 చదరపు కిలోమీటర్లు జనాభా 19 లక్షలు

వలస పరిపాలనా ప్రధాన కార్యాలయం ఉన్న ప్రాయియానగరం శాన్‌తియాగో ద్వీపంలోవుంది. అట్లాంటిక్ తీరంపై శాన్‌వైసెంట్ దీవి అద్భుతమైన సహజరేవు కల్గిఉంది. ఫోగో దీవిలో అగ్నిపర్వత శిఖరంలో బిలం ఉన్నది ఇక్కడ ప్రకృతి సౌందర్యదృశ్యాలు అత్యద్భుతంగా వుంటాయట

కేప్‌వెర్డీలో టర్రాఫాల్ కాన్సెంట్రేషన్ క్యాంపు క్రూరకృత్యాలకు ప్రసిద్ధి గాంచింది నాజీలు చిత్రహింసలు పెట్టిన శిబిరాలకు ఇది చక్కని నమూనా. పోర్చుగీసు ప్రజాతంత్ర వాదులకు, శాంతి స్వాతంత్ర్యాలను సరక్షించుకునే వారికి ప్రవాస శిక్ష విధించి ఇక్కడికి పంపేవారు. వారు క్రూరమైన చావును ఇక్కడ ఎదుర్కోవలసివచ్చేది ఇక్కడికి వచ్చిన వారు తిరిగి వెళతారనే నమ్మకం లేదు.

హిట్లర్ కాన్సెంట్రేషన్ క్యాంపులను జ్ఞాపకంతెచ్చే ఈ క్యాంపులు ఎంతభయానకంగా ఉండేవంటే, చివరకు సాలజార్ సైతం, తన ముఖంచెల్లక, కొన్ని సంవత్సరాలపాటు ఈ అప్రతిష్టాకరమైన, రాక్షస శిబిరాన్ని మూయవలసివచ్చింది కాని, ప్రపంచం ఈ విషయం మరచిపోయిందనే దృష్టితో, టర్రాఫాల్‌లో కాన్సెంట్రేషన్ క్యాంపును రెండు మూడేళ్ళ క్రితం తిరిగి తెరిచారు.

ఆఫ్రికా వాసులు

కేప్‌వెర్డీలో అధిక సంఖ్యాకులు ఆఫ్రికన్లూ, వర్ణసంకర ప్రజలూ, "తెల్లవారి"లో సైతం, ఎక్కువమంది తెలుపు నలుపు జాతులరక్తంతో సంకీర్ణమైనవారే. స్వచ్ఛమైన పోర్చుగీసులు ఉన్నతోద్యోగులు, పెద్ద పారిశ్రామిక వేత్తలు, కొద్దిమంది వాణిజ్య ఉద్యోగులు, ప్రత్యేక నైపుణ్యంకల్గిన కార్మికులు మాత్రమే.

ఇపుడు కేప్‌వెర్డీలో నివసిస్తున్న అధిక సంఖ్యాక ప్రజలు ఆఫ్రికన్లు లేదా వర్ణసంకర ప్రజలు గినీనుండి వచ్చిన ఆఫ్రికా బానిసలకు, యూరపియన్లకు వారసులు. యూరపియన్లు ఎక్కువభాగం రాజకీయ నేరస్థులు, మామూలు నేరస్థులు, వారంతా పోర్చుగల్‌నుండి ప్రవాసం పంపబడినవారు. వీరుగాక కొందరు వర్తకులూ, వ్యభిచారిణులూ కూడా వచ్చారు.

జనాభాలో తగినంత భాగం పోర్చుగీసు భాష మాట్లాడుతారు. కాని ఎక్కువమంది 'క్రియోలి' - వివిధ ఆఫ్రికా భాషల, ప్రాచీన పోర్చుగీసు భాష కలిసిన మిశ్రమభాష - మాట్లాడతారు.

ఇతర వలసలకంటె ఇక్కడ నిరక్షరాస్యత తక్కువే. జనా 100 కి 78 పాళ్ళు చదువు రానివాళ్ళే

బానిసత్వాన్ని నిషేధించక ముందు, కేప్‌వెర్డీ బానిసల విక్రయశాలగా ఉండేది ఆఫ్రికాతీరం అంతటినుండి బానిసలను ప్రోగుజేసి ఆఫ్రికాలోని తదితర భాగాలకు బ్రెజిల్, ఉత్తరఅమెరికా, పోర్చుగల్ మొదలైన చోట్లకు ఎగుమతి చేసేవారు.

బానిసత్వాన్ని రద్దుచేయడంతో, పోర్చుగీస్‌వారు తోటల పెంపకం ప్రవేశపెట్టారు. 'రాకాస్' అని దీనిని పిలిచేవారు. ఇదికూడా మరోవిధంగా బానిస విధానంతో కూడుకొని ఉన్నదే. భూమిఅంతా యూరోపియన్లు, వారి వారసులు పంచుకొనేవారు. ఆఫ్రికన్లు యజమానులైన యూరోపియన్లకు బానిసలుగా పని చేయవలసి వచ్చేది.

ముసుగు తప్పుకొన్న బానిసత్వం

ఈ విధానం ఈ నాడు ముసుగు తప్పుకొన్న బానిసవిధానానికి తోవ యిచ్చింది ఆఫ్రికాలోని పోర్చుగీసు వలసలలో "కాంట్రాక్టుకూలీ" పేరిట ఈ బానిస విధానం అమలులో వుంది దీనికి పోర్చుగీస్‌లా కూడా అనుమతించుతోంది. ఈవిధానం బానిసత్వంకన్నా అధ్వాన్నమైన దుష్ఫలితాలు కలిగియున్నదని ఆఫ్రికన్లు అంటున్నారు బానిసకు కనీసం తిండిపెట్టే వారు కాని కేప్‌వెర్డీలోని ఈ కాంట్రాక్టు కూలీలాగా ఆకలివల్ల అతడు చనిపోవలసిన అవసరం ఉండేదికాదు

1879 వరకు "పోర్చుగీస్" గినీ, కేప్‌వెర్డీ రెండూ కలిసి ఒకే పరిపాలన క్రింద ఉండేవి, వలస పరిపాలనా కేంద్రం కేప్‌వెర్డీలోని శాన్‌తియాగోలో ఉండేది. అప్పటినుండి అది ప్రత్యేక వలసగా భావించబడేది.

ఇతర వలసలలోవలెనే ఇక్కడకూడా అనేక పేర్లతో విభజనలు జరిగాయి. పోర్చుగల్‌లో ఏర్పడిన వివిన్న ప్రభుత్వాలకు చెందిన వివిన్న శాసనాలకు అనుగుణంగా అక్కడి ప్రజలు అనేక మార్పులకు లోనయ్యారు. కాని తమను పాలించడానికై చేసిన శాసనాలను తయారు చేయడంలో వారికి ఎన్నడూ ఎట్టి అధికారములేదు తమ దేశ వ్యవహారాలలో వారికి ఎట్టి అధికారములేదు పోర్చుగీస్ రాజ్య ప్రతినిధులద్వారా రాష్ట్రం" మని పిలువబడే ఆ ప్రాంతంలో, లిస్బన్ నుండి పరిపాలించుతున్నారు

కేప్‌వెర్డీలో సహజ సంపదలకు కొరత లేకపోయినప్పటికీ, పోర్చుగీస్ వలస దోపిడీ విధానంక్రింద ఆ ద్వీపకల్పం, ప్రపంచంలో అత్యంత దారిద్ర్య దౌర్భాగ్యాలతో మ్రగ్గుతోంది

ఈ వలసప్రాంతం ప్రత్యేకలక్షణం ఏమంటే అప్పుడప్పుడు కరువులు రావడం, ఒక్కొక్క దెబ్బన ఆకరువుకు వేలాది ప్రజలు మరణిస్తూ వుండేవారు అయినా సర్వశక్తులూ కల్గిన ప్రభువులు దానిని అరికట్టేందుకు ఏమీ చేసేవారు కాదు.

పోర్చుగీసు పాలకులు వాటిని "సంక్షోభాలు"గా చిత్రిస్తారు, ఇలాంటి "సంక్షోభాల"లో తాజాది, 1959 లో సంభవించింది. 10 వేల మంది మరణించారు. 1952 లో జరిగిన "సంక్షోభం" లో 15 వేల మంది మరణించారు అలాగే 1940-42 లో 30 వేల మంది మరణించారు.

1774 నుండి 1959 వరకు ఇలాంటి

బెర్టా బ్రాజాంగా

"సంక్షోభాలు" చాలా ఏర్పడ్డాయి ఒక్కొక్కసారి ఇవి ఆరేండ్లవరకూ ఉండేవి. "పోర్చుగీసు సముద్రాంతర రాష్ట్రం"లో 2,10,000 మంది చనిపోయారు అంటే ఆ ద్వీపకల్పంలోని ప్రస్తుత జనాభాకంటె ఎక్కువ మంది చనిపోయారు.

దాదాపు నిత్యమూ జరిగే ఈ మహావిపత్తులను, వలసపాలకులూ "నాగరికతనేర్పేవారూ." వాతావరణం సరిగా లేనందు వల్ల వర్షాభావంవల్ల ఏర్పడ్డాయని చెబుతున్నారు. కాని వాస్తవం అదికాదు శతాబ్దాలుగా ఈదీవులను ఆక్రమించుకొని పెత్తనం చేయడమేగాని వాతావరణ ఫలితంగా ఏర్పడే లోటుపాట్లను సరిచేయడానికి ఎలాంటి కృషిచేయలేదు. చెట్లను నిర్మించేయడం, ఇరిగేషన్, ఆహారధాన్యాలు నిల్వచేయడం వంటి పనులేవీ చేయలేదు కేప్‌వెర్డీలాంటి దీవులలోను ఇంకా ఇంతకన్నా అధ్వాన్నమైన ప్రదేశాలలో కూడా ఇతరచోట్ల తీసుకొనే జాగ్రత్తలను వాడు తీసుకోలేదు.

ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం, చేపలు పట్టడం, పశువుల పెంపకం. కాని జనాభాలో 100 కి 80 మంది వృత్తి ముఖ్యంగా శాన్‌తియాగో, శాన్‌అంటావో, శాన్ నికోలావ్, ఫోగోలలో ప్రజల వృత్తి వ్యవసాయం.

శాశ్వతంగా వెనుకబడ్డ పరిస్థితి

అనప్పటికీ, భూమిలో 12½ శాతం కంటె ఎక్కువ వ్యవసాయం క్రిందకు రాలేదు.

పరిమితంగా సాగుకు వచ్చిన ఈ భూమిలో సైతం ఉత్పత్తి పెరిగి అభివృద్ధి అవడానికి బదులుగా, తగ్గిపోతున్నది. తాతలనాటి బూజు పట్టిన ఉత్పత్తి పద్ధతులే అవలంబించుచు వస్తున్నందున, భూమిసారం తగ్గినప్పటికీ దానిని అభివృద్ధి చేయడానికి ఏమీ చేయనందునా, ఉత్పత్తి తగినంతగా పడిపోయింది.

ఇతరత్రా పోర్చుగీసు పారిశ్రామికవేత్తలకు షేర్‌హోల్డర్లకు నష్టం రాకుండా సంరక్షించాలనే శాస్త్రయంతో ఈ దీవులలో చెరుకు ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వడం లేదు.

చేపల పరిశ్రమ విషయంలోను, శాన్ అంటావో, బావా దీవులలోని ఔషధ విలువ గలిగిన జలాలను (మినరల్ వాటర్స్) పరిశోధన విషయంలో కూడా ఇలాగ జరుగుతోంది. పోర్చుగల్‌లోని చేపల పరిశ్రమ, ఔషధ విలువగలిగిన జలాల పరిశోధనలతో పోటీ వస్తుందనే భయంతో పీటికి ప్రోత్సాహం ఇవ్వడంలేదు

లిస్బన్ రేవునుండి ఓడల రవాణా వ్యాపారం మరల్చకుండా వుండాలనే ఉద్దేశంతో శాన్‌విసెంట్ రేవునుఅభివృద్ధి పరచలేదు, ఈ దీవుల ప్రకృతిదృశ్యాల సౌందర్యాన్ని ఉపయోగించుకొని, విదేశ యాత్రికులను ఆకర్షించవచ్చు కాని, ఈ విషయంలో కూడా పోర్చుగల్‌తో పోటీ వస్తుందని వీటిని అభివృద్ధి పరచలేదు.

కేప్‌వెర్డీ ప్రజలకు బయట ప్రపంచంతో సన్నిహిత సంబంధం ఉండటం సాలజార్‌కు ఇష్టంలేదు. "పోర్చుగల్ సముద్రాంతర రాష్ట్రం" అనిపిలువబడే కేప్‌వెర్డీలోని పరిస్థితుల గురించి జరిగే ఘటనలపై గురిం పీ, అంతర్జాతీయ ప్రజాభిప్రాయం అంటూ అతడు చేసే మిథ్యా ప్రచారానికి అవకాశం లేకుండా పోతుందని అతని భయం

ఇతర వలసల వలెనే కేప్‌వెర్డీ కూడా ముడి పదార్థాలను ఉత్పత్తిచేసి ఎగుమతిచేసే ప్రాంతం మాత్రమే.

విదేశ వ్యాపారం కూడా పోర్చుగీస్ పారిశ్రామికవేత్తల గుత్తాధికారం క్రిందనేవుంది, ఉత్పత్తి వస్తువులకు ప్రభుత్వం తమకు అనుకూలమైన ధరలు నిర్ణయిస్తుంది.

పోర్చుగీసు పారిశ్రామిక వేత్తల వస్తువుల దిగుమతికి అవకాశం ఉండే విధంగా విచక్షతో కూడిన సుంకాల పద్ధతిని ప్రభుత్వం అవలంబించు తోంది.

"బ్యాంకో నేషనల్ అల్ట్రా మారినో" (నేషనల్ ఓవర్సీస్ బ్యాంక్) ద్రవ్యాన్ని చెల్లించే అధికారమేగాక, బ్యాంకింగ్ వ్యాపారంలోకూడా గుత్తాధికారం కల్గియుంది.

వాణిజ్య సంస్థలన్నీ, ఆ ప్రాముఖ్యమైనవీ, ఏదో క్వాచిత్‌గా ఉండే పరిశ్రమలు కూడా ప్రత్యేకంగా పోర్చుగీస్ వారివే. కేప్‌వెర్డీ ప్రజల క్షేమైనా భూమిగాని, పట్టణాల్లో అస్తిగాని ఉంటే ఆదికాస్తా ఉభయులకూ చెందాల్సిందే అంటే అది సాధారణంగా బాంక్‌కో, పోస్టల్ సేవింగ్‌బాంక్‌కో తాకట్టు పెట్టబడి ఉంటుంది.

ఆ విధంగా ఈ ద్వీపసముదాయం సంపదంతా పోర్చుగీస్ వారికే చెందుతూంది.

అనలే నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యాలతో హతాశులైన ప్రజలను పోర్చుగీసు అధికారులు అమానుషత్వానికి, అవమానాలకు గురిచేస్తున్నారు, దీనితో వేలాది ప్రజలు ఈ దీవుల నుండి పారిపోతున్నారు.

స్వాతంత్ర్య పోరాటం

రహస్యంగా ఇలా పారిపోవడం, చివరకు తండాలు తండాలుగా దేశాన్ని విడిచిపెట్టిపోవడంగా మారిపోయింది, సెనిగల్‌లోని డాకర్ పట్టణం ఒక్క దానిలోనే, 30 వేల కేప్‌వెర్డీ ప్రజలున్నారు, ప్రక్కనఉండే మిత్ర ఆఫ్రికా రాజ్యాలైన సెనిగల్, గినీ రిపబ్లిక్‌లు లోనేగాక, బ్రెజిల్, అర్జెంటైనా, అమెరికాలో సైతం తమంతకు తాము ప్రవాసం పోయిన వారు కన్పించుతూ ఉంటారు అసలు కేప్‌వెర్డీలోకంటే, అమెరికాలోనే నేడు కేప్‌వెర్డీయన్లు వారి వారసులు ఎక్కువ ఉన్నారని, కేప్‌వెర్డీ జాతీయ వాదులనుండి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

కేప్‌వెర్డీ ప్రజల ఈ దురవస్థకంతకూ కారణం, వర్షాభావం మొదలైన ప్రకృతి వీపత్తులవల్లనేనని పోర్చుగీసు వలస అధికారులు "నాగరికతా బోధకులు" చెబుతూ ఉంటారు. దీనికితోడుగా సాలజార్ గూఢచారులకాలు "పైడ్" అనుమానించినవారినల్లా హింసించుతూ వుంటుంది అరెస్టులు, చిత్రహింసలు, హత్యలు, కోర్టుమార్షల్స్‌తో ఈదీవులను బీభత్సం చేస్తూవుంది.

ఆఫ్రికాలో అధునాతన కాలంలో వచ్చిన మార్పుల ఫలితంగా కేప్‌వెర్డీ ప్రజలలో నూతన చైతన్యం వచ్చింది. తమ అమానుష దురవస్థకు కారణం ప్రకృతి వైపరీత్యాలు కావనీ, పోర్చుగీసు వలసాధి పతులు తమ సంపదను దోచుకోవడంవల్లనే అని తెలుసుకొన్నారు ఇక ఆ దోపిడిని నాశనం చేయాలని నిశ్చయులయ్యారు కేప్‌వెర్డీలో అపారమైన వనరులున్నాయనీ, వాటిని అభివృద్ధి చేస్తే దారిద్ర్యం, పస్తులూ లేని నూతన జీవితాన్ని పెంపొందింప వచ్చుననీ వారికి తెలుసు

స్వాతంత్ర్యానికై కేప్‌వెర్డీ ప్రజలు సాగించే పోరాటానికి, కేప్‌వెర్డీ సమాజంలోని అన్ని రకాలవారు సహకారం తెలియ చేస్తున్నారు. అసంఖ్యాకమైన రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు, మేధావులు ఈ దీవులలోను వెలుపల కూడా స్వాతంత్ర్య పోరాటానికి సహకారం తెలియచేస్తున్నారు. ఈ జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించుతున్న మేధావులు ప్రముఖ పాత్ర వహించుతున్నారు.

పోర్చుగీస్ ఇతర వలసలలో వలెనే ఇక్కడకూడా స్వాతంత్ర్య పోరాటం రహస్యంగానే ఉంటుంది గినీ కేప్‌వెర్డీల స్వాతంత్ర్యానికై పోరాడే ఆఫ్రికాపార్టీ (పి. ఎ. ఐ. జి. సి.) నాయకత్వాన ఈ పోరాటం కొనసాగుతుంది, ఇదేపార్టీ, ఇదే పార్టీనాయకుల ఆధ్వర్యాన గినిలోకూడ స్వాతంత్ర్య పోరాటం కొనసాగుతూవుంది.

గినీ, కేప్‌వెర్డీ ప్రజల పోరాటం రెండు సోదర ఆఫ్రికాదేశాల ఐక్య పోరాటం ఈ రెండు దేశాల పూర్వీకులూ ఒకరే తమ ఉభయ దేశాలను పీడించే ఉమ్మడి దోపిడీదారునికి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో ఒకే రకమైన ప్రయోజనాలు ఈ రెండు దేశాలకూ ఉన్నాయి.

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ కు మరికొన్ని రైలు మార్గాలు

రైల్వే బడ్జెట్ పై రాజ్యసభలో మాట్లాడుతూ శ్రీ పి. కె. కుమారన్ డిమాండు

రైల్వే బడ్జెట్ మీద శ్రీ పి. కె. కుమారన్ ఇటీవల రాజ్యసభలో మాట్లాడుతూ, మన రైల్వేలు చాలా సంతృప్తికరంగా వున్నట్లు రైల్వే మంత్రి అంటున్నారుగానీ, ఇటు రైల్వే ఉద్యోగులకుగానీ, అటు మూడవ తరగతి ప్రయాణీకులకుగానీ బాధలు తీరలేదని అన్నారు. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా రైల్వే ఉద్యోగుల జీతాలు పెంచాలనీ, మూడవ తరగతి ప్రయాణీకుల కొరకు లోకల్ రైళ్ళ వేగం పెంచడం వంటి అనేక చర్యలు తీసుకోవాలని శ్రీ కుమారన్ డిమాండు చేసినారు ఆంధ్రప్రజలు చాలాకాలంగా కొత్త రైలుమార్గాల కొరకు ఆందోళన చేస్తున్నారనీ, ఆంధ్రుల కోర్కెలు తీర్చాలనీ శ్రీ కుమారన్ అన్నారు. ఆయన ఉపన్యాసంలోని ముఖ్యభాగాలు యివి.

గత సంవత్సరం మన రైల్వేలు సాధించిన దాన్నిగురించి గౌరవనీయులైన రైల్వే మంత్రి సంతృప్తికరమైన చిత్రాన్ని మన ముందు ఉంచినారు, గత 12 ఏండ్లలోను మన దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి 105 శాతం పెరిగింది. అదేకాలంలో సరుకుల రవాణా 128 శాతం పెరిగింది. అంటే వచ్చిన సరుకు నంతటికీ రవాణా చేయడంలో మన రైల్వేలు కృతకృత్యమైనాయని, అన్ని వర్గాలనూ, ఏగుమతిదార్లనూ దేశీయ వ్యాపారస్థులనూ, తృప్తి పెట్టడంలో మన రైల్వేలు కృతకృత్యమైనాయని అర్థం, అదే విధంగా ప్రయాణీకుల రవాణా 88 శాతం పెరిగింది. ప్రయాణీకులరవాణా తలసరి కిలోమీటర్లు 36 శాతం పెరిగినాయి, అనగా స్వల్ప దూరపు ప్రయాణీకుల సంఖ్య పెరిగిందని అర్థం, పట్టణవాసుల ప్రయాణం అదుపులో పెట్టలేనంతగా పెరిగిందని మంత్రిగారు అన్నారు. మన రైల్వేలైన్ల పరిమాణాన్ని వాగన్ల పరిమాణాన్ని వినియోగించుకోవడంలో చాలా మంచి అభివృద్ధి కనపడుతున్నది, రైల్వేబోర్డు, గణాంకశాఖ నాళ్ళ బ్రాడ్ గేజ్ మీద మన రైల్వేలు సాధించిన దాన్ని ప్రపంచంలోని యితర రైల్వేలతో పోల్చి చూపించినారు. అందులో మన రైల్వేలు అగ్రస్థానంలో వున్నందుకు మనమందరమూ గర్వించవచ్చు. ఆ పట్టీలో జపాన్ రైల్వేలు లేనిమాట నిజమే. జపాన్ రైల్వేలు అంతకు మునుపాళ్ళకు అత్యమైనాయో లేదో నాకు తెలియదు. అయితే ఈ అంకెలవల్ల మన రైల్వేలు అన్ని సమస్యలనూ పరిష్కరించినట్లు రుజువుకాదు ఎందుకంటే దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి తగ్గింది వ్యవసాయిక ఉత్పత్తికూడా తగ్గింది అందువల్ల రైల్వేలమీద గిరాకీకూడా కొంతవరకు తగ్గింది. భవిష్యత్తుకు ప్రణాళికలువేసుకునేటప్పుడు ఈ అంశాన్నికూడా లెక్కలోకి తీసుకోవాలి. అంత మాత్రంచేత మనం సాధించిందేమీలేదనీ, మనం సాధించిందంతా తృణప్రాయమనీ అర్థంకాదు ఈ కృషిలో మన రైల్వే కార్మికులు ఎనలేని పనిని సక్రమంగా నిర్వహించినారు ఉదాహరణకు గోల్డెన్ రాక్ వర్కుషాపులో నాలుగేండ్లలో 500 వాగనులు నిర్మాణంచేయాలని వేసుకున్న కార్యక్రమం రెండేండ్లలోనే పూర్తిచేయబడింది ఇంకా అనేకచోట్లనుండి యిటువంటి ఉదాహరణలు యివ్వవచ్చు, అనగా రైల్వే సిబ్బంది గరిష్ఠ స్థాయిలో ప్రభుత్వంతో సహకరిస్తున్నదని అర్థమౌతుంది రైల్వేల ఆర్థిక ఫలితాలలో కూడా మంచి అభివృద్ధి ఉంది. అంతా కలిసి మొత్తంమీద సంతృప్తికరంగా వుందని అనుకుంటాను

కానీ సంతృప్తి లభించని వర్గాలు రెండు వున్నాయి. రైల్వే ఉద్యోగుల వర్గమూ, మూడవ తరగతి ప్రయాణీకుల వర్గమూ 1949లో మొదటి వేతన నిర్ణాయకసంఘం రైల్వే ఉద్యోగుల వేతనాలు హెచ్చించాలని సిఫారసు చేసింది. అనాటికి జీవనవ్యయ సూచిక 1939 ప్రాతిపదిక సంవత్సరంగా 260 పాయింట్లు వుండింది. జీవనవ్యయ సూచిక 160కి దిగుతుందని వేతన నిర్ణాయక సంఘం ఊహించింది. కనుక వాళ్ల ప్రాతిపదిక వేతనం రు 30 లు వుండాలని. పాత ప్రాతిపదిక వేతనం రు 15 లు. జీవనవ్యయంలోని 160కి పైనున్నప్రతి 20 పాయింట్లకూ రు 5లు అని సిఫారస్ చేసినారు కనుక 160 పాయింట్లకు 15+15=30 రూపాయల ప్రాతిపదిక జీతమూ తక్కిన 100 పాయింట్లకు రు 25 లు కరువు భత్యం సిఫారసు చేసినారు, ఈ విధంగా 4 వ తరగతి ఉద్యోగికి రు 30 ల జీతమూ, రు 25 ల కరువు భత్యమూ సిఫారసుచేసినారు. 260 పాయింట్లకుపైన ప్రతి 20 పాయింట్లకూ రు 5 ల వంతున అనగా పాయింటుకు పావలా వంతున వాళ్ళు సిఫారసు చేసినారు. ఈనాడు వున్న జీవన వ్యయసూచిక, 1949 ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకుంటే, 138.5 వుంది, 1939 ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకుంటే 493 ఔతుంది ఈ లెక్క ప్రకారం ఈనాడు రైల్వే ఉద్యోగికి రు 113-25 జీతం రావాలి, కానీ, తాజాగా ఇచ్చిన మొత్తం 2 రూపాయలతో కలిసి, రు 87 మాత్రం వస్తున్నది అనగా అతనికి రావలసిన దానికంటె రు 26-25 తక్కువ వస్తున్నది. అనగా, 1947 జీతాలతో పోలిస్తే, అతని జీతం 23 శాతం తగ్గిపోయింది. ఈ విషయాన్ని పరిశీలించాలని నేను కోరుతున్నాను. ఎన్ని చెప్పినా, రైల్వేఉద్యోగికి జీతం యెన్ని రూపాయలు వస్తున్నదనేదిగాదు అతనికి కావలసింది. ఆ రూపాయలకు యెన్నివస్తువులు వస్తాయి, అతని కుటుంబపోషణకు యెంతవరకు సరిపోతుంది అనేదే అతనికి కావలసింది. కనుక, ధరలను అదుపులో పెట్టడానికి మన ప్రభుత్వం విఫలమైంది గనుక, మొదటి వేతన నిర్ణాయక సంఘం సిఫారస్ చేసినట్లు, జీవన వ్యయ సూచికకు అనుగుణంగా కరువు భత్యం పెంచడం ప్రభుత్వవిధి. ఇది మొదటి వేతన నిర్ణాయక సంఘ సిఫారసుల ప్రకారం ఇరగాలిగానీ రెండవ వేతన నిర్ణాయక సంఘ సిఫారసుల ప్రకారంకాదు. రెండవ సంఘ సిఫారసులను రైల్వే ఉద్యోగులు తిరస్కరించారు.

బాధితులలో రెండవపక్షం మూడవ తరగతి ప్రయాణీకులు రైళ్లలో రద్దీ బ్రాడ్ గేజిలో 3 శాతమూ, మీటర్ గేజిలో 30 శాతమూ తగ్గిందని రైల్వే మంత్రి అన్నారు ఇది నాకేమి అర్థం కాలేదు. రద్దీ తగ్గినట్లు కంటికెక్కడా కనపడలేదు ప్రయాణీకుల ద్వారా రైల్వేలకువచ్చే ఆదాయాన్నిచూస్తే అందులో గరిష్ఠ మొత్తం మూడవ తరగతి ప్రయాణీకులు యిచ్చిందే కానీ అతని గతియేమిటి? టిక్కెట్టు కొన్న తర్వాత, ప్రాణాపాయకరంగా ఫుట్ బోర్డు మీద ప్రేలాడాలి లోపలికిపోవడం దుస్సాధ్యం. రిజర్వేషన్లు వగైరా వున్నాయి. కాని యీ సౌకర్యాన్ని వినియోగించుకోగలవాళ్ళు చాలా కొద్దిమంది. దొంగ రిజర్వేషన్లు కూడా సాగుతున్నాయి దీన్ని గురించి రైల్వేమంత్రి ఒక బిల్లుప్రవేశ పెట్టబోతున్నారు. బిల్లువల్లసమస్య పరిష్కరింపబడుతుందో లేదో నాకు తెలియదు ఇది సర్వ సాధారణమైన అలవాటైపోయింది. ముఖ్యంగా బొంబాయి, మద్రాసు, ఢిల్లీవంటి కేంద్రాలలో ఈ ఎదుగా మూడవ తరగతి రిజర్వేషన్ చాలా వ్యయంతో కూడిన వ్యవహారమైపోయింది అన్నియూ అప్పప్రకారం జరిగినప్పటికీ జరుగుతూ టాయిలెట్ కానీ, బ్లాక్ మార్కెట్ డబ్బు చెల్లిస్తే తప్ప రైల్లో సీటు దొరకదు.

మూడవ తరగతి ప్రయాణీకుని స్థితిని బాగుపరచడానికి టికెట్ ఇన్ స్పెక్టర్లను పెంచాలనీ, పెట్టె కొకడు గాకపోయినా, రెండు పెట్టెల కొకరైనా టికెట్ ఇన్ స్పెక్టర్ వుండాలనీ సూచన చేస్తున్నాను. టికెట్ ఇన్ స్పెక్టర్ల సంఖ్యను హెచ్చించి, వాళ్ళమీద కఠినమైన కట్టు పెడితే టికెట్టులేని ప్రయాణీకుల సమస్య పరిష్కారమౌతుందిగానీ, యిప్పుడున్న సెంట్రల్ స్క్వాడ్లూ, డివిజనల్ స్క్వాడ్లూ, హెడ్ క్వార్టర్సు స్క్వాడ్లూ, వీళ్ళవల్ల సమస్య పరిష్కారం కాదు.

దూరాభారపు ప్రయాణీకుల సౌకర్యం కొరకు గ్రాండుట్రంక్ ఎక్స్ ప్రెస్, కలకత్తా మెయిల్ వంటి దూరాభారపు రైళ్ళలో స్వల్ప దూరపు ప్రయాణీకులు యెక్కకుండా కొన్ని నిబంధనలు విధించాలని సూచిస్తున్నాను, పాసింజర్ రైళ్ళు యిప్పుడు మామూలుగా 6, 7 గంటలు లేటుగా వస్తున్నాయి. వీటి వేగం హెచ్చిస్తే, స్వల్ప దూరపు ప్రయాణీకులు దూరాభారపు రైళ్ళలో యెక్కవలసిన అవసరం ఉండదు

మరొక విషయం చెప్పవలసి వుంది. నాగపూర్ - కలకత్తాల మధ్య ఉన్న ప్రదేశం పారిశ్రామికంగా సత్వరాభివృద్ధి చెందుతూంది. ఆ ప్రాంతపు కార్మికుల కొరకు నాగపూర్ - కలకత్తాల మధ్య ఒక ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభించాలనీ, ఆల్లేఢిల్లీనుంచి బినా, కట్నీ, బిలాస్ పూర్ రాయపూర్ లద్వారా విశాఖపట్నానికి ఒక ఎక్స్ ప్రెస్ రైలు వేయాలనీ సూచిస్తున్నాను. బొంబాయి - మద్రాసు జనతాను ప్రతిరోజూ నడపాలనీ, అది వారాని కొకసారి కొచ్చిన్ దాకా పోవాలనీ కోరుతున్నాను బొంబాయినుండి కేరళకు పోయే ప్రయాణీకుల సౌకర్యంకొరకు యిది అవసరం.

ఇంకొక సూచన కూడా నేను చేయదలచుకున్నాను. విజయవాడనుండి ద్రోణాచలంపోయే రైలు యిప్పుడు విజయవాడలో సాయంత్రం 8 గంటలకు బయలుదేరి తెల్లవారుజామున 4 గంటలకు ద్రోణాచలం చేరుతున్నది. దీన్ని వేగంగా పోయే ఎక్స్ ప్రెస్ రైలుగా సులభంగా మార్చవచ్చు గ్రాండుట్రంక్ ఎక్స్ ప్రెస్ రైలూ కలకత్తా మెయిలూ వచ్చిన తరువాత ఈ రైలు విజయవాడలో బయలుదేరి, పాత కర్నూల్ ఎక్స్ ప్రెస్ మాదిరి వేగంగాపోతే, గుంతకల్లులో యితర రైళ్ళను అందుకోడానికి సకాలంలో చేరగలదు.

దుబారాను గురించి కూడా చెప్పవలసి వుంది. కార్మిక సహకార సంఘాల స్థాపనను ప్రోత్సహించి, కంట్రాక్టర్లకిచ్చే పనులు సహకార సంఘాలకిస్తే దుబారావుండదు.

ఇక ప్రమాదాల గురించి ప్రమాదాలలో 70.5 శాతం రైల్వే ఉద్యోగుల లోపంవల్లనే జరుగుతున్నట్లు రిపోర్టులో వెల్లడించినారు. కానీ దీనిని నేను ఒప్పుకోలేను. అనేక డివిజన్లలో సిబ్బందితో ఓవర్ టైం పని చేయిస్తున్నారు మొత్తం జీతాల బిల్లులో 25 శాతం ఓవర్ టైం ఎలౌన్సులైనా యిచ్చే అలవెన్సులే. దీన్నిబట్టి ఓవర్ టైం యెంత విస్తృతంగా వున్నదీ అర్థమౌతున్నది. 4-12-63 నాడు 18184 నంబరు యింజను బిలాస్ పూర్-డ్రుగ్ సెక్షన్ లోని భిలాయి స్టేషన్ లో ఒక గూడ్సు రైలును ఢీ కొట్టింది ఒక లక్ష రూపాయలదాకా రైల్వేలకు నష్టం వచ్చింది ఆ యింజన్ డ్రైవర్ డి. ఎస్ నారాయణ, అంతకుముందునెల అంతా కొనా మొదలు ఓవర్ టైం పనిచేస్తూనే వుండినాడు. అంతకు ముందు 30 రోజులలో అతను 380 గంటలు పనిచేసినట్లు రికార్డుల్లో తేలుతుంది. ఓ[illegible] టైంకు డబ్బు వస్తుందిగనుక అతను పనిచేయడానికి సిద్ధపడతాడు కానీ నరాలు అలసిపోయి వుంటాయి అలసిపోయిన బాధ్యతతో పనిచేయిస్తే యిటువంటి ప్రమాదాలు సంభవిస్తాయి కనుక యెవరితోనూ ఓవర్ టైంచేయించకుండా, ఇంకా యెక్కువ సిబ్బందిని నియమించుకోవాలి. అదే డివిజన్ లో మరొక ఉదాహరణ యిస్తాను 13-2-63 నాడు బొరివండ్ స్టేషన్ లో ఒక గూడ్సురైలూ, పాసింజర్ రైలూ ఢీకొన్నాయి. ఆ స్టేషన్ లో ఆరుగురు అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లు పనిచేయవలసి వుండగా ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారు.

ఆ ప్రమాదానికి కారకుడైన అసిస్టెంట్ స్టేషన్ మాస్టరు 12వ తేదీనాడు నిర్విరామంగా 24 గంటలు పనిచేసి అర్ధరాత్రప్పుడు యింటికిపోయినాడు. కాని తెల్లవారుతూనే మళ్ళీ డ్యూటీలోకి రమ్మన్నారు అతను తీవ్రంగా అలసిపోయి వున్నందువల్లనే అంత తీవ్రమైన ప్రమాదం జరిగింది. కనుక అలసిపోయినవాండ్లతో పని చేయించకుండా మానుకుంటే ప్రమాదాలు వుండవు.

సంగ్రహమైన జోన్లు యేర్పాటుచేస్తే రైల్వేల పనిలో అభివృద్ధి వుంటుంది యిప్పుడు మొత్తం 24000 మైళ్ళకు 4 జోన్లు వున్నాయి. వీటిని 6 జోన్లు చెయ్యాలి సికిందరాబాదు కేంద్రంగా ఒకజోను యేర్పాటు చేస్తే ఆ ప్రాంతపు జనుల కోరిక కూడా నెరవేరుతుంది. 6 జోన్లు అయితే, ఒక్కొక్క జోనుకు 3500 మొదలు 4000 మైళ్ళవరకు వుంటాయి, యిటువంటి సంగ్రహమైన విభజించిన జోనులుగా వుంటే వీటి నిర్వహణ సులభంగా వుంటుంది.

రేణిగుంటనుండి తిరుపతికి 6 మైళ్ళదూరం, అది మీటర్ గేజ్ అయినందువల్ల తిరుపతి యాత్రికులందరూ రేణిగుంటలోదిగి రైలుమారవలసి వుంది, ఆ అవసరమైన్నా మిక్సెడ్ గేజ్ చేస్తే బ్రాడ్ గేజి రైళ్ళు తిరుపతిదాకా పోవచ్చు, చాలా రోజులనుండి యీ కోరికను ప్రజలు కోరుతున్నారు.

ఒంగోలునుండి హైదరాబాదుకు రైల్వేలైను వేయాలనేది కూడా చాలా రోజులనుండి వున్న కోరికే. కనీసం దీన్ని సర్వే జరపాలనీ చేయించాలని రైల్వేమంత్రిని కోరుతున్నాను, ఒంగోలు నుండి యీ లైను నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాదు పోతుంది.

ఈ లైనుకు నాగార్జునసాగర్ నుండి కాజీపేటకు కనెక్షన్ ఇస్తే విజయవాడ జంక్షన్ లో రద్దీ చాలా తగ్గుతుంది. విశాఖపట్నం నుండి కొత్తగూడెంకు రైలుమార్గం కావాలని ఆంధ్రులు చాలా రోజులనుండి కోరుతున్నారు. నంద్యాలనుండి మైసూరువరకు కొత్తపేటకి, నెల్లూరు నుండి మైసూరుకి, హైదరాబాదు నుండి పాకాలకు, రైల్వేలైన్లు వేయాలని కూడా ఆంధ్రప్రజలూ, ఆంధ్రప్రభుత్వమూ కోరుతున్నారు.

ఉద్యోగాలు యివ్వడంలో పక్షపాతం వున్నట్లు నాకు జాబులు వచ్చినాయి ఇందుకు సంబంధించిన నిబంధనలను ఖచ్చితంగా అనుసరించి రైల్వేపరిపాలన పట్ల ఉద్యోగులకు విశ్వాసం కలిగేటట్లు చేయాలని కోరుతున్నాను.

149 వ రూలు అక్రమమని ఈ మధ్య సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ రూలుకింద 1949 నుండి అనేకమంది కార్మికులు ఉద్యోగాలనుండి తొలగించబడినారు. ఆ రూలు అక్రమమని యిప్పుడు నిర్ణయమైంది గనుక వాళ్ళందరినీ తిరిగి ఉద్యోగాలలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాను.

దక్షిణరైల్వేలో యిప్పుడు రెండు కార్మిక ఫెడరేషన్లు వున్నాయి. ఐకమత్యాన్ని గురించి యెప్పుడూ మాట్లాడే రైల్వే మంత్రిగారు ఈ రెంటినీ యెందుకు కలపగూడదు? శ్రీ వి వి గిరి చెప్పిన సూత్రం ప్రకారం ఈ రెంటినీ కలపవచ్చు, కార్మికులలో ఐక్యత వుంటే కార్మికులకూ పరిపాలనకూ మధ్య సహకారం వుండగలదు. ఈ సహకారంవుంటే తప్ప మన రైల్వేలు అభివృద్ధికావు.

బీడీ ఆకులు బిలాస్ పూర్ లోని కోటార్లియా కిరోడిమాల్ నగర్, బిల్హాపూర్, ఝర్సుగూడ, పక్రి, రాయ్ పూర్, మొదలైన స్టేషన్లనుండి మంగుళూరికి, క్విలన్ కూ, తిరునల్వేలికి ఎగుమతి ఔతున్నాయి యిప్పుడు వాగన్ల లోడింగు మీద నిర్బంధం వచ్చింది గనుక అవి చిన్న పార్సిల్సుగా మంగుళూరికి ఎగుమతిఔతున్నాయి ఈ పనిలో రైల్వే ఉద్యోగులు లంచాలు తీసుకొని వ్యాపారస్థులతో సహకరిస్తున్నట్లు నాకు వార్తలు వచ్చినాయి ఈ బీడీ ఆకులు మంగుళూరునుండి దొంగగా పాకిస్తానుకు ఎగుమతి ఔతున్నాయట దీన్ని గురించి రైల్వే బోర్డు విచారణ జేస్తున్నదని ఆశిస్తున్నాను.

వృద్ధాప్య లక్షణాలకు విరుగుడు

వైద్య శాస్త్రజ్ఞులు వృద్ధాప్య లక్షణాల నివారణకు అనువైన విటమిను కనుగొన్నారు. విటమిను బి 6 వున్న పైరిథియోక్సిన్ ను పరీక్షించగా, ఆరు వారాల చికిత్స అనంతరం 72 సంవత్సరాల వయస్సువారి మానసిక శక్తులను పెంచగల శక్తి దానికికలదని తెలియవచ్చింది తల మీద గాయాలు తగిలినవారికి కూడా నాలుగు రోజుల చికిత్స అనంతరం బాధ తగ్గింది. రెండువారాల అనంతరం మామూలుగా పనులు చేసుకోగలిగారు

వృద్ధాప్యంలో కూడా శారీరకంగాను, మానసికంగాను పటిష్టంగా వుండాలని మానవులందరూ సహజంగా వాంఛిస్తారు. వీరి వాంఛ తీర్చడంలో విటమినులు తోడ్పడ గలవని ధృవపడింది. మానసికమైన స్తబ్ధత, స్థిర సంకల్పలోపం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటివి మెదడుకు సంబంధించిన వ్యాధులవల్లను, తలమీదగాయాలు తగిలినందున సంభవిస్తాయి తలనొప్పులు, నిద్రపట్టకపోవడం, మేధాశక్తి కోల్పోవడం అనేవి వృద్ధాప్య లక్షణాలు. ఈ వ్యాధులన్నింటి నివారణకు విటమిను బి. 6 నుండి తీసిన ఒక పదార్థం వినియోగపడగలదని పశ్చిమ జర్మనీ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఈ పదార్థం పేరు పైరిథియోక్సిన్, శాశ్వతమైన ఫలితాలు రావాలంటే, ఈ పదార్థం చాలాకాలం తీసుకోవడం అవసరం.

విటమిను బి. 6 వల్ల మెదడుకు రకరకాల శక్తులు సమకూరగలవని చిరకాలంగా శాస్త్రజ్ఞులకు తెలుసు. అయితే దీని నుంచి తీసిన పైరిథియోక్సిన్ వల్ల మెదడులోని కణాలకు అవసరమైన గ్లూకోజ్, సోడియం సప్లయి కాగలదని ఇప్పుడు కొత్తగా కనుగొన్నారు మెదడుకు అవసరమైన జీవకణాలన్నీ రక్త ప్రవాహంద్వారా సప్లయికాగలవు, ఈ కణాలను స్వీకరించే పొర ఒకటి మెదడులో వుంది. మందుల ద్వారా ఈ పొరను పనిచేయించవచ్చు మూసివేయవచ్చు. పైరిథియోక్సిన్ ద్వారా ఈ పొరగుండా గ్లూకోజ్, సోడియం మాత్రమే మెదడు కణాలకు చేరేటట్లు చేయవచ్చు, ఆ విధంగా మెదడుకు జీవశక్తిని పునరుజ్జీవింప చెయవచ్చునని డాక్టర్లు ఇప్పుడు కనుగొన్నారు.

ముందుగా జంతువులమీద ఈ మందువాడి చూశారు. రేడియో కిరణాలద్వారా శరీరంలోని వివిధ భాగాలకు ఏ పదార్థాలు ఎలా చేరేదీ సవాజ్ఞఫోరశక్తి, మందువాడకం తర్వాత వచ్చే మార్పునకు వ్యత్యాసం తెలుసుకున్నారు అయితే ఈ పరిశోధనలు ఇంకా పూర్తి కాలేదు. మెదడులో లోపంవల్ల అల్పమైన పిల్లలకు ఈ మందును వాడి ఫలితాలు తెలుసుకొనే ప్రయత్నాలు ఇప్పుడు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన తొలి ఫలితాలు ప్రోత్సాహకరంగా వున్నాయి. (యు పి. ఎస్)

విజ్ఞాన ప్రపంచం

మిణుగురు పురుగుల రహస్యం

మన దేశంలో మిణుగురు పురుగులను చూడనివారుండరు నిశీథ సమయాలలో కవికి, పాంథునికి. ఆశ్చర్య సంభ్రమాలు కల్పించే ఆ చల్లని కాంతి దాతలని చూసి ఆనందించనివారుండరు. 'అర్ధాంత జ్వలతి జ్యోతి రహస్యం' అన్న మహోన్నత సత్యాన్ని ఆర్యమునులకు స్ఫురింప చేసినదీ నిరాడంబర జీవమేననిపిస్తుంది. మంటలేని వెలుగు, చల్లనికాంతి. వీటికోసం ఆధునిక శాస్త్రజ్ఞులు చాలాకాలంగా పరిశోధనలు జరుపుతున్నారు. జంతు శాస్త్రజ్ఞులు, జీవరసాయన శాస్త్రజ్ఞులు చివరికి సమస్య చాలవరకు పరిష్కరించారు. మిణుగురు పురుగులవంటి కాంతినిచ్చే పురుగులు 'లూసీఫెరిన్' అనే ఒక పదార్థాన్ని ఉత్పత్తి చేస్తాయని వీరు కనిపెట్టారు, కృత్రిమ పద్ధతులలో అమెరికన్ శాస్త్రజ్ఞులు దీనిని తయారు చేశారుకూడా. అయినా జీవశాస్త్ర దృష్ట్యా దాని ప్రయోజనమేమిటో మాత్రం యింకా అగమ్యగోచరంగా ఉంది.

ఈరకం పురుగులలో కొన్ని ఆడపురుగుల నాకర్షించడానికి, కొన్ని తిండి సంపాదించుకోడానికి, మరికొన్ని శత్రువులబారినుండి తప్పించుకోడానికి యీకాంతిని ఉపయోగిస్తాయి.

పశ్చిమ జర్మనీలోని టరన్ ఎక్ విశ్వవిద్యాలయంలో జంతు శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఫ్రెడరిక్ స్కాలర్, మిణుగురుపురుగులగురించి చాలా పరిశోధనలు జరిపి, అనేక చిత్రమైన విషయాలు కనిపెట్టాడు. మధ్యయూరప్ లో ఉండే మిణుగురు పురుగుకాంతి మిణుకు, మిణుకు మనడంకాక నిర్విరామంగా ఉంటుంది, అమెరికాలోనూ, మనదేశంలోనూ, యితర ఉష్ణదేశాలలోనూ లభించే పురుగులు, మధ్య మధ్య మాత్రమే కాంతి ప్రసారం చేస్తాయి, నల్లని రంగుగల మిణుగురు పురుగులలో మొగవి ప్రతి 5.7 సెకండ్లకి ఒకసారి కాంతిని ప్రసారం చేస్తాయి, అది సెకండులో నూరింట అరవవంతుసేపు ఉంటుంది. వీటిలో ఆడవి, ఏ గడ్డిలోనో వాలి, సమాధానంగా అదేపద్ధతిలో మొగవి కాంతిప్రసారం చేసిన తర్వాత రెండు సెకండ్లకి కాంతి వెదజల్లుతాయి అన్నిటికన్నా అతి సుందరంగా, నేత్రానందంగా కాంతి ప్రసారం చేసేవి ఆగ్నేయాసియాలో ఉండే మిణుగురు పురుగులు, ఇవి ప్రతి సాయంత్రం ఏవో కొన్ని తోటలలోనో నదీతీరానో చేరి, అన్నీ ఒకేసారి కాంతి వెదజల్లుతుంటే ఆ ప్రాంతం అంతా నందనవనంలా ఉంటుంది కానీ అవి ఎందుకలా చేస్తాయో మాత్రం శాస్త్రజ్ఞులకి అర్థంకాలేదు.

దక్షిణ అమెరికాలో పేద పురుగువంటి ఒక పురుగుకి మెడమీద రెండుచోట్ల నుండి కాంతి కిరణాలు కనపడతాయి అది చీకట్లో నడుస్తోంటే, లైటు వేసుకు వెడుతున్న కారులా కనిపిస్తుంది. అక్కడి స్త్రీలు అలంకారానికి ఆ పురుగుల బొమ్మలు ధరిస్తారు. బ్రెజిల్ దేశంలో మరో పురుగుంది దీనని రైలు రోడ్డు పురుగంటారు. దీనికి కూడా మూతి మీద రెండుచోట్లనుంచి ఎర్రని కాంతి వస్తుంది, అది చీకట్లో కాల్చిపారేసినసిగరెట్టులా కనిపిస్తూవుంటుంది, కాని దానికి భయంగాని, కోపంగాని, వస్తే దేహానికి యిరువైపులనుంచీ పదకొండు చోట్లనుంచీ ఆకుపచ్చకాంతి ప్రసారం అవుతుంది, దానినప్పుడు చూస్తే చీకట్లో నడిచే రైలులా కనిపిస్తుంది, ఇది శత్రువులని భయపెట్టడానికిఇలాచేస్తుందని విజ్ఞుల అభిప్రాయం,

కాని ప్రొఫెసర్ స్కాల్లర్ సూచించినట్లు జీవకోటిలో కొన్నిటికి యీ కాంతి ఉండడానికి జీవశాస్త్ర దృష్ట్యాగల ప్రయోజనమేమిటో అర్థం కావడంలేదు. జీవకోటిలో పురాతనమైనవాటికి మాత్రమే యీ కాంతి ఉంది అంతకన్న ప్రగతి సాధించిన వర్గాలలో ఉదాహరణకి లోతయిన సముద్రాలలో ఉండే చేపలవంటి వాటికి యీ కాంతి సహజంగా లేదు. ఒక రకపు క్రిమి సహాయంతో ఆ కాంతి లభిస్తుంది. అందుచేత పూర్వమెప్పుడో అప్పటి జీవన పరిస్థితులకోసం ఆ కాంతి సహజంగా ఉండడం అవసరమయి ఉండవచ్చు. తర్వాత అది పోయి ఉండాలి.

ఈకాంతికి ఈ కారణంమాత్రం రసాయనిక దృష్ట్యా శాస్త్రజ్ఞులు గ్రహించగలిగారు. "లూసీ ఫెరిక్స్" అనే ఈపదార్థంవల్ల కాంతికల్గుతోంది. ఐన్ స్టీన్ సిద్ధాంతానికి అనుగుణ్యంగా 'లూసీ ఫెరిన్' యొక్క ఒక 'మాలిక్యూల్' ఒక్కొక్కసారి కాంతి ప్రసారానికి సరిపోతుంది. దీనివల్లనే మిణుగురు పురుగులు శక్తిని వేడిలేని కాంతిగా మార్చుకోగలుగుతాయి. వేడిలేని ఆ చల్లని కాంతికోసం విజ్ఞానవేత్తలు చాలా కాలంగా కృషిచేస్తున్నారు. జీవకోటికి చెందినమిణుగురుపురుగువారికిమార్గదాతకావచ్చు.

అమెరికాలో కలిమి లేముల మధ్య విపరీత వ్యత్యాసం

ఒక్క చుక్క పాలకోసం యెండిన తల్లి రొమ్ము కరుచుకున్న ఆ బక్కచిక్కిన బుడుతలు జ్ఞాపకమున్నారా? గుంటలుపడిన దవడలతో, దైన్యం నిండిన చూపులతో, భవిష్యత్తులో యే ఆశాలేని జీవితంతో, బతకడమంటే భూమి మీద ఉండడం మాత్రమే అన్న అర్థం గల ఆ నామమాత్ర మానవులు జ్ఞాపకమున్నారా?

నరకలోకపు దుర్గంధమధ్య మనుషులూ, పందులూ కలిసి జీవిస్తున్న ఆ గుడిసెలూ, గూళ్ళూ జ్ఞాపకమున్నాయా? చేయడానికి పని దొరకక అడుక్కుతింటున్న ఆ పురుషులూ, స్త్రీలూ జ్ఞాపకమున్నారా? తినడానికేమైనా దొరుకుతుందేమోనని మునిసిపల్ చెత్తడబ్బాలలో వెదకుతున్న ఆ దిక్కులేని పిల్లలో? సమాజంలో తమకు స్థానం లేనందువల్ల రౌడీలుగా మారిన ఆ యువకులో?

ఈ దృశ్యాలను అందరూ అలవాటుపడి వుంటారనుకుంటాను. ఎందుకంటే యివి అతి సాధారణ విషయాలు, ఐతే నేనంటున్నది మన దేశంలోని దృశ్యాల గురించి కాదు, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన వర్తమాన దేశాలలోని దృశ్యాల గురించి కూడా కాదు

నేను చెప్పదలచుకున్న దేశం మరొకటి. ఆదేశానికి స్వర్గతుల్యమైన పొగడ్తలు అందుతుంటాయి. పారిశ్రామికాభివృద్ధిలో శిఖరాగ్రాన్నందుకున్న దేశం ఆ దేశం. 'స్వేచ్ఛ' దేశంలో లోకోత్తరంగా వికసించిందట, ఎవరి దేశాలకూ స్వేచ్ఛా సౌభాగ్యాలను కలిగించే 'పవిత్ర బాధ్యత' ను ఆదేశం తనకుతానే స్వీకరించింది. సర్వజనులకూ ఆనంద ఐశ్వర్యాలతో నిండిన అద్భుత జీవితాన్ని వాగ్దానం చేస్తుంది. ఆదేశం, ఆదేశంలో దారిద్ర్యం కూడా అందంగా అలంకరించబడుంటుంది

ఆ దేశం పేరు అమెరికా స్వలాభపరులైన ఆ వాల్ స్ట్రీట్ కుబేరులు నిర్విరామంగా ఆదేశపు గుణకీర్తనం చేస్తుంటారు.

ఒకదృశ్యం నాకు బాగాజ్ఞాపకమున్నది. అమెరికానుండివచ్చినఒకధనవంతుడైన యాత్రికుడు ఫతేపూర్ సిక్రీలో ఒక బావిలో చిల్లరడబ్బులు పడవేసినాడు. ఆ డబ్బులకోసం ఒక పిల్లవాడు బావిలో మునిగినాడు. అమెరికా యాత్రికుడు మహారా నవ్వుతున్నాడు. వినోదంవల్ల కలిగిన నవ్వుమాత్రమే కాదు అది. ఒక కాసుకొరకు ప్రాణాపాయానికి పూనుకొనే ఆ పిల్లవాని దారిద్ర్యంపట్ల జాలి ఆ నవ్వులో నిగూఢంగా వుంది. ఆ ధనికుడు నవ్వడానికి తగిన కారణాలు నిజంగా వున్నాయి. నిజంగా వున్నాయా?

దారిద్ర్యం అనేది ఆ యాత్రికునికి వింత వస్తువని, అందువల్ల అతను నవ్వడం న్యాయమేనని అర్థమా?

కాదు. డాలరు దేశంలో వున్న దారిద్ర్య తీవ్రతా బాధ్యత విస్తృతీ మన దేశంలోకంటె తక్కువగా లేవు. నిజానికి యింతకంటె దారుణంగానూ, యింతకంటె హృదయ విదారకంగానూ వున్నాయి, ఎందుకంటే కోట్ల డాలర్లను గురించీ శతకోట్ల డాలర్లను గురించీ తేలికగా మాట్లాడే అమెరికా సంపన్న సమాజం అరకోటమంది ప్రజలకు తిండికీ, వసతికీ, ఉద్యోగానికీ అంటే కనీస జీవితావసరాలకూ హామీ యివ్వలేకుండా వుంది. మొత్తం 18 కోట్ల 60 లక్షల జనాభాలో ఆరుకోట్లమందికి - అంటే మొత్తం మూడింట ఒక భాగానికి! ఆ యాత్రికునికి యీ విషయం తెలియదనేది స్పష్టం.

అమెరికాలో నిరుద్యోగం ఉరకలతో పరుగులతో పెరుగుతున్నది. 1955-63 ల మధ్య కాలంలో నిరుద్యోగులసంఖ్య (శ్రామికజనాభాలో 4శాతంనుండి 7శాతం వరకు పెరిగింది. రోజులు గడిచే కొద్దీ నిరుద్యోగులు యింకా యెక్కువై సామాజికంగా పనికిమాలిన పదార్థంకింద జమకట్టబడుతున్నారు. 'ధనికులు మరింత ధనికులు కావడం, పేదలు మరింత పేదలుకావడం' అనే సూక్తి అమెరికాలో నిజమైనంతగా మరే దేశంలోనూ నిజంకాదు.

అమెరికా కార్మికులకు "స్వయం చలనం" అనే పదంకంటె భయంకరమైనది మరొకటి లేదు స్వయం చలనం, అంటే యాంత్రికీకృత ఉత్పత్తి విధానం, సమాజానికంతటికీ జీవన ప్రమాణాలు పెంచుతూనంటుందిగానీ, యితోధిక లాభాలూ, యితోధిక నిరుద్యోగమూ మాత్రమే అది కలిగిస్తుంది అమెరికా కార్మిక సమాఖ్య, పారిశ్రామిక సంస్థల మహాసభ, అమెరికా నిరుద్యోగులకథను ఒకవిషాద కావ్యమని వర్ణించినాయి. ఈ వర్ణనకూడా యథార్థాన్ని తగ్గించి చెప్పడమే.

అమెరికా పరిశ్రమలనుండి యేటా 4 లక్షల మంది కార్మికులను స్వయంచలనం (ఆటోమేషన్) తరిమివేస్తున్నది. వాళ్ళకు మళ్ళీ ఉద్యోగాలు దొరకడం అసంభవం.

మానవునికి యింత నిస్పృహ యెక్కడా వుండదు, యింత జీవిత నిరర్థకత యెక్కడా ఉండదు ఒక్కసారి సంఘ తిరస్కృతుడైనవాడు శాశ్వతంగా సంఘ తిరస్కృతుడు కావడం సంపన్నసమాజంలోని భయంకర వైపరీత్యం. ఒకసారి ఉద్యోగం పోయిందా, అదే స్థాయిలో మళ్ళీ ఉద్యోగం దొరకదు, అనేకసందర్భాల్లో అసలే ఉద్యోగం దొరకదు. ఎందుకంటే యింకా యింకా యెక్కువ నైపుణ్యం కలవాళ్ళనే పరిశ్రమలు కోరుతాయి. నైపుణ్యం లేనివాళ్ళకు రాత్రిపూట అడపాదడపా ఉద్యోగాలు మాత్రమే దొరకవచ్చు.

ఈ క్రింది ప్రకటనలోని విషయాలు స్పష్టంగా వున్నాయి.

అమెరికాలోని ఐదింట ఒక వంతు కుటుంబాలకు సగటు సాంవత్సరిక ఆదాయం సుమారు 1600 డాలర్లు. 65

శ్రీ సాధనా ముఖర్జీ

యేండ్లకు పైబడిన వయస్సుగల ఒక కోటి మంది ప్రజలకు యేటా 1600 డాలర్లుగానీ అంతకు తక్కువగానీ వస్తుంది. 70 లక్షల మంది బ్రతకడానికి సంపూర్ణంగాగాని పాక్షికంగాగాని, ప్రభుత్వ సహాయం మీదఆధారపడతారు, కొన్నిప్రజా సమూహాలు శ్వేతేతర కార్మికకుటుంబాలూ, వ్యవసాయిక కుటుంబాలూ మొదలైనవి, అల్ప ఆదాయాలవల్ల ప్రత్యేకంగా బాధపడుతున్నారు, కొన్ని భౌగోళికప్రాంతాల్లో దాదాపు మొత్తం ప్రజలందరినీ యెడతెగని దారిద్ర్యం పీడిస్తూనే వుంటుంది.

ఆనందించడానికి, అధ్యయనం చేయడానికి జీవితంలోని ముఖ్యదశ యవ్వనం. కాని అమెరికాలో, అధిక ఆదాయాలుగలవాళ్ళు తప్ప, యువకుల్లో అత్యధికభాగానికి పెరగడానికి అవకాశాలులేవు యువకులు పూర్ణయవ్వనానికి, ఉద్యోగానికి, సొంత కుటుంబానికి యెదురుచూసే రోజులు గడిచిపోయినాయి, వాళ్ళలో అత్యధికభాగానికి యెదురుచూడడానికి యేమీలేదు తగినన్ని ఉద్యోగాలులేవు-అంతే,

ఒక పరిశీలన ప్రకారం, 1960 1970 లమధ్య అమెరికాలో 260 లక్షల మంది యువకులు కార్మికవర్గంలో ప్రవేశిస్తారు అనగా జీవితంలో మొదటి సారి ఉద్యోగంకావాలని వస్తారు 1950 1960 ల మధ్య 190 లక్షల మంది మాత్రమే కార్మిక వర్గంలో ప్రవేశించినారు 1970 నాటికి కొత్త ఉద్యోగార్థులకూ పాత నిరుద్యోగులకూ మొత్తం 80 లక్షల ఉద్యోగాలను మాత్రమే అమెరికా పరిశ్రమలు యివ్వగలవు

ఉన్న ఉద్యోగావకాశాలే తక్కువకాగా, పరిశ్రమలలోకార్మికులసంఖ్య తగ్గుతూవుండడం దారుణంగావుంది. అమెరికా పరిశ్రమల్లో గంటకు తలసరి ఉత్పత్తి సూచిక 1947లో 72 నుండి 1963లో 115కు పెరిగింది. ఈ వేగం యింకా సాగుతూనే వుంది. గంటకు తలసరి ఉత్పత్తి రేటు పెరగడంతోపాటు ఉత్పత్తి విధానంలో మనుషుల స్థానాన్ని యెడతెగకుండా యంత్రాలు ఆక్రమిస్తున్నాయి కార్మికుల జీతాల ప్రత్యక్ష ఖర్చు తగ్గిపోతున్నది. ఉత్పాదకశక్తియొక్క సౌకర్యం ప్రధానంగా యజమానులకే చెందుతున్నది.

తగ్గే జీతాలూ, యెక్కే లాభాలూ

1953, 62ల మధ్య 80 లక్షల అదనపు కార్మికులు కొర కార్మికవర్గంలో ప్రవేశించినారు, కాని 58 లక్షల ఉద్యోగాలు మాత్రమే కొత్తగా ఉత్పత్తి జరాయి ఫలితంగా 1952లో 20 లక్షలుగా వున్న నిరుద్యోగుల సంఖ్య 1962 నాటికి 60 లక్షలకు పెరిగింది, "ఉత్పాదకశక్తి కంటె వేతనాలు వెనుకబడినాయి. లాభాలు మాత్రం సరికొత్త ఉన్నత ప్రమాణాలకు పెరిగినాయి" అని అమెరికా కార్మికోద్యమం నిర్ణయానికి వచ్చింది

ఎ. యఫ్. యల్. - సి. ఐ. ఓ. పత్రిక ఈ క్రింది విషయాలను ఒప్పుకున్నది:

ఐశ్వర్యవంతమైన అమెరికాలో దారిద్ర్యం వుంది. దానిని గుర్తించాలంటే, సగటు కుటుంబ ఆదాయాలను తెలిపే లెక్కలనూ, వస్తూత్పత్తినీ లాభాలనూ ఉన్నత స్థాయిలో వున్నట్లు చూపే లెక్కలనూ ఎక్కన పెట్టండి. నిగనిగమెరిసే "సగటు" లెక్కల ముసుగున, 8000 డాలర్ల సాంవత్సరికఆదాయంకలవాళ్ళు, ఒంటరివాళ్ళయితే 2000 డాలర్ల సాంవత్సరిక ఆదాయం కలవాళ్ళు 3 కోట్లమంది ఉన్నారు. (డాలరు అంటే 4 రూపాయల 76 పైసలు) ఏమిటి దీని అర్థం భారతదేశంతో పోలిస్తే యిది దారిద్ర్యంగా కనపడకపోవచ్చు, కానీ వాస్తవం యేమంటే, జీవనవ్యయం చాలా యెక్కువగా వున్నందువలన, స్వల్ప ఆదాయాలవాళ్ళకు మూడుపూటలా కడుపునిండా తినడానికిగానీ, తలదాచుకునే యిల్లు సంపాయించుకోడానికిగానీ, పిల్లలకు చదువుచెప్పించుకోడానికిగానీ, సాధ్యంగాదు. కొన్ని సందర్భాలలో మనదేశంలో రూపాయితో కొనగలిగినంత అమెరికాలో డాలరుతో కొనలేకపోవచ్చు.

నలుగురుగల సగటు అమెరికా కుటుంబ బడ్జెటు యేవిధంగా వుంటుంది. తిండికి 1684 డాలర్లు; అద్దె 1228 డాలర్లు; బట్టలు 160 డాలర్లు, చిల్లర ఖర్చులు యిందులో చేరలేదు

నిరుద్యోగమూ, పాక్షిక నిరుద్యోగమూ; చాలీచాలని ఉద్యోగమూ దేశానికి తీవ్రాఘాతం కలిగిస్తుండగా, తీర్చబడని ప్రజావసరాలు బ్రహ్మాండంగా వున్నాయి. అవియింకా పెరుగుతూనే వున్నాయి - అని ఎ. యఫ్. యల్. సి. ఐ. ఓ. ఐదవ మహాసభ గుర్తించింది. పాఠశాల గదుల కొరత విషమస్థాయిలో వుంది వచ్చే పదేండ్లలో 7,50,000 అదనపు గదుల అవసరంవుంది, ఆస్పత్రులలోనూ ప్రైవేటు ఆస్పత్రులలోనూ 10 లక్షల అదనపు మంచాల అవసరంవుంది. అమెరికాలో ప్రతిసంవత్సరం కనీసం 23 లక్షల కొత్తయిండ్ల నిర్మాణం జరగాలి, యెక్కడున్నాయి యిప్పుడు?

పేద రైతులు

గ్రామీణ ప్రాంతంలో పరిస్థితి ఇంతకంటె మెరుగ్గాలేదు అ[illegible]త్తిచేసే రైతులకూ వ్యవసాయ కార్మికులకూ ఆహారం దొరకకుండనే హాయిలేసు. వ్యవసాయ క్షేత్రాలలో అత్యధికభాగం పెద్ద పెద్ద సంస్థల యాజమాన్యం క్రింద వున్నాయి వ్యవసాయపు పనిని క్రమక్రమంగా మనుషుల బదులు యంత్రాలు చేస్తున్నాయి. ఎక్కడకు పోగలరు యీ మనుషులు? ధగ ధగ మెరిసే డాలరు దేశంలో ఈ ప్రశ్నకు సమాధానం దొరకదు.

అమెరికాలో దారిద్ర్యంలేదని చెప్పడానికి అమెరికా ఉద్యోగులు అది "పరిమితస్థలా"లలో మాత్రమేవుందని మామూలుగా వాదిస్తుంటారు. కానీ, అది "పరిమితస్థలా"లలో మాత్రమే లేదనీ, అది బృహత్తరమైన సార్వత్రిక సమస్య అనీ ఘంటాపథంగా రుజువైంది. అది సామాజిక వ్యవస్థలోనుండే ఉద్భవించింది. పెట్టుబడిదారీ విధానానికి స్వేద్ఛాదోషపీడకి వున్న శాపం అది. కుళ్ళిన సమాజంమీద పెరుగుతున్న వికారపువుండును యిక యేమీ కప్పిపెట్టలేవు, అందమైన మోటారుకార్లుగాని, విమానాలుగాని, గగనచుంబిత భవనాలుగాని శతకోట్ల సంఖ్యలోనూ, శతశతకోట్ల సంఖ్యలో లెక్కించబడే అమెరికా ఐశ్వర్యంగాని యేమీ కప్పిపెట్టలేవు. 1961 లో అమెరికా జాతీయ ఆదాయం 42,448 కోట్ల డాలర్లు. బ్రహ్మాండమైన సంఖ్య, కానీ అధికసంఖ్యాక ప్రజలకు ఈ ఐశ్వర్యంద్వారా కలిగిన సౌఖ్యం యేమీ లేదు.

అమెరికాలో దారిద్ర్యం పెరుగుతూవుంది "అసమానమైన ఐశ్వర్యపు నీడలో దారిద్ర్యం తారాడుతుండడమే ఈనాటి అమెరికా జీవితంలోని దారుణమైన వైపరీత్యం" అని ఫతేపూర్ సిక్రీలో ఆ పిల్లవానినిచూసి నవ్విన ఆ అమెరికా యాత్రికుడు తెలుసుకుంటే అతను మళ్లీ నవ్వడు.

అమెరికాలోని ఈ పేదవాళ్ళు యితర దేశాలలోని పేదవాళ్ళకంటె మరీ అధ్వాన్నం. నడిపొడుగైన ముసలి ఓవర్ కోటు చాలాకాలంవరకు అది పీలికలై పోయినంతవరకు అమెరికా పేదవాని సిగ్గును కప్పగలదు నిజమే. అమెరికాదారిద్ర్యం పైపైకి కనపడదు. ఎందుకంటే అది అలంకరించబడున్న దారిద్ర్యం. అందుకే అది మరింత హాస్యాస్పదం ఇంతకూ నేను అమెరికాలోనినీగ్రోల పరిస్థితులను గురించి చెప్పలేదు. అవి యింతకంటే చాలా భయంకరంగా వున్నాయి.

మానుకోట

6 వ తేదీన మానుకోటలో పెద్దపల్లి గ్రామానికి చెందిన 25 గురు అంబాడీ రైతాంగంతో సహా మొత్తం 50 మంది సత్యాగ్రహం చేశారు గుర్తూరుకు చెందిన శ్రీమతి అడెమ్మగారితో సహా కొందరు మహిళలు కూడా సత్యాగ్రహం చేశారు, సత్యాగ్రహుల దళానికి శ్రీ సూర్ని నర్సయ్య ప్రభృతులు నాయకత్వం వహించారు.

అంతకు ముందు పురవీధుల్లో [illegible] వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు [illegible] శ్రీ [illegible]కరా దామయ్యగారి నాయకత్వాన [illegible] ప్రదర్శన ఊరేగింపు జరిగింది.

వింతలు : విశేషాలు :

మీ మేధస్సు దుర్వినియోగం చేయకండి

రెండు టెలిఫోనులలో ఒకేసారి మాట్లాడుతూ, ఆదేసమయంలో తన కార్యదర్శికి వ్రాయవల్సిన లేఖలు చెబుతూ బల్లమీద కాకితాలు చూసుకునే వర్తక ప్రముఖునీ, అది కార్లసీ అపహాస్యం చేసే చిత్రాలని తరుచు చూస్తూ వుంటాము నిజానికి చరిత్రలో అష్టావధానం, శతావధానం చేసినంది జీవితంలో చేసినవారు చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారు, నెపోలియన్ నాలుగు లేఖలు ఒకేసారి తేలికగా 'డిక్టేటు' చేసేవాడట, నేడు చాలామంది కాగితాలు చూసుకుంటూ రేడియో వినడం, ఆదే సమయంలో వార్తాపత్రిక కేసి క్రీగంట చూస్తూ టెలిఫోను చేయడం జరుగుతూనే ఉంటుంది, కాని అన్ని పనులని ఒకేసారి చేయడానికి తమ మేధా శక్తిని వినియోగ పర్చడం వల్ల క్రమేణావారి నరాలకి పెద్ద తరహాలో ఒత్తిడి కల్గి వారి ఆలోచన శక్తి క్రమేణా నశిస్తుంది,

జ్ఞాపకశక్తిపై ఎక్కువగా ఒత్తిడి జరిగిన ఎడల అదినరాలనిస్సత్తువకి దారి తీస్తుంది. మేధాశక్తిని దుర్వినియోగం చేస్తే తీరని నష్టం చేకూరుతుంది. ఈ విషయాన్ని పశ్చిమ జర్మనీలో ఒక పరిశోధక బృందం నిదర్శన పూర్వకంగా నిరూపించారు వారు పరీక్షించ దల్చుకున్న మేధావిని రెండు యంత్రాల మధ్య కూర్చోపెట్టారు. అతని ఒక రికార్డు వినమన్నారు, ఆ యంత్రాలలో ఒకటి కోప్పడుతున్నట్లు "అతిశ్రద్ధగా వినండి" అని నిమిషనిమిషానికి ఆజ్ఞాపించింది, రెండవ యంత్రం నేను వేసే ప్రశ్నలకి వెంటనే సమాధానం చెప్పు అని అంటూ ప్రశ్నలు వేస్తుంది. అతడా రికార్డుని వింటూ ప్రశ్నలకి సరిగాసమాధానంచెప్పాలి కాని అంచేతకొన్ని నిమిషాలకన్న ఎవరూ తట్టుకోలేక పోయారు, కొద్ది నిమిషాల తరువాత రికార్డులో సంగతులు జ్ఞాపకం ఉండకపోలేక చిన్న ప్రశ్నలకి కూడా సమాధానం చెప్పలేక పోయారు. వారు ఎంత ఏకాగ్రతతో విందామని ప్రయత్నించినా సాధ్యంకాలేదు. తల దిమ్మెక్కిపోయింది. చెమటలు పోశాయి, కొన్ని నిమిషాలతర్వాత వణికిపోయి అస్వస్థులయారు.

మరొక విచిత్రమైన సంగతి ఈ పరిశోధకులు చేసిన పరిశోధనల ఫలితంగా అలజడి, ఉద్రిక్తత, అత్యధికమైన ఏకాగ్రత ఎంత ప్రమాదకరమో, అతి ప్రశాంతమైన పరిస్థితులలో నిశ్చలంగా వుండడం కూడా అంత కష్టమే కొంతమందికి ఎక్కువ డబ్బిచ్చి ఒక మెత్తని పరుపుమీద కదలకుండా పడుకోవాలని ఆజ్ఞాపించారు, వారికి రంగుకళ్ళజోళ్ళు తగిలించారు. చేతులకి "గ్లవ్స్" తొడిగారు, ఆ గదులలోనికి శబ్దం ఎంతమాత్రం వినపడదు. అందుకి ఒప్పుకున్నవారు మొదట అతి సుఖంగా నిద్రపోయేవారు. కొంతసేపయిన తర్వాత ఉండలేక పాటలు పాడుకునేవారు. ఆ తర్వాత వారిలోవారు మాట్లాడుకునేవారు. కొన్ని సమస్యలగురించి ఆలోచించాలని ప్రయత్నించి విఫలులయారు. చివరకి వారిమెదడు పనిచేయ లేదు చివరస్థితిలో చిన్నచిన్న గుణకారాలు కూడా చేయలేకపోయారు. భయమేసే కలలు వచ్చాయి. అప్రశాంత పరిస్థితులలో కొద్దిమంది ఆరురోజులవరకూ ఉండగలిగారు. చాలామంది ఒకరోజుకన్న ఉండలేకపోయారు. ఆ గది వదలిన తర్వాత కొద్దిసేపటికే తలదిమ్ము తగ్గింది. ఆలోచనాశక్తి క్రమేణా కల్గింది

ఈ పరీక్షల ఫలితాలు చాలాసేపు ఏకాగ్రతతో పనిచేయవల్సినవారంతా జ్ఞాపకం ఉంచుకోవాలి. ఉదాహరణకిరాడారు తెరలపైని విమానాలకోసం పరిశీలించే ఉద్యోగులు చాలాసేపు అట్టి తెరలపైపు చూడవల్సివస్తుంది. ఆతర్వాత తెరమీద ఏ విమానం పడేవరకు వారి కళ్ళు మిరుమిట్లు కమ్ముతాయి, అలాగే విమానాలు నడిపేవారు చాలాసేపు వేగమయంతో నడిపితే వారికి భయం కల్గుతుంది అలాగే కారు డ్రైవర్లుకూడా. ఉన్మాదాగ్రతః అల్లాగే

గడ్డి బండ్లు



— శ్రీ రెడ్డిరాజు వెంకటేశ్వర్లు.

సాహితీస్రవంతి

మరాఠీ నవలా సాహిత్య పితామహుడు
హరినారాయణ్ ఆప్టే



గత శతాబ్దపు చివరి దశాబ్దాలలో భారతజాతి స్పందిన పునరుజ్జీవనానికి, నవ జాగృతికి రాజకీయపు క్షేత్రం, లేదా సంఘ సేవకుల కృషే కారణాలు కావు. నిజానికి బంకించంద్రుడు, రవీంద్రుడు మొదలైన సాహిత్యకారులే ఇందుకు ఎక్కువగా కృషి చేశారనడం సమంజసం. అభ్యుదయ భావాలను వ్యాపింపజేసి ప్రజాసామాన్యపు ఆలోచనారీతులను తీర్చి దిద్దడంలో వీరు వహించిన పాత్ర అమోఘమైనది. ఇట్టి యుగ నిర్మాతలలో మరాఠీ నవలా రచయిత, సాంఘిక వంశకర్త అయిన హరి నారాయణ్ ఆప్టే ప్రముఖ శ్రేణికి చెందిన మహాపురుషుడు. స్త్రీలోకం కోసం ఎడతెగని పోరాటం సాగిస్తూ ఉదాత్తమైన ఆశయాలను ప్రజలలో వ్యాపింపజేసిన ఆప్టే తాను ఎన్నో కొన్ని తరగతుల సాహిత్యానికి మేటి అనిపించుకొన్నారు. ఈనాటికీ మహారాష్ట్ర ప్రజలు ఆ మహనీయుని శత జయంత్యుత్సవాలను ఈ మార్చి 8 వ తేదీన కృతజ్ఞతా పురస్సరంగా జరుపుకొంటున్నారు.

హరి నారాయణ్ ఆప్టేకి హరి భావూ ఆప్టే అని మారుపేరు. కవనం, నాటకాలు, కథానికలు, నవలలు వంటి వివిధ సాహిత్య ప్రక్రియలలోనూ రచనలు సాగించారు. ఆప్టే ప్రధానంగా నవలాకారుడు. మరాఠీ నవలా సాహిత్యానికి పితామహుడు గా ఆప్టే గురించి చెప్పుకుంటారు. మొట్ట మొదటి మరాఠీ నవలను రచించిన వ్యక్తి ఆయనే అనడానికి వీలు లేకపోయినా మరాఠీ నవలా సాహిత్యానికి దృఢమైన పునాదులు నిర్మించిన ప్రతిభాశాలి ఆప్టే అనడానికి అనుమానం లేదు. మరాఠీ నవలకు విశిష్టమైన రూపురేఖలు తీర్చిదిద్ది, దాని అభివృద్ధికి ఆప్టే మార్గదర్శకుడు అయినాడు. ఆప్టేకి పూర్వం వెలువడిన నవలలు కాలక్షేపానికి ఉద్దేశించినవిగా లేదా అద్భుతకల్పనలతో నిండినవిగా ఉండేవి. ఆప్టే ఊహాలోకాలనుండి నవలను భూమిమీదికి దింపి, వాస్తవిక అభ్యాసానికి దానినొక ఆయుధంగా తీర్చిదిద్దారు. ఈ సాహిత్య ప్రక్రియను మానవనాగరికంగా మలచి, తన తరంవారి దృక్పథాన్ని జీవనవిధానాన్ని తద్వారా మార్చి వేయగలిగారు.

ప్రబోధనాత్మక రచనలు

స్త్రీలకు కూడా పురుషులతో సమానమైన హక్కులు [illegible] అని ఆప్టే ప్రాశ్చాత్య దేశాలనుంచే [illegible] మొదలు పెట్టాడు. [illegible] దీక్షతో సాహిత్య రచన సాగించారు. పతితను కేవలం వినోదింపచేసే ఉద్దేశ్యంతో ఆప్టే ఒక్క వాక్యం కూడా వ్రాయలేదనడం అతిశయోక్తి కాదు. పతితుల మానసిక వికాసం కలిగించి ఉదాత్తభావాలతో ఉద్బోధించి చేయడమే ఏకైక లక్ష్యంగా ఆయన సాహిత్య వ్యాసంగం నడిచింది. మూఢ విశ్వాసాలనూ, దురాచారాలను ఛిన్నాభిన్నం చేసి ప్రజల దృక్పథాన్ని విస్తృత పరచడానికి ఆప్టే నవలలు అపారంగా తోడ్పడ్డాయి. ఆయన సాహిత్య కృషివల్లనే ఉత్తరోత్తరా డి. కె. కర్వే వంటి సంఘసంస్కర్తల ఉద్యమాలు ఫలించడానికి దేశంలో అనువైన వాతావరణం ఏర్పడింది.

ఆప్టే నవలలు ప్రబోధాత్మకమైనవి కావడం ఈ విధంగా చూస్తే గొప్ప సుగుణమే అయినా మరో విధంగా, వాటి బలహీనతకు కూడా ఇదే కారణం అని తోస్తుంది. సమాజంలోని ఏ చెడుగులను ప్రతిఘటించదలచాడో వాటిని ఆప్టే నిష్పక్షపాతంగా చిత్రించలేదు. అన్యాయానికి గానీ, అత్యాచారానికి గానీ తన రచనల్లో ఆయన తావిచ్చేవాడు కాదు. తన సిద్ధాంతాలను బలపరిచే కొట్టొచ్చే ప్రచారం చేయడానికే ఆయన రచనలు సాగించినప్పటికీ సాహిత్య స్థాయినుంచి దిగజారకుండా మాత్రం ఆప్టే జాగ్రత్తపడేవారు. ప్రబోధంతో పాటు కళ కూడా సమపాళ్లలో మేళవించి ఉంటుంది ఆయన రచనలలో. అయితే ఆప్టే దేశకాలాతీతమైన విశ్వజనీన సాహిత్యం సృష్టించలేదు. సమకాలీన సమస్యలకు అతీతమై, ప్రాథమిక మానసోద్వేగాలనూ, వాటి సంఘర్షణనూ వింత మూలంతో చిత్రించడానికి ప్రయత్నించలేదు. ఆప్టే రచనలకు '[illegible]' అనేది పెద్ద లోటు వంటిది. ఒక విధంగా హార్డీ "[illegible]"కు టి.వి.కి చాలా దగ్గర పోలిక వుంది. సుకుమారమైన పాత్రలను సృష్టించడంలో నేమి నిశిత పరిశీలనలోనేమి ఈ రెండూ ఒకదానికొకటి ఏమాత్రమూ తీసిపోవు కాని [illegible] లోని సార్వజనీనత దీనిలో లోపించిందనేది నిజం.

ఒక బ్రాహ్మణ బాలిక "యమున" ఆత్మకథ ఇది. పూర్వం కొన్ని అవిభక్త మధ్య తరగతి కుటుంబాలలో బాలికలు కేవలం దాసీలుగా చూడబడటం పరిపాటి. ఆ బాలికల గోడు వినే నాథుడు లేడు. అట్టి బాలికలకు ప్రతీక యమున. ఈ నవలలో పాత్ర చిత్రణ అతి వాస్తవికంగా నిర్వహించబడింది. ఇది సమకాలీన జీవితానికి ముమ్మూర్తులా ప్రతిబింబం అనడంలో అతిశయోక్తి లేదు. నవలలోని పాత్రలు నడచివచ్చి తోవమీద మనకు ఎదురైతే వారిని చూసి ఏమీ, ఎవరమూ వింత పడం. అటువంటివారు ఎందరో మనకు జీవితంలో తారసపడుతూ వుంటారు.

ఆప్టే శైలిలో ముఖ్య లక్షణాలు - ప్రసాద గుణం, ప్రవాహత. ఆప్టే ఏకకాలంలో అనేక నవలలను రచియిస్తూ ఉండేవారు. ఆప్టే తాను మరణించే నాటికి సుమారు అరడజను నవలలు ఆయన మొదలు పెట్టినవి అసంపూర్ణంగా ఉండిపోయాయి. సాహిత్యవేత్తలలో వాల్టర్ స్కాట్ ఆయన ఆదర్శం.

చారిత్రక సంఘటనలను విరివిగా సారస్వత రచనకు ఇతి వృత్తాలుగా స్వీకరించారు ఆయన. ఎప్పుడో కాలగర్భంలో కలిసిపోయిన అతి పురాతన ఘట్టాలను కూడా తన సునిశిత దృష్టితో ఆవిష్కరించి, పరిశీలించి కథలకు కట్టినట్లు ఆయన వర్ణించేవారు. విజయనగర సామ్రాజ్యపు అభ్యుదయ పతనాలను వర్ణించడంలో ఎంతటి కుశలతను, వాస్తవికతను ప్రదర్శించారో, చంద్రగుప్తుని ప్రాచీనయుగాన్ని చిత్రించడంలో కూడా ఆప్టే అంతటి ప్రతిభను ప్రదర్శించగలిగారు.

ఆప్టే నవలలు వర్ణనలతో నిండివుంటాయి, ఒక్కొక్కప్పుడు అవి కథకు అవసరమే అయినా, తరచుగా వాటి ప్రయోజనం కేవలం అలంకారం మాత్రమే. అవిభక్త కుటుంబాలలో తరచుగా పొడసూపే కలహాలూ, అసూయలూ వర్ణించడంలో ఆయనకు ఆయనే సాటి. పాత్రపోషణలో ఆప్టే అందెవేసినవాడు. ఒక మనిషి మాట్లాడే తీరును, లేదా నడిచే పద్ధతిని రేఖామాత్రంగా చిత్రించి దానితోనే తన పాత్రకు ఒక ప్రత్యేకతను ఆపాదించగల అద్భుత నైపుణ్యం ఆప్టేకి వెన్నతో పెట్టిన విద్య. ఆయన నవలలలో ప్రతి వ్యక్తిదీ ఒక విశిష్టమైన స్వభావం. ఒక ప్రత్యేకమైన స్వరం. ఉద్వేగంగా యమున మాట్లాడే మాటలు నిద్రపోతున్నప్పుడు కూడా మనసులో మెదిలి పాఠకుణ్ణి కలవరింపచేస్తాయి. యమున సౌశీల్యసౌరభం, సాత్విక పరివేషం పాఠకుణ్ణి అద్భుతపరుస్తాయి. ఆమె ఇంద్రజాలంతో సమాజం కొత్త రూపు సంతరించుకున్నట్లు భాసిస్తుంది. ఎలాంటికష్టాలనైనా కిమ్మనకుండా ఓర్చుకోగల్గిన మేరుధీరురాలు యమున. ఇతర పాత్రలనుకూడా వారి వారి ప్రత్యేకమైన వ్యక్తిత్వాలు వున్నప్పటికీ, యమున కథ కంఠానికి కౌస్తుభం వంటిది. ప్రధానపాత్రతో ఇతర పాత్రలు చక్కగా కలిసిపోతాయి. నవల పొంకంగా పుష్టిగా ఎలాంటి విరోధాభాసలూ లేకుండా సాగిపోతుంది. ఆప్టే కథ అల్లడంలో గొప్ప నేర్పరి, అయినా అడుగడుగునా అవి ఉపకథలతో కూడి సుదీర్ఘమై చదువరికి కొంత శ్రమకలిగిస్తాయి. అయితే ఆయన కథలు సజీవ మానవుల కవోష్ణ నిశ్వాసాలతో, అనురాగ ద్వేషాలతో నిండివుండటంవల్ల ఎక్కువ విసుగనిపించవు. ఇంద్రధనుస్సువలె రంగు రంగులతో మానవ ప్రపంచం నిసర్గ రమణీయంగా భాసిస్తుంది.

మరికొన్ని నవలలు

"గడ్ ఆలా పణ్ సింహ్ గేలా" (కోట చిక్కింది. కాని వీరుడు మరణించాడు.) అనే మరో నవల పేర్కొనదగింది. ఆప్టే వ్రాసిన నవలల్లోకెల్లా ఇది చిన్నది. చిక్కని కూర్పుతో, చక్కని సన్నివేశాలతో ఈ నవల ఉత్కంఠను రేకెత్తిస్తూ చివరి దాకా ఏకబిగిని చదివించేస్తుంది. దీర్ఘ వర్ణనలతో, ఉపకథలతో పాఠకుని దృష్టిని మళ్ళించకుండా కథానిర్మాణ శిల్పానికి ప్రమాణం అనదగినట్టు ఈ నవల వ్రాయబడింది. ఉదయభాన్ అనే దుష్టుడు ఇద్దరు రాజపుత్ర కన్యలను చెరపట్టడం ఇందులో ఒక ఉపకథగా చేర్చబడి వున్నది. తానాజీ మాలుసరే కొండణను జయించడం అనే ప్రధాన కథలో ఇది చక్కగా మేళవించబడింది. ఒక గొప్ప సాహస గాథ, రమణీయమైన ప్రేమకథ జమిలిగా పెనవేసుకొని పోయిన అద్భుత నవల యిది. శరవేగంతో దూసుకొని పోయే రైలు, ఉద్వేగంతో కదలిపోయే కథ. పాఠకుడికి చివరిదాకా గుండె గొంతుకలో కొట్లాడుతూవుంటుంది. తీక్షణమైన ప్రతిభతో నిండిన ఈ నవలిక ఆప్టే వ్రాసిన దీర్ఘమైన ఇతర నవలలను త్రోసిరాజంటుంది.

ఆప్టే నవలలు సాహిత్య ప్రపంచంలో అజరామరంగా నిలిచిపోతాయని ఆయన తరం వారే అనేకమంది గ్రహించగలిగారు. ఒకసారి ఎన్నికలలో ఓడిపోయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయనను గోఖలే ఓదారుస్తూ, శాసనసభలోనూ, నగర మండలులలోనూ తమబోటి రాజకీయ వేత్తలు చేసే కృషి ఆప్టే చేస్తున్న కృషి ముందు కొరగానిదనీ, లోకం తమను మరచిపోయినా నవలా రచయిత ఆప్టేను ఎన్నటికీ మరువదనీ అన్నారు. ఆప్టే కృతులలో ఇతివృత్తం కేవలం చారిత్రకమే అయినా, సమకాలీన సమస్యలే అయినా, వాటికి అతీతమైన ఏదో అనశ్వర శక్తి వాటిలో పుంజీభవించినట్లు వుంటుంది. కారణం, ఆయన పాత్రలను కదలించే ప్రేరణలు గంగానదివలె మానవ జీవితంలో అనాదినుంచీ ప్రవహిస్తున్నవే. భారత దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలుకూడా ఆప్టేను గురించీ, ఆయన రచనలను గురించి తెలుసుకోవడం అవసరం. ఆప్టే రచనలు పూర్వ మహాకావ్యాలవలె ప్రామాణికమైనవి. వాటివలెనే అవి కూడా ఇప్పుడు గ్రంథాలయ భూషణాలుగా మాత్రమే మిగిలిపోయాయి. వాటిని చదివే పాఠకులు చాలా సకృత్తుగానే కనుపిస్తారు. ఆధునిక పాఠకులకు ఆయన నవలలు ఆది అంతంలేని పద్మవ్యూహాలుగా తోచడంలో ఆశ్చర్యంలేదు. కాలక్షేపాలుగా విస్తరించే అలాంటి నవలలను చదివే ఓపికగానీ తీరికగానీ నేటి పాఠకులకు లేవు. కాని తీరిక చేసుకొని, ఓపిక తెచ్చుకొని చదువగలిగితే ఆప్టే నవలలు అమూల్యమైన పెన్నిధులు. ఆప్టే నవలలలో కళ్ళు మిరిమిట్లు గొలిపే తళుకు బెళుకులుగాని చెణుకులుగాని కనుపించవు. రచయిత అపారమైన మేథా సంపదకు చెక్కు చెదరని స్మారక చిహ్నాలు అవి. ఒక పురాతన యుగపు చిత్కోశానికి కట్టిన సాహిత్య చైత్యాలవి.

కరుణాసముద్రుడు రాహుల్ జీ

మూలం: శ్రీమతి కమలాసాంకృత్యాయన్

అనువాదం: కనపుతరెడ్డి నారాయణరెడ్డి

ఆయనతో సహవాసం చేస్తున్న మొదటి రోజుల్లో పండిట్‌జీ హృదయం రాయివలె గట్టిదనుకునే దాన్ని. ఇతరుల కన్నీరు ఆయన్ను చలింపచేయలేదు. "నేనెన్నడూ ఏడ్వనుకాదు: కోరినా నాకు కన్నీళ్ళు రావు"ని అంటుండేవారు. ఇదికొంతవరకు యథార్థమే అయినా ఆయన కఠిన హృదయుడని గట్టిగా చెప్పలేం. ఒక్కొకసారి అది మైనంవలె మెత్తబడిపోయేది. హిమాలయం వంటి గంభీరమైన వ్యక్తిత్వంగల మహాపండితుణ్ణి కూడా ఆవేశం ఒక్కొక్కసారి లోబరచుకునేది. ఇలాంటి సందర్భాలెన్నో తటస్థించాయి.

బహుశ 1952 నాటిమాట. సంతానశూన్యమైన గృహాంగణంలో మేమిద్దరమే కాలక్షేపం చేస్తుండేవాళ్ళం. ఒకనాటి రాత్రి ప్రసంగవశాత్తు "మీ హృదయం శిలాసదృశం. ఇతరుల మానసిక బాధల్ని తెలుసుకోవాలనే ప్రయత్నమే చేయరుగదా" అన్నాను. ఈమాటకు ఆయన బదులు చెప్పలేదు. నిద్రపోయారేమో ననుకున్నాను. కాని కొద్ది క్షణాల తరువాత తన చేత్తో నా చేతిని తీసుకెళ్ళి తన కళ్ళపై వుంచుకొన్నారు. చీకట్లో ఏమీ కనుపించలేదు. తడిని చూతునుగదా కళ్ళు చెమ్మగిల్లివున్నాయి. అప్పుడాయన "రాణీ నీవు నన్ను అర్థంచేసుకొనడంలో పొరబడ్డావు. ఇంకేమైనా అందువు గాని, పాషాణ హృదయుడని మాత్రం అనవద్దు" అన్నారు. అలా ఆయన కన్నీరు కార్చడం గ్రహించిన నేను చాలాబాధపడ్డాను.

మేము ముసూరీలో నివాసం వుంటున్న సంగతి. ఒక యువరచయిత ఒకానొక ప్రసిద్ధ ఫ్రాన్సు రచయిత రచనను పూర్వకాలపు భారతదేశాన్ని దృష్టియందుంచుకొని హిందీలోకి తర్జుమాచేసి వ్రాతప్రతిని పండిట్‌జీ వద్దకు పంపించారు. ఆ నవలను అంతకు ముందు మేము ఇంగ్లీషులో నైనా చదువలేదు. కనుక అది యిద్దరికీ కొత్తదే. పండిట్‌జీ చిత్తుప్రతిని చదువడంలో నిమగ్నమయ్యారు. కొన్ని పుటలు చదివాక చూతును గదా ఆయన చెక్కిళ్ళపై కన్నీటి ధారలు కారుతున్నాయి. కన్నీళ్ళను గమనించలేని తన్మయత్వంతో ఆ పుస్తకం చదువుతున్నారు. ఆనాడు మొదటి సారి ఆయన్ను అంతటి కరుణామయునిగా చూచి నేను చాలా బాధ పడ్డాను. ఆ తన్మయతకు భంగం కలిగించకూడదని ఆయన భుజంపై చేయివేసి ఎక్కనే నిలిచాను. అయినా ధ్యాన భంగం కలుగలేదు. ఆ అధ్యాయాన్ని పూర్తిచేశాక తడికన్నులతో నావైపు చూశారు. జిజ్ఞాసాస్థితిలో వున్న నాతో —"రాతిగుండె అయినా కరిగేటంతటి రచనా శిల్పం. నీవుకూడా చదివిచూడు" అన్నారు. నేనూ ఆ పుస్తకం చదివాను. నేనెంతో ఆర్ద్ర హృదయంగలదానను. ఒకానొక విరహ సంతప్త హృదయంయొక్క చరిత్ర చిత్రణ అది. ఆమె భర్త సంతానవంతుడై వుండి కూడా భార్యను గుర్తించలేదు. నా హృదయం కరగి నీరైపోయింది. ఆనాడే నా స్వామి యొక్క కరుణార్ద్ర హృదయంతో పరిచయం కలిగింది.

ముసూరీలో వున్నప్పుడే ఆయనకు మొదటి సారి (1954 లో) హృద్రోగం సంభవించింది. రక్తపు పోటు ఎక్కువయింది. అప్పుడు 2 వ తడవ ఏడ్చారు. ఈ రోగంవల్లనే ఆయన ముఖ్య స్నేహితుడు "సాహెబ్ దాదా" మహమూద్ కొద్దికాలం కిందటే చనిపోయారు. తనకూ ఆ రోగమే సంభవించినందుకు చాలా చింతించేవారు. డిసెంబరు నెలలో ఒక మహాసభలో పాల్గొనటానికి బొంబాయి ప్రయాణం కట్టారు. అక్కడికి వెళ్ళి హృద్రోగ నిపుణునితో ఉపచారం చేయించుకోవాలని సంకల్పించారు. ఆకాలంలో నా ఆరోగ్యం కూడా బాగుండలేదు. కొద్దిరోజుల్లో నాకు రెండో కాన్పుకానుంది. పసిగుడ్డు జయను నన్నూ ఈ స్థితిలో వదలి వెళ్ళటానికి బాధపడ్డారు. ఎప్పుడైనా పరదేశం వెళ్ళాలంటే యిల్లు బయలుదేరే ముందు నాపైన వాత్సల్యం ప్రదర్శించటం మరచేవారుకాదు. బొంబాయివెళ్లాల్సిన సామానుతీసుకొని కూలీ వెళ్ళాడు. అతణ్ణి వెంటనే అనుసరించలేక పోయారు. ఎంతో మథనపడుతూ నా భుజాలపై తన రెండుచేతులు ఆన్చి కొంతసేపు మౌనంగా నిలిచారు. ఆయన కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. గొంతు బొంగురు పోయింది. అతి కష్టంగా - "పునర్దర్శనం అవుతుందో లేదో రాణీ. జాగ్రతగా వుండాలి. నీ శరీరాన్ని కనిపెట్టుకో" అన్నారు. కళ్ళనీళ్ళు తుడుస్తూ బయలుదేరారు.

బొంబాయిలో మూడువారాలపాటు వుండి ఉపచారం చేయించుకొని సంతోషంతో యిల్లు చేరి మమ్మల్ని తీసుకొని ఢిల్లీకి బయలుదేరారు. అక్కడ 1955 జనవరి 31 వ తేదీన మా కుమారుడు జేతా జన్మించాడు.

1958 శీతాకాలంలో మసూరీలోని యిల్లు అమ్మేసి అమృతసర్ వెళ్లాం. అక్కడ పండిట్‌జీకి ముఖ్యస్నేహితుడైన స్వామీజీవద్ద వుంటున్నాము. అప్పుడే బహుశా నేను జీవితంలో మొదటిసారిగా తీవ్రంగా వ్యాధికి గురయ్యాను. 8 దినములవరకు వరుసగా 103, 104 డిగ్రీల జ్వరంవుండేది. కొన్ని ఇతర జబ్బులు కూడా సంభవించాయి. నా పరిస్థితి ఆందోళనకరంగా వుంది. పండిట్‌జీ పనిపాటలు మానేసి నా తలగడ వైపు కూర్చునేవారు. నాకుస్మృతి వుండేది కాదు. ఒకరాత్రి అంతా అపస్మారకపు వాగుడు సాగించాను. మరునాడు కొంచెం తెలివి వచ్చింది. ఆయన టీ త్రాగటానికి స్వామీజీవద్దకువెళ్ళి వెంటనే గంభీరంగా తిరిగి వచ్చారు. జ్వరంతో కాలుతున్న నా శరీరాన్ని రెండుచేతులా వాటేసుకొని వెక్కి వెక్కి యేడ్చారు. "నీవు బ్రతకాలి రాణీ. నీకేమైనా కూడితే అమాయకులిద్దరు పిల్లల గతేంకాను? నేనా ముసలివాణ్ని. నా బ్రతుకు నమ్మకంలేదు. నీవు మనపిల్లలకోసం బ్రతకాలి. నీయీ దశ చూచి నాగుండె పగిలిపోతోంది. నన్ను క్షమించు" అన్నారు.

ఎంతో కష్టంగా ఊరడిల్లారు. "ఆమె బ్రతుకుతుందనే ఆశలేదు. త్వరగా తీసుకు వెళ్ళడం మంచిద"ని డాక్టరు అన్నట్లు నాకు తరువాత తెలిసింది.

ఆరోజుల్లో ఆయన డైరీలో ఇలా వ్రాసుకున్నారు.

24 ఫిబ్రవరి 1958 ". .అస్వస్థం ప్రియాయాః".

25 ఫిబ్రవరి 1958 "...ప్రేయస్యాం అస్వాస్థ్యం అద్యాపి"

26 ఫిబ్రవరి 1958 "కమలాఽద్యాఽపి భృశం పీడితా"

27 ఫిబ్రవరి 58 "...జ్వరః పరాంకోటింగతః. అహర్నిశం తప్తం తస్యాః శరీరమ్. చికిత్సాలయే ప్రేషణీయ మిత్యపి మనస్యాగతమ్"

28 ఫిబ్రవరి 58 ". కమలా యా జ్వరో రాత్రౌ 103 తోఽప్యధికః ఇతి ఖేదావహమ్."

1 మార్చి 58 '...అపరాహ్ణే జ్వరాధిక్యం 103 తోఽప్యధికమ్, అధిక రక్తస్రావేణ శరీరదౌర్బల్యం మపి .. అనిష్టకరమపి భవతి కదాచిత్ తేన మే మనః ఆతంకితమ్."

2 మార్చి 58 "...అద్య తస్యా జ్వరః ప్రియాయాః అస్వాస్థ్యం మనః సర్వథా."

సరే. పిల్లల అదృష్టం వల్లనో స్వామీజీ పర్యవేక్షణ వల్లనో నా ప్రాణప్రదాతయైన అనంత స్నేహం వల్లనో మరునాటినుండి నా జ్వరం తగ్గ నారంభించింది.

సింహళంలో వున్న కాలంలో "పాళీకావ్యధార" వ్రాస్తున్నారు. ఆ రచన సాగించుటకు సంపూర్ణ త్రిపిటకము మరియు జాతక కథలు చదవాల్సివచ్చింది. ఆ రోజుల్లోనే 23-4-59 నాటి ఉత్తరంలో యిలా వ్రాశారు.

"...పాళీకావ్యధార కొరకు వేస్సంతర జాతక కథలు పైపు చేస్తున్నాను. జాలీ కృష్ణా అన్నా చెల్లెలను శివరాజు ఒకానొక యాచక బ్రాహ్మణునికి దానం చేస్తాడు. ఆ పిల్లలిద్దరు పసివాళ్ళు. తండ్రితో '...నాన్నా, అమ్మ వచ్చాక మమ్మల్ని ఇచ్చేద్దువుగాని' అంటారు. అయితే వ్యాసం జరిగేదిగదూ. తిరిగి అంటారు: "ఇవిగో మా పిడుగులు, గుజ్జుల బలం వీనితో మేము ఆడుకొనేవాళ్ళం. దీన్ని అమ్మకు యిచ్చేయ్. దీనితో ఆమె సంతోషిస్తుంది" నేను కన్నీరాపుకోవటం కష్టమైపోయింది.

ఒక్కపాటిగాదు: ఎన్నోసార్లు ఈ భావోద్రేకంలో జయాజేతలు గుర్తుకొచ్చి వుండాలి. అక్కడ (గాథలలో) జాలీ పెద్దవాడు, కృష్ణా చిన్నది. ఎక్కువగా జాలీ మాట్లాడాడు.

"నాకూ జాలీ కృష్ణలున్నారు. నేను వారిని సొంతగా ప్రేమిస్తున్నాను. జబ్బుగావున్న వార్త తెలిసి మనస్సు వికలమైపోయింది. వారు కోలుకొంటున్న సంగతి ప్రతిదినం తెలుపుతూ వుండాలి . . ."

ఆ ఉత్తరం వ్రాస్తున్నప్పుడు ఆయన కన్నీళ్లు రాలి పడివుంటాయి. కనుకనే ఆ ఉత్తరంలో ఎన్నో మరకలున్నాయి.

ఆ యేడేవరికాలంలో యిద్దరు పిల్లల్ని తీసుకొని నేను ఆయనవద్దకు శ్రీలంక వెళ్ళాను. అప్పటికి యింకా "పాళీకావ్యధార" వ్రాస్తూనే వున్నారు. ఒకనాడు జయను, జేతను నన్నూ కూర్చుండబెట్టి "వేస్సంతర జాతక" చదివి వినుపించసాగారు. జాలీకృష్ణ ప్రసంగం రాగానే ఆయన ముఖం ఎర్రబారింది. గొంతు బొంగురు పోయింది. కళ్లనీళ్లు జలజలా రాలాయి. ముందు చదవలేకపోయారు. ఆయన పరిస్థితిని చూచిన నా హృదయం వర్ణనాతీతంగా పరితపించింది. నేనే కాదు పిల్లలుకూడా పరితపించారు. నేను అతికష్టంగా ఆయన్నుఓదారుస్తూ "మనస్సును యింత బలహీనపరిస్తే పనులెలా గడుస్తాయి. ధైర్యంతో ముందుకు సాగాలి. మీ కిప్పుడేమీ బాధ లేదు. చాలా కాలం వరకు మీరు మన "జాలీ కృష్ణ"లతో కలిసి యుండగలరు." అన్నాను.

మహాపండితుడువిధిగా భయపీడితుడు కావచ్చు. మంచి కోమల హృదయుడైన ఏ తండ్రిపైనైనా దీని ప్రభావం యెంతో వుంటుంది. బయటికి ధీరుడు గంభీరుడుగా కనుపించినప్పటికీ ఆయన హృదయంలో అంతులేని ప్రేమ వుండేది. జీవితకాలంలో ఎప్పుడూ ఏ ద్వంద్వం లేదా ఎన్నో ఆపదలను నవ్వుతూ ఎదిరించారు. అలాంటి మహాపండితుడు తన చివరి జీవిత కాలంలోని ఏణ్ణర్థం పాటు ప్రతినిత్యం ఏడుస్తూ గడిపారు. కన్నీరు కార్చారు.

అప్పంపేట

అప్పంపేటలో మార్చి 6 వ తేదీన శ్రీ లక్ష్మారెడ్డి నాయకత్వాన కలిసుంది సత్యాగ్రహం చేశారు.

గుజరాతీ కథ

జీవితపు లోతులు

మూలం: మన్సుఖ్ లాల్ మేఠియా

అనువాదం: శ్రీ కాజ సుబ్బారావు

బొంబాయి సెంట్రల్‌లో బయలుదేరిన సౌరాష్ట్ర మెయిల్ దాదరు వచ్చే సరికే దానినిండా జనం అయింది. ప్రయాణికులతో క్రిక్కిరిసిన పెట్టెలను తసుకో మంటూ ఈడ్చుకొచ్చి ఉస్సురు మంటూ ఆగిపోయింది.

మూడవ తరగతి పెట్టెల్లో ఇదివరకే కూర్చున్న జనం లోపల గడ్డు బిగించి బయట ప్రయాణికులను తరిమి కొట్టుతున్నారు. ఎవరొచ్చి ఎంత మొత్తుకున్నా తలుపులు తెరవటం లేదు. చెదిరిపోయిన అడవి గొర్రెల్లా ప్రయాణికులు ఒక పెట్టెనుంచి మరొక పెట్టె దగ్గరకు హడావుడిగా పరుగెత్తుతున్నారు. రైలులోపలి ప్రయాణికులు రైలు బయటవారిని శత్రు మూకలుగా చిత్రించుకొని అప్రమత్తులై ఉన్నారు. దిక్కు తోచక బరువులతో, భార్యలతో, పసి పాపలతో దిక్కు దిక్కు మంటూ రైలు తప్పి పోతుందన్న ఆందోళనతో ఆవేదనతో ఆ పెట్టెనుండి ఈ పెట్టెకు, ఈ పెట్టెనుంచి ఆ పెట్టెకు అర్థరహితంగా తిరుగుతున్నారు బయట ప్రయాణికులు.

గోమ్లి నెత్తిమీద గోతం బస్తా నాలుగు మూటల బరువుంటుంది, షాంటూ కొందర పెడుతు ముందు నడుస్తుంటే గోమ్లి గొణుక్కుంటూ పరుగెత్తుతోంది భారంగా అతని వెంట. ప్రతి పెట్టెదగ్గర అదర గొడుతున్నాడు. లోపలిజనం: "చోటులేదు, ప్రక్క పెట్టెకిపో." షాంటూకు ఆశ్చర్యమేసింది. వాళ్ళగతి ఏమి గావాలి? లోపల కూర్చున్న జనం మానవులు లేనా? అయితే తోటి మానవులను ఇంత నిర్దయగా నిర్దాక్షిణ్యంతో చూస్తారెందుకు? పశువుల్లా ప్రవర్తిస్తారెందుకు? "ఇంతటి పెద్ద రైలులో మా యిద్దరికీ నిలబడ్డానికైనా కొన్ని అంగుళాల జాగా కూడా లేదా" షాంటూ అనుకొన్నాడు.

"కట్లు తెంచుకొని పరాయి పొలాల్లో పడి పైరు నాశనం చేసే పశువులను మా గ్రామంలో బందిలిదొడ్లో పెడ్తారు. దాని యజమాని వచ్చి బందీ చెల్లిస్తే తప్ప వాటిని వదలరు. ఆ చతుష్పాద జంతువులకు శిక్షగా దేనికైతే [illegible] గలగుతున్నవో దానికి గూడా మానవులైన మేము నోచుకోలేము." నిట్టూర్చాడు షాంటూ, "ఈ ద్విపాద జంతువులు చేసినపాపమేమిటో"

ద్విపాద చతుష్పాద జంతువులను గూర్చిన మెట్టవేదాంతాన్ని నెమరవేసుకొంటూ నడుస్తుంటే హఠాత్తుగా షాంటూ కాలు జారింది. గోంబీ చెయ్యి పట్టుకున్నాడు తప్పున. తెప్పరిల్లి చూసేసరికి ఇద్దరూ రైలుదాటి ప్లాటుఫారం దాటి చివరకు వచ్చినట్లు గమనించారు. షాంటూకు భయమేసింది. వెంటనే ఒక ఆలోచన తట్టింది. గోమ్లి చెయ్యి పట్టుకొని మెల్లగా పట్టాలను దాటి అటుపెట్టె అవతలవైపు చేరారు.

కష్టాలన్నీ ఒకేసారి దెబ్బతియ్యకుండా వచ్చినట్లే మెరుపులా ఒక్కొకసారి మాయమవుతుంటాయి. అటుపెట్టె అవతలి తలుపు సగం తెరుచుకొని వాళ్ళను ఆహ్వానిస్తున్నట్లుంది. షాంటూ ఆలోచిస్తూ కూర్చోక వెంటనే మెట్లు పాకి పెట్టెలోకి దూరబోయాడు. ఒక్కసారి చెయ్యిగొంతుకు అడిచాయి. "జాగా లేదు. మరొక పెట్టె చూసుకో."

"అయ్యా దయచూపండి. కడుపేదవాళ్లం." ప్రాధేయపడ్డాడు షాంటూ.

బాగుంది! అసలే గొరిమూకే సందుగూడా లేక మేము చస్తుంటే మధ్య నీవొకడివా!" పెట్లు పెట్లు అరిచారు లోజనం.

"దాదా, దయచూపాలి. . . . ."

"ఏమిటయ్యా, ఏ పనేది? మా నెత్తినెక్కి తొక్కటానికి తెచ్చిపెట్టుకో మంటావా విన్నవా? అసలే గొర్రెలా ఇరుక్కు చస్తుంటే."

"మేము కలిసికడ్తే ఇలానే నిలబడగలం. కూర్చోము. ఉండిపోతాం పేదలం."

"ఎక్కడయ్యా నిలబడేది? మా నెత్తినా?"

అతను బ్రతిమిలాడుతున్నాడు. వాళ్ళు వెకిర కొట్టుకున్నారు. గోమ్లి గోనె సంచితో మెల్లగా లోపలకు దూరింది. షాంటూ ఆమెకు చేయూత నిచ్చి పైకి లాగాడు. లోపలి జనం విస్తుపోయి చూస్తూ కూర్చోక తప్పలేదు. ఎలాగో లోపలి వచ్చాడు కాబట్టి సంతాపమో క్రోధం గూడా మారింది

"ఎలాగోలా తోసుకొచ్చారు. బాగానే వుంది. ముందు అతనుపు తేసి అక్కడే నిలబడి మరెవ్వర్ని రానీయకుండా చూడండి." స్వరమాయించారు.

దొర్ఠ దోశ వ్యవహారముంటే ఇదే గాబోలు!" ఎవరో మూలిగారు.

'మెట్ల మూర్చే సందుంటే చాలు ఒకవలంకా దూరుస్తారు." మరొకరు గొణిగారు.

• • •

గోమ్లి నెత్తిమీది గోనెసంచి బరువుతో మెడ విరిగిపోతోంది. ఎద్దు బండికి బరువు వేస్తున్నప్పుడు మెడ విరుసుకుపోయి ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఎద్దులా వుంది ఆమె పరిస్థితి.

ఇంతలో ఒక వృద్ధ వనితకు గోమ్లిమీద అమాంతం జాలిపుట్టింది. "పాపం యింకా ఆ బరువుతో ఎంతసేపని నిలబడతా? మూట దించుకొని తేలికపడు" అన్నది.

"నిజమే, ఎలాగో సర్దుకుందాం. బరువు దించుకో" మరొక స్త్రీ

"అంతేలే తల్లి, సీటు జాగా దొరకకుంగా సీమూటకు దొరక్కపోతుందా: ఏదో గొర్ల మందలా ఇరుక్కు ఎటుండాం, కాకపోతే ఈ ప్రయాణాలు సుఖానికా?" అందుకొన్నది మరొక మగువ.

వారంతా ఆవిధంగా అంటుంటే ఒక పెద్ద మనిషి లేచి "అవును మీరన్నదే సమంజసం. ఆమెమాత్రం మనలాంటి మనిషే గదా" సెల విచ్చాడు.

ఆ పెద్దమనిషి ఒక సత్యసత్యాన్ని నిరూపించినట్లు మిగతావాళ్లంతా అవును అన్నారు. అంతవరకూ గోమ్లిగూడా ఒక మానవ మాత్రురాలేననే భావంవారిలో ఒకరికీ కలగలేదు.

గోమ్లి బరువును దించి గట్టిగా ఊపిరి తీసి వదిలింది. ఆమె శరీరం తేలికపడింది.

మెయిల్ ధనధనమని శబ్దంచేస్తూ స్టేషన్ తర్వాత స్టేషన్ను దాటుతూ ఇనుపపట్టాలమీద విసురుగా దూసుకుపోతోంది. భారతదేశం రాష్ట్రీయ స్వపరిపాలననుంచి క్రమంగా క్రమ క్రమంగా పురోగమించి పూర్తి స్వాతంత్ర్యం పొందినట్లుగా గోమ్లిగూడా అంచెలవారీగా చివరకు కూర్చోటానికి అనుమతి పొందింది.

"అలా నిలువుకాళ్ళమీద ఎంతకాలమని నిలబడ్తావు? పిక్కలు పీక్కోకట్టంలా? కాసేపు ఆ మూటమీదే కూర్చో" అన్నారు.

'ఏమిటో చెప్తారు: మనమంతా మానవులం సమానులం. మనందరిలో ఉండే రక్తం ఒకటి గాదా?" మరొకరు ప్రవచించారు.

క్షణంలో ఆ పెట్టెలోని వాతావరణం మారిపోయింది. 'స్వాతంత్ర్యం సమానత్వం' అనే మాటలతో పెట్టె పలుమూలలు నిండి పోయింది కానీ లోపించిన దల్లా కీర్తిశేషులు వెండెల్ విల్కీ చెప్పిన సర్వమానవ సౌభ్రాతృత్వం మాత్రమే!

తోటి మానవులు చూపిన ఆదరణకు తబ్బిబ్బులైనాడు షాంటూ, మెల్లగా మోచేతులతో దారిచేసుకుంటూ పెట్టె మధ్యలోకి నెట్టుకెళ్ళాడు. గోమ్లిగూడా గోతం మూటమీద నిశ్చింతగా కూర్చుంది. ఇంతలో ఎంతమార్పు? క్షణం క్రిందట అడవి జంతువులకంటే హీనంగా చూడబడ్డారు! మరి ఇప్పుడో? ఆ తరిమికొట్టి నిరసించిన మానవుల మధ్యనే తమకు చోటు దొరికింది. తాము జంతుపంక్తి కాదనే ధైర్యం చిక్కింది వారికి! ఏదో మానవత్వంలాంటిది, ఇంకా ఈ ప్రపంచాన్ని పట్టుకొని ఊగులాడుతునే ఉన్నట్లుంది!!

• • •

మెయిల్ పాల్ఘర్ స్టేషనులో ఆగింది. షాంటూ గోమ్లిలు ఎక్కిన పాకిరింటాసే ఒక టికెట్ కలెక్టరు ప్రవేశించాడు. చేతిలో పెన్సలుంది. షాంటూ భయంతో వణికిపోయాడు. మెల్లగా మరికొంత లోపలికి జనం మాటున తప్పుకున్నాడు. టికెట్ కలెక్టరు రావడంతోనే 'టికెట్' అంటూ గోమ్లిని అడిగాడు.

గోమ్లి గుండె మిటకరించింది. గోనె సంచి మీదనుంచి లేచి నిలబడింది, పచ్చని పచ్చలు కళ్ళముందు నృత్యంచేయటంమొదలుపెట్టాయి.

"టికెట్! టికెట్! ఏదీ టికెట్" అరిచాడు సాహెబ్ అధికార స్వరంతో.

'టిక్కెట్టా? బాబూ!... మేము... కొనలేదు." సిగ్గువిడిచి నిజం ఒప్పుకొంది గోమ్లి. "టిక్కెట్ కొనే తాహతేవుంటే ఉన్న ఊరు వదిలి ఇలా ఎందుకు పారి పోతాం?" అన్నది దీనంగా.

షాంటూ ఇంకా జనంలోకి మరుగులోకి పోతున్నాడు

"అయితే ఇప్పుడు డబ్బు కట్టు" అంటూ కోటుజేబులోనుంచి పుస్తకం పైకి తీశాడు టికెట్ కలెక్టరు.

"అయ్యా, ఆడదాన్ని డబ్బు యాడతేను? అదంతా మొగోడి దగ్గర .."

'ఎక్కడ? ఏడి నీ మొగుడు?"

"అదుగో! మొద్దులా ఆ మధ్యలో నిలబడి" గోమ్లి చూపించింది. షాంటూ ఇంకా తప్పుకు పోవటానికి ప్రయత్నిస్తున్నాడు. టికెట్ కలెక్టరు షాంటూ వెంటబడ్డాడు.

"టిక్కెట్ లేకుండా బండి యెక్కొద్దని నెత్తిన నోరెట్టుకొని అరిచినా వింటేనా! ఆ దిక్కుమాలోడు వచ్చి ప్రాణం తీస్తాడని చెప్పినా వినుకుంటేనా?" గోమ్లి విసుక్కుంది. "ఇప్పుడు మాయరోగం కుదిరింది, చెప్పుకో అతిగాడికి ఏం చెప్పుకుంటావో?"

టిక్కెట్ కలెక్టర్ను ఉద్దేశించి ఆమె అన్న మాటలకు పెట్టెలో జనం ఫక్కున నవ్వారు.

షాంటూ దొంగలా దాక్కోటానికి ప్రయత్నిస్తున్నాడు. టికెటు కలెక్టరు వెంబడించి చెయ్యి పట్టుకున్నాడు.

"ఆ మనిషికేది సీం చేస్తావో చెప్పు..." గోమ్లి దబాయింపునే ఉంది

"ఆమె నీకే మౌతుంది?" టికెట్ కలెక్టరు అడిగాడు. ఎవరూ ఊహించరాని విధంగా షాంటూ ఉలిక్కి పడ్డాడు.

అలాంటి ప్రశ్నకు ఒకటే సమాధానం. కానీ ప్రపంచంలో మానవులకు తప్ప మరొకరికి చేతగాని పీనాసి సీనంగా ప్రవర్తించాడు షాంటూ. ఆమె తన భార్యేనని చెప్పుకోటానికి నిరాకరించాడు. భయపడ్డాడు. "ఆమెవరో నాకుతెలియదండీ." అన్నాడు సిగ్గువిడిచి.

గోమ్లి తన చెవులను తనే నమ్మలేక పోయింది. కోపంతో మండి పోయింది. తను వెల్లా కంపించింది. "సిగ్గు లేదూ? దుర మార్గుడా! నేను నీ పెళ్ళాన్ని కాక తల్లినా?" అరిచింది.

ప్రయాణికులంతా చేష్టలుడిగి చోద్యంగా చూస్తున్నారు.

• • •

షాంటూకు మతిపోయి చాలకాలమైంది. దిక్కుతోచక గడిబిడి ఆడుతున్నాడు. గోమ్లి అరుపులకు మరింత విసుగుకుపోయాడు, "ఇక నోర్ముయ్. ఎవరన్నావింటే నవ్వుతారు. ఇలా దునపడి నా భార్యనని చెప్పుకుంటున్నావా? సిగ్గులేకపోతేసరి!" చీదరించాడు

ఆ మాటలకు గోమ్లి ఉద్రిక్తురాలై ఆమె కళ్లు రంగు మారాయి. కోపంతో గొంతు పూడుకొని మాటరాలేదు. గింజుకొంది. ఒక్క ఉదుటన అతని ఎదుటకు దూకి రెండుచేతులతో అతని చెక్కిళ్లు తవిరి. "ఇంత చేటు ఇడిచేసావే? ఏరికి ఎందా? మీసంగల మొగోడివేనా? కట్టుకున్న భార్యనేకాదంటావా?" అన్నది హేళనగా.

షాంటూ మూగవోయాడు.

టిక్కెట్ కలెక్టరుకు కథంతా అర్థమైంది. "ఇదిగో! వెధవ్వేషాలు వేయక ముందు డబ్బు కట్టు" దబాయించాడు.

డబ్బు! డబ్బు!! ఎక్కడిది డబ్బు? ఇంకా ఆ మాత్రం అర్థంగాలా? అసలు ఇంత వైద్యానికి ఎందుకు దిగాడు? డబ్బులేనందువల్లగాదా? సంపాదించలేక పోవటంవల్ల గాదా? డబ్బు సంపాదించగల మొగాడైతే అందరిలా టికెట్ ఎందుకు కొనడు? ఎరికి పందలా ఎందుకు ప్రవర్తిస్తాడు?

టికెట్ కలెక్టరు ఒక క్షణం, అధికారం ఎక్కువైంది. షాంటూ ఇరకాటంలో పడ్డాడు. గతిలేక గోమ్లిమీద తిరగబడ్డాడు. "ఛీ ముండా! నీవూ ఆడదానివేనా? ఇడిచేసిన ముండవు ఇంత సులభంగా మొగుణ్ణి తెచ్చుకుందామనుకున్నావా?" మొదిగాడు.

ఈ మాటలు ఎలా అనగలిగాడో, అతనికే తెలియదు. గోమ్లి నిప్పులు కక్కుతుంటే సాహెబ్ వైపు తిరిగి 'అయ్యా! ఇలాంటి కులటను నేను ఎక్కడా చూడలేదు. తన దగ్గర డబ్బు లేదని నన్ను అడ్డం పెట్టుకోవాలని చూస్తోంది" అన్నాడు ఫిర్యాదు చేస్తూ.

అంతే. కన్నుమూసి కన్నుతెరిచే లోగా షాంటూ గిర్రున కొట్టుకుని అవతలి బల్లమీదపడ్డాడు. గోమ్లికాలు యథాస్థానంలో చేర్చి బుసలు కొట్టోంది.

అక్కడివారంతా కొయ్యబొమ్మల్లా చూస్తూ కూర్చున్నారు.

"అయ్యా! చూడారా ఈ ఆడదాని అఘాయిత్యం. మొగవాణ్ణనే ఆలోచనకూడా లేకుండా ఎలా తన్నిందో! మాటలతోనే దానికి మొగుణ్ణి అవుతానా? ఎంత సాహసమో గమనించారా" షాంటూ తన వాదన నెగ్గించుకోవాలనే కాంక్షతో అన్నాడు.

గోమ్లి కోపం దుఃఖంగా మారింది. వెలయేరులా పొంగివస్తున్న కన్నీటిని పమిట కొంగుతో తుడుచుకొంటూ 'ఇద్దరం అబద్ధమే చెప్పవచ్చు. కానీ... నా కడుపులో వున్న ఈ మూడవ ప్రాణిని ఎలా కాదంటావు? ఆ జీవి అసత్యం ఎలా చెపుతుంది?" అన్నది. "నీవే నా భర్తవు కావంటే నాగతి ఏంకావాలి? నాకు దిక్కెవరు? నేను ఎందుకు బ్రతకాలి?" కన్నీరు కట్టలు తెంచుకొంది.

టికెట్ కలెక్టరు పుస్తకాన్ని పెన్సలును జేబులోకి నెట్టేశాడు. అతని మనసు కలత చెందింది. మరెవ్వర్నీ టికెట్ అడగడానికి మనస్కరించలేదు. మరొక పెట్టెలోకిగూడా పోలేదు. తీవ్రంగా గాయపడిన గోమ్లి స్త్రీత్వం అతని హృదయాన్ని కలవరపెట్టింది.

తెల్లవారింది. రైలు శబ్దంచేస్తూ బ్రిడ్జిమీదుగా పరుగెత్తుతోంది. టికెట్ కలెక్టరు కిటికీలోనుంచి బయటకు చూశాడు. నది ఒడ్డున రెండు కొంగలు నిలబడి ఉన్నాయి. ఒక కొంగ మరొక దాని ముక్కుకు ఆహారాన్ని అందిస్తోంది.

టికెట్ కలెక్టరు నిట్టూర్చి ముఖం లోపలికి పెట్టి కూర్చున్నాడు.

స్వీకారం

తృతీయ ఆం. ప్ర. సినిమా ప్రేక్షక మహాసభలు
సంచిక - సావనీర్ (1964)
వెల రూపాయి.
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ ఫాన్స్ అసోసియేషన్, విజయవాడ - 2

• • •

శ్రీ శంకరాచార్య
రచయిత: శ్రీ పురాణపండ కామేశ్వరరావు
వెల రు 1-50
ప్రచురణ: పురాణపండ "చిత్ర"
రాజమండ్రి - విక్రమహాలు
తూర్పుగోదావరిజిల్లా

• • •

జాగృతి (నాటిక)
రచయిత: శ్రీ కొడాలి గోపాలరావు
వెల: రు 2-00
ప్రచురణ: ఆంధ్రరత్నబుక్ డిపో, తెనాలి 2

• • •

అగ్నిశిఖలు - మంచుజడులు
(కవిత)
రచయిత: శ్రీ కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు
వెల: రు. 2.00
ప్రచురణ: అమర సాహితి,
14-3-112 గోషామహల్, హైద్రాబాద్.

బాలల కథల, చిత్రలేఖన పోటీలు

విజయవాడ, మార్చి 6

విజయవాడలోని యూత్ కల్చరల్ అసోసియేషన్ (ప్రకాశ్ నగర్) ఆధ్వర్యాన బాలలకు కథల, చిత్రలేఖన పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలు రెండు విభాగాలుగా 8-12, 13-16 సం॥ల వయస్సుల మధ్య జరుగుతాయి. పోటీకి పంపే కథలు స్వంత రచనలయి కాగితానికి ఒక వైపునే సిరాతో వ్రాయాలి. చిత్రలేఖన పోటీకి పంపే చిత్రాలు ఇండియన్ యింకుతోగాని వాటర్ కలర్సుతోగాని, క్రేయాన్సుతోగాని వేయవచ్చును. ప్రతిఒక్కరూ కథలు, చిత్రలేఖన పోటీలు రెంటిలోనూ పాల్గొనవచ్చును. పోటీలకు ప్రవేశ రుసుములేదు.

పోటీకి పంపే చిత్రాలు కథలు మార్చి 25 వ తేదీ లోగా 'కార్యదర్శి, యూత్ కల్చరల్ అసోసియేషన్, ప్రకాశ్ నగర్, విజయవాడ-2"కు చేరాలి.

బహుమతులు ఏప్రియల్ నెలలో జరిగే అసోసియేషన్ వార్షిక సమావేశంలో పంచి పెడతారు.

కేప్ వెర్డీ ప్రజా పోరాటం

(3 వ పేజీ తరువాయి)

ఈ రెండు దేశాల ప్రజలను వేరుగా వుంచడం పోర్చుగీసు వలసపాలకుల రాజనీతి. నేడు పోరాటంలో ఈ రెండు దేశాలు చూపుతున్న ఐక్యత వలన పాలకుల వ్యూహానికి భంగం కల్గించి వారికి చికాకు పరుచుతోంది.

ఐక్య ఉద్యమం

కేప్ వెర్డీ దీవులలో పెద్ద సంఖ్యలో సైన్యాలు, గూఢచారులూ ఉండటమే, జాతీయస్వాతంత్ర్య పోరాట తీవ్రస్థాయిని తెలియచేస్తోంది.

ఇతర వలస దేశాలలోవలెనే, వెర్డీప్రజల జాతీయ స్వాతంత్ర్య ఉద్యమం రాజకీయ స్వాతంత్ర్యం కొరకు మాత్రమేగాక, ఆర్థిక సామాజిక న్యాయాలకోసంకూడా కొనసాగుతూ వుంది.

గతంలో ఇక్కడ రైతుల తిరుగుబాట్లు, కార్మిక సమ్మెలు జరిగాయి. తమ హక్కులను సాధించుకొనడానికి, దోపిడీని ఎదిరించేందుకు ఇవి జరిగాయి. ఈ పోరాటాలు తుపాకులతో నిర్దాక్షిణ్యంగా అణచివేయబడ్డాయి.

పోర్చుగీస్ గూఢచారులు (పైడ్) చేసే అమానుషకృత్యాలకు అంతులేదు. శాంతియుతంగా ఉన్న ప్రదర్శకులపై కూడా వారు హింసాకాండను ప్రదర్శించుతున్నారు. వలస దోపిడీ అనే ఎవిగిపోతున్న తమబోటును కాపాడుకోడానికి పోర్చుగీస్ అధికారులు నానా తంటాలు పడుతున్నారు. జాతీయ వాదుల్ని వేటాడుతున్నారు. ఇళ్ళపై దాడిచేస్తున్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ సెన్సార్ చేస్తున్నారు. ఓడరేవుకువస్తున్న ప్రతి ఓడనూ, ప్రతికేప్ వెర్డీ వాసిని సోదా చేస్తున్నారు. అనేకమందిని టర్రఫాల్ కాన్సెంట్రేషన్ క్యాంపుకు పంపుతున్నారు.

కేప్ వెర్డీ దేశభక్తులను పోర్చుగీసు గూఢచారులు వేటాడటం, ఈ దీవులకు మాత్రమే పరిమితమైలేదు. లిస్బన్ లోని విద్యార్థులలో కేపవెర్డియా యువకులను అనేక మందిని అరెస్టుచేశారు. దేశభక్తియుత కార్యకలాపాలకు గాను వీరు అరెస్టు చేయబడ్డారు. వీరి హింసాకృత్యాలనుండి బయట పడటానికై అనేక మంది విద్యార్థులు యూరప్ లోని పలుప్రాంతాలకు పారిపోతున్నారు. అక్కడినుండి, మాతృదేశంలో జరుగుతున్న పోరాటానికి సహాయ పడుతున్నారు.

కేప్ వెర్డీ ప్రజలు కొద్దిమందే కాని వారిని పీడించే పాలకులు రాక్షసులు. అందుచేత ఆ ప్రజలు సాగించే పోరాటం [illegible]. ఆ కారణంవల్ల కష్టమైనదికూడా. అయినప్పటికీ, శతాబ్దాలుగా తమను పీడించుతున్న పాలకుల తుదముట్టించడానికి వారు కృతనిశ్చయులైఉన్నారు. ఆఫ్రికా ప్రజలలో అధిక సంఖ్యాకులు ఇప్పటికే నూతన జీవితాన్ని ప్రారంభించారు. అలాంటి నూతన జీవితంలో - సుఖ సంపదలలో కూడిన జీవితంలో - భాగస్వాములు కావడానికి కృతనిశ్చయులయ్యారు.

ఇథియోపియా - సోమాలియా
సరిహద్దులో తిరిగి పోరు

అడ్డిస్ అబాబా, మార్చి 6

ఇథియోపియా - సోమాలియా సరిహద్దులో తిరిగి పోరాటం ప్రారంభమైనట్లు నేడిక్కడ తెలియ వచ్చింది.

6 వ తేదీ రాత్రి సరిహద్దులో ఒకచోట సోమాలియా సైనికులు తమవారిపై కాల్పులు జరుపగా తిరిగి తమ సైనికులు కాల్చవలసి వచ్చిందని ఇథియోపియా అధికార వర్గాలవారు చెబుతున్నారు.

మల్టి కాంప్లెక్స్
ఆయుర్వేద ఇంజక్షన్
నరముల బలహీనతకు, అనేకరకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు రామబాణము. 10 మి. లి. వయలు రు 3-50. పోస్టేజి రు 1-30
ఇండియన్ మెడిసన్ హౌస్
విజయవాడ 2

'ప్రభ పెన్సు'
మేము
ప్లాస్టిక్ ఫౌంటెన్ పెన్స్
తయారుచేయు నూతన యంత్ర పరికరాలను స్థాపించినామనే శుభవార్త తెలుపుటకు సంతోషించుచున్నాము.
ప్రసాద్ పెన్ వర్క్సు
తెనాలి. (ఆ. ప్ర.)

టెండరు నోటీసు

రేపల్లె తాలూకా కాపూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని యీదిగువ తెల్పిన పనులకు సీలువేయబడిన టెండర్లు కాపూరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని ది 17-3-64 తేదీ సాయంత్రం 4 గంటలవరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4½ గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు ఫారముతో డిపాజిటు చెల్లించిన రశీదు జతపరచవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయువేళలందు తెలుసుకోవచ్చును

నెం	పని వివరం	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావతు
1.	కాపూరు తూర్పుడొంకకు మెటలువేయుట.	రు. 10 000	రు. 500
2.	దాకలిపాలెం బజారుకు కల్వర్టు వేయుట.	రు. 1,050	రు. 55
3	నూతివారి బజారుకు మట్టితోలుట.	రు. 270	రు. 15
4	మంగలివారి బజారుకు మెటలువేయుటకు.	రు. 1,930	రు. 100

(Sd) యం. ఆదినారాయణ,
కార్యనిర్వాహకోద్యోగి, కాపూరు పంచాయతీ, 4-3-64.

సినిమా

సగీనా ఫిలింస్ "దుల్హాదుల్హన్"లో సాధన

దుల్హా దుల్హన్

(పెండ్లికొడుకు – పెండ్లికుమార్తె)

స్మృతి రాహిత్యంవల్ల కానీ, ఇతర కారణాలవల్ల కాని సాధారణంగా పురుషుతే స్త్రీని నిరాకరించడాన్ని మనం చూస్తున్నాం. ఈసారి స్మృతితప్పిన స్తితిలో జరిగిన పెండ్లిని తన కథానాయికచేత ధ్రువఛటర్జీ నిరాకరింప జేయడం ఇందులో చూస్తాం

అయితే ఆరోజుల్లో శకుంతల గర్భవతిగా వున్నా, అది శకుంతలా దుష్యంతుల వివాహానికి సాక్ష్యం కాలేకపోయింది కారణం పురుషుడు స్త్రీని 'కుంట' అని సులభంగా ముద్ర వేయవచ్చు. ప్రస్తుత సందర్భం అలా కాకుండా తన వివాహానికి ఋజువుగా, తిరుగులేని సాక్ష్యంగా, కథానాయికచేత దాన్ని గుర్తింపజేసి ధృవ ఛటర్జీ కథను తీయగా ముగిస్తాడు.

నిర్మాణం సగీనా ఫిలింస్
దర్శకత్వం రవీంద్రదవే
కథ ధ్రువఛటర్జీ
కథా కథనం, సంభాషణలు ఇంద్రరాజ్ ఆనంద్
సంగీతం కల్యాణ్ జీ–ఆనంద్ జీ
ఛాయ: ఎం డబ్ల్యు ముకదమ్
విడుదల వి ఎస్ ఎస్

నటీనటులు సాధన, రాజ్ కపూర్, ఆగా, కె. ఎస్. సింగ్, రాజ్ మెహ్రా, మధుమతి, మృదుల, యూసఫ్ మొదలగువారు.

ఆలిండియారేడియో బొంబాయి కేంద్రంలో గాయకుడు రాజకుమార్ (రాజకపూర్), సినిమాల్లో చిన్నచిన్న వేషాలు వేసే బస్సీ (ఆగా) ఇద్దరూ ఒకే యింటిలో వుంటున్న స్నేహితులు.

తమయజమాని కుమార్తె ఒంటరిగా "ఆసాయంత్రం రైలులో బొంబాయివస్తున్నదనీ, ఆమెకు మంచి హోటలులో గదిచూచిపెట్టి, కొంచెం సాయం చేయాలని రాజ్ కు, అహమ్మదాబాద్ నుండి స్నేహితుడు రమేశ్ తంతి యిచ్చాడు రాజ్ స్టేషన్ లో ఆ అమ్మాయిని కలుసుకుంటాడు, తీరాచూస్తే ఆపిల్ల (సాధన) రైలు టిక్కెట్టుకూడా కొనలేదు, అడిగినప్పుడు మాత్రంముక్తసరిగా జవాబిస్తుంది. తనపేరురేఖ అట. హోటల్ లో వుండనంది అందువల్ల రాజ్ తన ఇంటికే తీసుకొస్తాడు

ఆ పిల్ల అక్కడే బైఠాయించింది మిత్రులిద్దరికీ ఆ పిల్లవాలకం ఆదోలా వుంది.అయినా బొంబాయిలోని ముఖ్య ప్రదేశాలన్నీ రాజ్ రేఖకు చూపించుకొచ్చాడు

అంతలో, తన యజమాని కూతురు బొంబాయి రాలేదని రాజ్ కు జాబు వచ్చింది.

అడిగితే ఆ పిల్ల అక్కడే ఎక్కడేమీ చెప్పదు తన కెవ్వరూ లేరంటుంది. ఒకసారి రైల్లో కూచోబెట్టి రెండోసారి ఏదో తిరునాలవంటి చోట మరిపించి వదలి వచ్చినా ఆ పిల్ల తిరిగి యింట్లో తయారౌతున్నది

ఇరుగుపొరుగు సూటీపోటీ మాటలవల్ల మిత్రులలో అభిప్రాయభేదం వచ్చింది. వెర్రిబొమ్మని ఖండితంగా చెప్పినందున రైలుక్రింద పడబోయింది రేఖను పెళ్ళిచేసుకొని రాజ్, అన్ని చిక్కులూ విడదీశాడు.

దీపావళిరోజున బజారుకు వెళ్ళిన రేఖను, చందా చందా అంటూ ఒకవ్యక్తి వెంబడించాడు ఆమె గాబరాపడి పరుగెత్తగా బస్సుక్రిందపడి గాయపడింది పూర్వం తలకుతగిలిన దెబ్బవల్ల పోయిన స్మృతి తిరిగివచ్చింది ఆమె తన తండ్రిని గుర్తించింది. ఆమె జయపూర్ లోని జాగీర్దార్ కుమార్తె చందా

భార్య కనిపించక విచారిస్తున్న రాజ్, ఆమె జయపూర్ లో వున్నట్లు తెలుసుకొని వెళ్ళతాడు. కాని నిష్ప్రయోజనమైంది.

చందా పెండ్లి నిర్ణయమైంది పెండ్లి కుమార్తెగా అలంకరిస్తున్నప్పుడు ఆమెకు పూర్వ స్మృతులు ముసురుకొంటాయి మూర్ఛిల్లింది.

ఆమెకు నెల తప్పిందని డాక్టర్ జాగీర్దార్ కు చెప్తాడు తండ్రీ కూతుళ్ళు బొంబాయి వస్తారు. రాజ్ ఎక్కడో వెళ్ళిపోయి వున్నాడు. ఆమె అక్కడే స్థిరపడింది. కానుపూ అయింది. తిరిగి దీపావళికి యింటికి వచ్చిన రాజ్, చందాలు కలుసుకుంటారు.

రేఖగా, చందాగా అందాలతార సాధన నటన చాల బాగుంది రేఖగా అమాయకత్వాన్ని చిలిపితనాన్ని అందించింది. చందాగా కోటీశ్వరుల అమ్మాయిలు ఎలా వుంటారో అలా నటించింది. మిత్రులుగా రాజకపూర్, ఆగాలు తమ పాత్రలకు న్యాయం చేశారు

మొదటి అర్ధం సాధారణంగా నవ్వులతో సాగి, రెండో అర్ధంలో కథ గాడిలో పడింది

'హమ్ నే తుమ్ కో ప్యార్ కియాహైజితనా' అనే పాట ఎంతో ముఖ్యమైంది కల్యాణ్ జీ–ఆనంద్ జీ దాన్ని ప్రత్యేకంగా బాగారని వేరే చెప్పనక్కరలేదు అలాగే యుగళగీతం "ముఝేకహ్ తేహైఁ కల్లూ ఖవ్వాల్ తేరా మేరా సాథ్ రహేగా "మైతేరా హైదుల్హా, తూమేరీ దుల్హన్ తూమేరా దుల్హా, మైతేరీ దుల్హన్" పాటలు కూడా శ్రావ్యంగా వున్నాయి.

చారిత్రాత్మక ప్రదేశాలపై డాక్యుమెంటరీ చిత్ర నిర్మాణం

తిరుపతి, మార్చి 2

చిత్తూరుజిల్లాలోని ముఖ్యమైన చరిత్రాత్మక ప్రదేశాలనుగురించిడాక్యుమెంటరీచిత్రంతయారు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని కయ్యే రు 20 వేల ఖర్చులో రాష్ట్రప్రభుత్వం రు 5 వేలు జిల్లా పరిషత్ కు ఉచితంగా యిస్తున్నది. మిగిలిన 15 వేలు జిల్లా పరిషత్ భరించాలని రాష్ట్రప్రభుత్వం కోరింది చిత్తూరుజిల్లా పరిషత్ జిల్లాలో వున్న ప్రతి పంచాయతీ సమితిని రు 653 లు చెల్లించాలని కోరింది. ఇప్పటికే కొన్ని పంచాయతీ సమితులు ఆ ప్రకారం చెల్లించినవి

ఇటువంటి డాక్యుమెంటరీ చిత్రాలు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోను రాష్ట్ర ప్రభుత్వ పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యాన తయారుచేయనున్నట్లు తెలియవచ్చింది. (వి వి.)

'డా॥ చక్రవర్తి'

నాగేశ్వరరావు, జానకి సావిత్రి, జగ్గయ్య గుమ్మడి, కృష్ణకుమారి (గెస్టు) జయంతి, గీతాంజలి పద్మనాభం, చలం మురళీకృష్ణ మొదలగువారు నటించిన అన్నపూర్ణా వారి 'డా॥ చక్రవర్తి' షూటింగ్ దాదాపు ముగింపు అయినట్లే. దీన్ని నవయుగవారు త్వరలో విడుదల చేయవచ్చు

కోడూరి కౌసల్యాదేవి రచన 'చక్రభ్రమణం' ఆధారంగా నిర్మించిన ఈ చిత్రానికి, సంభాషణలు ఆత్రేయ పాటలు శ్రీశ్రీ దాశరథి, ఆత్రేయ, ఆరుద్ర సంగీతం: రాజేశ్వరరావు ఛాయ, సెల్వరాజ్ కళ జి. వి. సుబ్బారావు, నృత్యం పి. కృష్ణమూర్తి దర్శకత్వం ఆదుర్తి సుబ్బారావు.

'దాగుడు మూతలు'

డి బి ఎన్. వారి 'దాగుడు మూతలు' ముగింపుదశలో వుంది. ముఖ్య పాత్రలను బి. సరోజాదేవి, ఎన్ టి రామారావు నటించారు. శాంత, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, గుమ్మడి, పద్మనాభం మున్నగువారు కూడా వున్నారు

దర్శకత్వం ఆదుర్తి సుబ్బారావు: కథ, సంభాషణలు ముళ్ళపూడి వెంకటరమణ సంగీతం: కె వి మహదేవన్, ఛాయ: పి. ఎల్. రాయ్: కళ ఎస్, కృష్ణారావు విడుదల: శ్రీ ఫిలిమ్సు.

'అద్దాలమేడ'లో ఒకనృత్యదృశ్యం.

అద్దాలమేడ

'అద్దాలమేడ' అనే ఒక మేడలోని గుప్తధనం కొరకు కొందరు రౌడీలకు, ఇతరులకు మధ్య జరిగే పోరాటాలను, ఎత్తులను వినోదాత్మకంగా చిత్రిస్తుంది బాలమురుగన్ పిక్చర్సువారి 'అద్దాలమేడ' చిత్రం.

ఎస్టేట్ మానేజర్ గా వుంటున్న రత్నం (అశోకన్) మనోహర్ (ఎం ఆర్. రాధా) అనే డాక్టర్ సహాయంవల్ల పూర్తి రౌడీగా మారుతాడు ఎస్టేటులోని కార్మికురాలు రాణి (టి ఆర్. రాధారాణి) అనే అమ్మాయి, తనను ఒక భూతం వెంబడించగా భయపడి రత్నం, యింట్లో దాక్కుంటుంది.

రత్నం, రాణి సంబంధం చూచిన ఆమె అన్న ముత్యాలు, రాణిని పెళ్ళి చేసుకోమన్నందుకు రత్నం అతణ్ణి ఖూనీ చేశాడు. డాక్టర్ చెత్రక్రింద చేరి రత్నం పూర్తి రౌడీగా మారి ఎస్టేట్ లో దొంగతనాలు, దోపిడులు చేయిస్తుంటాడు.

నిర్మాణం బాలమురుగన్ పిక్చర్స్
దర్శకత్వం స్వామి–మహేశ్
కథ స్వామి
మాటలు పాటలు: శ్రీశ్రీ
సంగీతం మారెళ్ళ
ఛాయ ఆర్ చిట్టిబాబు
నృత్యం జయరామన్
విడుదల: పరమేశ్వరీ ఫిలింస్
నటీనటులు టి ఆర్. రాధారాణి, వి నాగయ్య, ఎం ఆర్. రాధా, టి ఆర్ సరోజ అశోకన్, సుబ్బలక్ష్మి, ఎ కె. మోహన్, కాంతి, సుకుమారి, లీల మొదలగువారు

అడవిజాతి వారి సహాయంతో రాణీ ముసుగుమనిషిగా అటు పిశాచి, ఇటు రత్నం చేస్తున్న దొంగతనాలను, కుట్రలను ఎదిరిస్తుంది. కుట్రదారులందరూ మరణిస్తారు. రాణి కుమార్తెకూ సి ఐ డి. ఇన్స్పెక్టర్ కూ వివాహం జరుగుతుంది.

..గుర్రపు స్వారీలు, కత్తి యుద్ధా[illegible] శ్రీ మారెళ్ళ సంగీతం ఫర్వాలేదు.

సినీ రచయిత శ్రీ నరసరాజుకు సన్మానం

రాజమండ్రి, మార్చి 4

రాజమండ్రి లలిత కళా నికేతన్ వారు, మార్చి 1 వ తేదీ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం ప్రముఖ నాటక, సినీ రచయిత శ్రీ డి. వి. నరసరాజుగారికి శ్రీ ఎం. సీతారామయ్య అధ్యక్షతను సన్మానించారు.

శ్రీ నరసరాజు సున్నిత హాస్యం అందివ్వడంలో అందెవేసిన చెయ్యి అని, అందులోను "పెద్ద మనుషులు"లో ప్రజలకు చిరకాలం నిలిచిపోయే హాస్యాన్ని అందించారన్నారు అధ్యక్షులు శ్రీ సీతారామయ్య.

నటరాజ శ్రీ కె. వెంకటేశ్వరరావు సభను ప్రారంభిస్తు ఆయన కవియేకాక నటుడుకూడ అని ప్రశంసించారు

శ్రీ నరసరాజుకు నూతనవస్త్రాలు సమర్పించారు.

శ్రీ కృష్ణాజీ సన్మాన పత్రం చదివారు శ్రీ భాస్కరశర్మ ప్రసంగించాక శ్రీ నరసరాజు సన్మానానికి కృతజ్ఞత వెలిబుచ్చారు. (వి.వి.)

ఫిలిం ఫాన్సు 'సావనీర్'

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ మూడవ మహాసభలు గత ఫిబ్రవరి 22, 23 24 తేదీలలో తణుకులో జరిగిన సందర్భంగా ప్రచురించిన 'సావనీర్' 'విశాలాంధ్ర' కార్యాలయానికి చేరింది.

1963 సంవత్సరానికిగాను అసోసియేషన్ జరిపిన ఫిలిం బ్యాలెట్ వివరాలతో సహా ముద్రించిన ఈ పుస్తకం వెల ఒకరూపాయి

'నా కళాతపస్సు' అన్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావు వ్యాసంతో సావనీర్ మొదలయింది.

సినిమా పరిస్థితి గురించి వివిధ కోణాల నుంచి అవలోకిస్తూ వ్రాసిన వ్యాసాలుకూడా ఈ పుస్తకంలో వున్నాయి. అటువంటివాటిలో అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావుగారి "నేటి సినిమా రంగం స్థితి" అనే వ్యాసమూ, నవయుగ ఫిలింస్ మేనేజర్ శ్రీ కాట్రగడ్డ నరసయ్యగారి 'తెలుగు చిత్రాలు–అంతర్జాతీయ పరిగణనకు అవకాశాలు' అన్న వ్యాసమూ, హాస్యం గురించి శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారి వ్యాసమూ విషయాలను పాఠకుల ముందుంచుతాయి ముఖ్యంగా శ్రీ శ్రీ వాత్సవ "సహృదయ ప్రేక్షకులను" ఉద్దేశించి వ్రాసిన వ్యాసమూ, సినిమా పరిశ్రమను భరిస్తూ, పోషిస్తూ వున్న నలుగురు వ్యక్తులను–నిర్మాతలు, సెన్సార్ బోర్డు సభ్యులు, ఫిలిం పత్రికారచయితలు,ప్రేక్షకులు– పేర్కొంటూ శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు గారు వ్రాసిన వ్యాసమూ అందరినీ ఆలోచింపచేయగలవిగా వున్నాయి. పరిశ్రమ అభివృద్ధికి, స్థాయికి అవి మార్గాన్ని సూచించాయి.

ప్రతులకు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్, విజయవాడ–2

ఎ.పి.ఎఫ్.ఎఫ్.ఎ. కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ తణుకు మహాసభలలో ప్రధాన కార్యదర్శిగా తిరిగి శ్రీ తుర్లపాటి కుటుంబరావుగారు ఎన్నికైనారు గతవారం రిపోర్టులో ఈ అంశం పొరబాటున వదలివేయబడింది.

రాజమండ్రి లలితకళా నికేతన్ నాటక, నాటిక పోటీలు

సినీ దర్శకుడు రామినీడు, నటి జమున, రచయిత నరసరాజులకు సన్మానం

రాజమండ్రి మార్చి, 3

రాజమండ్రి లలితకళానికేతన్ 8 వ వార్షికోత్సవాలు నేటి బహుమతీ ప్రదానంతో జయప్రదంగా ముగిశాయి సభలకు శ్రీ ఎస్. సి. పాండురంగారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ కూర్మా వేణుగోపాలస్వామిగారు ప్రారంభించారు.

నికేతన్ పోటీల కార్యక్రమం (రెండవ నాటి కార్యక్రమం) లో ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యుడు శ్రీ కోరాడ నరసింహారావు తమ బృందంతో 2½ గంటలు కూచిపూడి భరతనాట్య ప్రదర్శన చేశారు.

8 వ తేదీ సాయంత్రం ప్రఖ్యాత సినీ దర్శకుడు, శ్రీ గుత్తారామినీడుకు చిత్ర నిర్మాత శ్రీ జూపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతను ఘన సన్మానం జరిగింది.

శ్రీ రామినీడు తెలుగు చిత్రరంగంలో పురోగామిగా చూపిస్తున్న అభ్యుదయ మార్గాలను డా॥ కె. వి. చెరియన్, శ్రీ హరినాథ్ ప్రశంసించారు.

శ్రీ రామినీడుకు నూతన వస్త్ర బహూకరణ జరిగింది.

అనంతరం నాటక ప్రదర్శనం తర్వాత విజేతలకు శ్రీ తన్నీరు బుల్లెయ్యగారి అధ్యక్షతను శ్రీ రామినీడు బహుమతీ ప్రదానం చేశారు.

లలిత కళానికేతన్ తరఫున పరిశీలకులుగా వ్యవహరించిన ప్రఖ్యాత రంగస్థల నటులు శ్రీ వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

ఈ పోటీలలో ఏడునాటకాలు, ఏడు నాటికలు, ప్రత్యేక నాటిక కళాకార్ పోటీకి 7 సంఘాలు పోటీచేశాయి.

బహుమతులు : నాటకాలు

1. ఉత్తమ నాటక ప్రదర్శన – ప్రథమ బహుమతి 'తప్పునాదే" ప్రదర్శకులు శ్రీ శివశ్యామలా నాట్యమండలి గుడివాడ రచన: శ్రీ అల్లంసెట్టి సీతారామాంజనేయులు,

2. ఉత్తమనాటక ప్రదర్శన: ద్వితీయ బహుమానం మాటతప్పకు". ప్రదర్శకులు · చలనసమితి, జంషెడ్ పూర్. రచన: శ్రీ ఆర్ వి. చలం.

3. ఉత్తమ నటుడు: ప్రథమబహుమతి 'మాటతప్పకు"లో శంకరశాస్త్రి పాత్రధారి శ్రీ రావి వెంకటచలం, జంషెడ్ పూర్.

4. ఉత్తమనటి: ప్రథమబహుమతి 'మాట తప్పకు'లో శారద పాత్రధారిణి కుమారి రావి సీత.

5 ఉత్తమ సహాయనటుడు శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచించిన కీర్తిశేషులు నాటకంలో మురారి పాత్రధారి శ్రీ రావి గోపాలం. ప్రదర్శన· అసోసియేటెడ్ అమెచ్యూర్స్ కాకినాడ.

6. ఉత్తమ సహాయ నటి: శ్రీ దేవేంద్ర రచించిన "కన్నీటి దీపాలు"లో మాలతి పాత్రధారిణి శ్రీమతి కాంత, ప్రదర్శన: గురుకుల లలిత కళామండలి, రాజమండ్రి.

7. ఉత్తమ రచన, 'మాటతప్పకు" శ్రీ ఆర్ వి. చలం, జెంషెడ్ పూర్.

8. ఉత్తమ హాస్యనటుడు: శ్రీ గొల్లపూడి మారుతీరావు రచించిన "రాగరాగిణి" లో పతి పాత్రధారి శ్రీ ఏ. రామచంద్రరావు.

9. ఉత్తమ రంగాలంకరణ 'అపరాజిత" ప్రదర్శకులు: వసంతసమితి బందరు, రచన శ్రీ కందికొండ సత్యనారాయణ.

10. ఉత్తమ దర్శకుడు. "తప్పునాదే" దర్శకులు శ్రీ కోడూరి అచ్చయ్య, శివశ్యామల నాట్యమండలి గుడివాడ.

నాటికలు

1 ఉత్తమ నాటిక ప్రదర్శన – ప్రథమ బహుమతి "కళకంఠికి" రచన శ్రీ రావి కొండలరావు ప్రదర్శన శారదా ఆర్ట్సుథియేటర్. కాకినాడ.

2. ఉత్తమనాటిక ప్రదర్శన– ద్వితీయబహుమతి "రిక్రియేషన్ క్లబ్" రచన: శ్రీ కర్నాటి ప్రదర్శన . శ్రీ కర్నాటి ఆర్ట్ థియేటర్, కాకినాడ.

3 ఉత్తమ నటుడు: "ఆశయాలకు సంకెళ్ళు" లో శేషాద్రి పాత్రధారి శ్రీ కె. వి. శ్రీరామమూర్తి. ప్రదర్శన , నటరాజ కళా సమితి. ఖర్గపూర్, రచన: శ్రీ గొల్లపూడి మారుతీరావు.

4 ఉత్తమ సహాయ నటుడు – "మారిన మనసులు" లో సుందరయ్య పాత్రధారి శ్రీ ఎర్రంసెట్టి రామప్రసాద్. ప్రదర్శన: డాక్టర్ రాజ్ కళామందిరం ఏలూరు, రచన. శ్రీ పుప్పాల సూర్యనారాయణ.

5. ఉత్తమ నటి: 'రిక్రియేషన్ క్లబ్'లో సుందరమ్మ పాత్రధారిణి శ్రీమతి సుబ్బలక్ష్మి ప్రదర్శన: కర్నాటి ఆర్ట్సు కాకినాడ. రచన కర్నాటి.

6. ఉత్తమ నాటిక రచన: "మారిన మనసులు" రచన శ్రీ పుప్పాల సూర్యనారాయణ, ప్రదర్శన డాక్టర్ రాజ్ కళామందిర్, ఏలూరు

7. ఉత్తమ హాస్యనటుడు: అభాగిని"లో గవరయ్య పాత్రధారి శ్రీ కళ్ళేపల్లి కామేశ్వర శర్మ, రైల్వే కల్చరల్ అసోసియేషన్, కాకినాడ

ప్రత్యేక నాటిక పోటీలు : కళాకార్

అన్నీ ఉత్తమ నటన బహుమతులే.

1. ఉత్తమనటుడు: మధు పాత్రధారి శ్రీ సి హెచ్. కబీరుదాసు, సత్యకళానికేతన్ విజయవాడ.

2 తాత పాత్రధారి: శ్రీ కె. సీతారామయ్య, శ్రీ వెంకటేశ్వర కళాసమితి, కొల్లూరు, ప్రభాకర్ పాత్రధారి, శ్రీ గుమ్మడి శివరామకృష్ణయ్య, కొల్లూరు.

3. సుధాకర్ పాత్రధారి శ్రీ బాంద్ భాషా, అసోసియేటెడ్ అమెచ్యూర్ ఆర్టిస్ట్స్, కాకినాడ,

4. వేణుగోపాల్ పాత్రధారి: శ్రీ ఎస్, రాధాకృష్ణ, వసంతసమితి, బందరు.

5. ఉత్తమ ప్రదర్శన: శ్రీ వెంకటేశ్వర కళాసమితి, కొల్లూరు.

ఇవికాక ప్రత్యేక మెరిట్ పత్రాలు, కూడా ఇవ్వబడ్డాయి.

ప్రఖ్యాత నేపథ్యగాయకులు శ్రీ ఎం. ఎస్, రామారావు గానకచేరి, శ్రీ కళ్ళేపల్లి కామేశ్వర శర్మ 'డాక్టర్ ఫేష్టస్' ఏకపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణలు.

శ్రీ కొండపల్లి భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

రాజారావు సంస్మరణ

ఉత్సవాల రెండవరోజు ఉదయం ప్రఖ్యాత కళాకారుడు స్వర్గీయ డా॥ రాజారావు, రాజమండ్రి మాజీ మునిసిపల్ చైర్మన్ లలితకళానికేతన్ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ బచ్చు నిత్యానందంగార్ల సంస్మరణసభ ప్రఖ్యాత నాటక రచయిత డా.కొర్రపాటి గంగాధరరావు అధ్యక్షతను జరిగింది.

శ్రీ రావు గోపాలరావు, శ్రీ గిడుగు రామమూర్తి, శ్రీ యాసంరెడ్డి వెంకట్రావు, ప్రముఖ నటుడు శ్రీ కె వెంకటేశ్వరరావు శ్రీ కొడాలి గోపాలరావు, శ్రీ పోతల నరసింహారావు (మహాప్రస్థానం ఎడిటర్) మాట్లాడారు

శ్రీ కొండపల్లి భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

జమునకు సన్మానం

పోటీలు నిన్న ఉదయం ప్రారంభం అయిన తర్వాత ఆ సాయంత్రం ప్రఖ్యాత సినీ నటి జమునకు నికేతన్ అధ్వర్యాన ఘన సన్మానం జరిపారు.

జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ వి. ఎస్. రామ మోహనరావు సభను ప్రారంభించారు.

ఇదే సందర్భంలో రష్యారాయబార కార్యాలయ సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ డిమిత్రి పోలోన్ స్కీ, శ్రీమతి పోలోన్ స్కీలను కూడా ఆహ్వానించి సన్మానించారు.

ఈ సన్మాన సభకు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి అధ్యక్షత వహించారు శ్రీమతి వివేకానందదేవి. ఈ సన్మానం జమునకు జరిగే సన్మానం కాదని ఒక కళా సరస్వతికి జరిగే సన్మానమని అన్నారు 'తెలుగుతనంలోని చిలిపితనం' జమున నటనలో వుందని. సృజనాత్మక నటనాశక్తి ఈమెలో హెచ్చుగా వుందనీ అన్నారు,

జమునకు చందనతాంబూలాదులు, చీర, లలితకళానికేతన్ షీల్డు, శ్రీ గరికిపాటి రాజారావు చిత్రాన్ని ముద్రించిన వెండి చిత్రం బహూకరించారు.

నికేతన్ కార్యదర్శి శ్రీ కొండపల్లి భాస్కరరావు సన్మానం పత్రం చదివారు

ప్రముఖ నాటక రచయిత శ్రీ భమిడిపాటి రాధాకృష్ణకూడా మాట్లాడిన తర్వాత కుమారి జమున తనకు జరిపిన సన్మానానికి ఉచిత రీతిని కృతజ్ఞత తెలిపింది.

ఆమె యిలా అన్నది

'నేను ఇంకా గొప్ప నటిని కాను మీ అందరి ఆదరాభిమానాలతో ఇంకా ఉత్తమంగా నటిస్తాను. నాయీ గౌరవ స్థితికి కారకులు శ్రీ రాజారావుగారని తలచకుండా వుండలేను. వారు బ్రతికి వుంటే నాలాంటివారిని ఎంతో మందిని ఉజ్వల తారలుగా పైకి తెచ్చేవారు "పుట్టిల్లు"లో నన్ను పైకితెచ్చిన రాజారావుగారు వెలుగులేని తారగానే వుండిపోయారు. తిరిగి పిక్చరు తీద్దాము, కొంతకాలం రాజమండ్రిలో వుండి రమ్మన్నాను, అలాగే వచ్చారు. నేను ఉచితంగానటించడమేకాక, గుమ్మడి, జగ్గయ్య వగైరాలచేత ఉచితంగా నటించేటట్లు ఒప్పించాను. కడకు వారు ఆ పిక్చరుతీయలేకుండానే మరణించారు.

ఇంతవరకూ మద్రాసులో నటులు, కవులు వగైరాలనుండి సుమారు 60 వేల రూపాయలు వసూలైనాయి, త్వరలోనే బెజవాడలోనో,రాజమండ్రిలోనో శ్రీరాజారావుసతీమణికి ఆ ధనం ఇవ్వబడుతుంది."

తర్వాత రాజమండ్రిలో గర్వించతగిన థియేటరు వుండాలని, అందుకు తన సాయం కూడా వుంటుందనీ, ఇలాంటి నాటక పోటీలకు సినీ దర్శకులనుకూడా ఆహ్వానిస్తే నూతన నటులు బయటికి వచ్చే అవకాశం వుంటుందని తెలిపింది. (వి. వి.)

ఈగిల్ ఫిలిమ్సు 'షికారీ'లో రాగిణి

షికారీ

అందమైన రంగులతో, మనోజ్ఞమైన సుందర ప్రకృతి ఛాయలతో, రాణి, మధుమతి, హెలెన్, రాగిణుల నృత్యాలతో, అక్కడక్కడ కొద్దిగా భయంకర దృశ్యాలతో ఇంగ్లీషు చిత్రాలను పోలిన ఈగిల్ ఫిలింస్ వారి "షికారీ" చిత్రం కులాసాగా సినిమా షికారు చేయటానికి పనికొచ్చే వినోద చిత్రం

అందువల్ల కథ అంటూ అట్టే వుండదు.

మార్చి 4 వ తేదీన ఈ చిత్రాన్ని విజయవాడ శేషమహల్ లో పత్రికా ప్రతినిధులకు ప్రివ్యూ యిచ్చారు.

ఒకసర్కస్ కంపెనీ యజమాని తనకుమార్తె రీటా (రాగిణి)తోను, మేనేజర్ జగదీశ్ (మదన్ పూరి) తోను కలసి అద్భుతమైన అడవి మృగాల వేటకని మలబార్ అడవులకు ప్రయాణమౌతాడు

అక్కడ ఒక నదీప్రమాదంవల్ల రీటా తాత్కాలికంగా దారితప్పుతుంది. అంతలో ఒక పులి ఎదురైంది అజిత్ (అజిత్) అనే యువకుడొకడు రీటాను పులి బారినుండి కాపాడుతాడు. రీటా అజిత్ ల పరిచయం పెరిగింది అజిత్ కూడా ఆ జట్టులో కలుస్తాడు. మేనేజరు జగదీశ్ కు ఇది సరిపడలేదు రీటాను చేసుకోవాలన్న తనకు అజిత్ ఆటంకమయ్యాడని జగదీశ్ ఉడికిపోతుంటాడు.

ప్రయాణంలో మరొక మజిలీలో ఒటాంగో అనే కోతివంటి వింత జంతువొకటి భయంకరాకారంతో వచ్చి రీటాను ఎత్తుకుపోతుంది. ఒక శాస్త్రవేత్త (కె. ఎన్, సింగ్) సృష్టియే ఈ ఒటాంగో. అతడు వింత వింతమైన జంతు నిర్మాణం చేయుటానికి కొరడవుల్లో ప్రయోగశాలలో కృషిచేస్తుంటాడు.

రీటా బృందం ఈ శాస్త్రవేత్త గుహను చేరుకొంటుంది. విచిత్రంగా ఆశాస్త్రవేత్త రీటాను ప్రేమిస్తాడు, శాస్త్రవేత్త కుమార్తె (హెలెన్) అజిత్ ను ప్రేమిస్తుంది.

కథ మరొక మలుపు తిరుగుతుంది. పాత కక్షకొద్దీ మందుతున్న జగదీశ్ కూడాఈదశలో శాస్త్రవేత్తతో చేతులు కలుపుతాడు,

పోరాటంలో తాళ్ళ వంతెన కూలినందున ఒటాంగో మరణిస్తుంది. శాస్త్రవేత్త కూతురు తన తండ్రి చేతుల్లోనే మరణిస్తుంది. ఎలాగో రీటాను నిర్బంధంనుండి అజిత్ విముక్తిచేసి వివాహ మాడుతాడు.

ఈ విధంగా కథఅంతా అడవుల్లోనే సాగిపోవటంవల్ల ఆ చిత్రీకరణ కంటికెంతో తృప్తినిస్తుంది. లోయలు, సెలయేళ్ళు, నీలాకాశం ఎత్తయినచెట్లు, పొదలు, మొదలగు ప్రకృతి రంగులలో ఎంతో ముచ్చట గొల్పుతుంది.

శ్రీ జి ఎస్ కోహ్లి సంగీత దర్శకత్వంలో శ్రీ మహమ్మద్ హుసేన్ దర్శకత్వంలో తయారైన ఈ చిత్రాన్ని వెరైటీ పిక్చర్సు వారు విడుదలచేశారు.

జీవకణాలకున్న పునరుజ్జీవనశక్తి

జీవకణాలకున్న పునరుజ్జీవన శక్తిని గురించి తెల్సుకోడానికి ప్రొ॥ స్టుడిట్స్కీ, సోవియట్ మార్ఫాలజీ పరిశోధకసంస్థలో, అనేక పరిశోధనలు జరిపారు ఆ పునరుజ్జీవన విధానాన్ని గురించీ, దాన్ని అదుపులో పెట్టడానికిగల అవకాశాలను గురించీ తెల్సుతుంటే, ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకు, సౌందర్యానికి సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించ గల్గుతాం

ప్రకృతి, ప్రాణుల కొక అద్భుతమైన శక్తిని ప్రసాదించింది. అదేమిటంటే నశించిపోయే జీవకణాలను పునరుజ్జీవన మొనర్చే సామర్థ్యం. ఈ పునరుజ్జీవనమనే క్రమవిధానం జీవకణాల విభజన, అభివృద్ధి వీటి ఫలితంగానే సంభవిస్తోంది.

ఎముకలలోని మూలుగు చెడిపోతూ, చీము కారుతున్న ఆస్టియోమిలిటిస్ అనే వ్యాధితో బాధపడుతున్న రోగినే తీసుకుందాం. ఒక్కొక్కప్పుడావ్యాధి చాలా సంవత్సరాలుండవచ్చు. ఈ భయంకర వ్యాధికి కారణం ఏమిటో వైద్యుల కింకా తెలియలేదు

చెడిపోతున్న ఆ ఎముకను అంతవరకు చెక్కిపారేయడం తప్పితే శస్త్ర వైద్యులకు మరో మార్గంలేదు తొలగించిన ఆ ఎముక భాగపు స్థానంలో సిలాసత్తు (gypsum) తో చేసిన ఒక గొట్టాన్ని అతుకుపెడతారు ఆ ఎముక పునరావాసం చెందడమనేది శరీరానికే వదలివేయబడుతుంది.

ఇలాంటి శస్త్ర చికిత్స లింకా ఎక్కువ సంఖ్యలో జరగటంలేదు. కాని, శరీరంలో ఆరోగ్యంగావున్న ధాతువుల సహాయంతో చెడిపోయిన అవయవాలను నయంచేయడమనే వైద్యుల కలలు నిజమవుతున్నాయని చెప్పవచ్చు

కండరధాతువులలోవున్న పునరుజ్జీవన సామర్థ్యం

ఎముకలకున్న పునరుజ్జీవనశక్తిని గురించి పురాతన గ్రీకు, రోము శస్త్ర వైద్యులకే తెలుసు.

కాని, కండర ధాతువులలో యీ పునరుజ్జీవన శక్తిని పునరుద్ధరించ గలమా అని శాస్త్రజ్ఞులు ఆలోచిస్తున్నారు. ఒక కోడిపిల్లను గాని, ఎలుకపిల్లనుగాని తొడకండరంలో కొంత భాగాన్ని కోసివేసి తొలగించిన కండరంలో ఒక ముక్కను గుజ్జుగా చేసి ఆగాయం మీద పూస్తే వారంరోజుల్లో అక్కడ అసలు కండరానికి పోలినది కనిపించింది. మొదట దీని నెవరూ నమ్మలేదు. కాని యీనాడు శస్త్ర వైద్యులు అటువంటి ఆపరేషన్లు వేల సంఖ్యలో చేస్తున్నారు

ప్రొఫెసర్ ఎన్. స్టుడిట్స్కీ

వెన్నెముకగల జంతువులలో ఈ పునరుజ్జీవన శక్తి ఎక్కువగా వున్నట్లు కనబడుతోంది. పునరుజ్జీవన సామర్థ్యం మానవ శరీరానికి కూడా ఎక్కువగా వుంటుంది. ప్రకృతి ప్రసాదించిన యీ మహత్తర శక్తిని అదుపులో పెట్టటం ఎలాగో తెలుసుకోవడమే వైద్యులు చెయవలసిన పని. ఉదాహరణకు, ఒకని మొగం దెబ్బతిని కురూపి అయాడనుకోండి శస్త్రవైద్యుడు ఏ తొడ కండరం మంచో ఒక ముక్కతీసి పైన చెప్పిన విధంగా గుజ్జుచేసి చితికిపోయిన ముఖ కండరాలకు పూత పెడితే అతని ముఖం తిరిగి మామూలు స్థితికిరావచ్చు. ఈనాడు యీవిధమైన శస్త్రచికిత్స ఒక చోద్యముగా కనిపించినా అది అతి సామాన్యమయే రోజులు వస్తాయి

గుండె కండరాలు నరాల ధాతువులు

ఈనాడు గుండెకు, నరాలకు సంబంధించిన వ్యాధులు ఎక్కువగా వ్యాపించి వున్నాయి. గుండెకాయ, కండరం, నరాల ధాతువులు. వీటి నిర్మాణం, అందులోని కణాలు పెంపొందించడానికిగాని, పునరుజ్జీవనం పొందడానికిగాని శక్తిలేని విధంగా వుంటుందని చాలామంది నమ్మకం. "మీగుండెనుగురించి,నరాలనుగురించీ జాగ్రత్త వహించండి" అని డాక్టర్లందరూ మనకి సలహా యిస్తూ వుంటారు. ఇటీవల సోవియట్ యూనియన్ లోను, ఇతర దేశాలలోను చాలామంది శాస్త్రజ్ఞులు ఈ ధాతువుల గురించి పరిశీలనలు సాగిస్తున్నారు

సోవియట్ మార్ఫాలజీ సంస్థకు చెందిన ఒక లేబరేటరీలో కోడిపిల్ల గుండెమీద ఒక ప్రయోగం జరిగింది గుడ్డునుంచి ఇంకా బయటకురాని కోడిపిల్ల గుండెపు కొంత భాగం తీసి అటువంటిదే మరొక కోడిపిల్ల గుండెకు అతికించారు. కొద్దిసేపట్లోనే గుండె కాయనుపోలిన నమూనా ఒకటి కనిపించింది. నాడీమండలంలో కొన్ని భాగాలలో నరాల కణాలు విభజన పొందుతూండడాన్ని శాస్త్రజ్ఞులు తమ పరిశోధనలలో కనుగొన్నారు.

ప్లాస్టిక్ స్థితి

కణాల పునరుజ్జీవనంపై శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనలలో ఒక విషయం రుజువైంది. అదేమిటంటే, పునరుజ్జీవనంతోపాటే ప్లాస్టిక్ స్థితి అనబడే ఒక ప్రత్యేకమైన రక్షణ స్థితి కూడా ఏర్పడుతుంది. ఏ అవయవానికైనా హాని కలిగినప్పుడు అది తిరిగి తన ఎప్పటి మామూలుగా చేసుకోగల స్థితి వచ్చేవరకూ ఈ ప్లాస్టిక్ స్థితి అనే రక్షణ వుంటుంది హాని సంభవించినప్పుడు శరీరంలో వచ్చే రియాక్షనే యీ ప్లాస్టిక్ స్థితి, అప్పుడు కణాలు విభజించబడి, వాటి సంఖ్య ఎక్కువ అవడంలోనే యీ రియాక్షను కనిపిస్తుంది.

జరిగిన హాని ఎంత యెక్కువగావుంటే ఈ ప్లాస్టిక్ స్థితి యొక్క ఉపయోగం అంత యెక్కువగా ఉంటుంది ఎందుచేతనంటే ఆ కష్టాన్ని తట్టుకోడానికి శరీరానికి కిది తోడ్పడుతుంది

ప్రమాదకరమైన ప్రభావాల నుండి శరీరాన్ని ఈ ప్లాస్టిక్ స్థితి కాపాడుతుంది.

అద్యతన కాలంలోనే విజ్ఞానశాస్త్రం ఇంత వరకు జయించలేని వ్యాధులనుకూడ జయిస్తుందని ఆశిద్దాం.

హైదరాబాద్ రేడియో నుండి 'చదువుకున్న అమ్మాయిలు' శబ్దచిత్ర ప్రసారం

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం, మార్చి 8 వ తేదీ ఆదివారం సాయంకాలం 3 గంటలకు 'చదువుకున్న అమ్మాయిలు' అన్న చలన చిత్రం తాలూకు శబ్దచిత్రాన్ని ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ 'ఏ' 'బి' ల నుంచి, విజయవాడనుంచి వినవచ్చును.

పెళ్ళి చేసుకోబోయే వారికి ప్రశ్నలు

పెళ్ళి శుభకార్యమే కాని ..ప్రేమ జీవితకాలమంతా వుంటుందా? పిల్లలు పుట్టడంవల్ల ఎలాంటి పరిణామా లేర్పడతాయి? ఉండడానికి ఇల్లూ ఇంట్లో సామాన్లు–వీటి మాటేమిటి? ఇవి పెళ్ళిచేసుకోదలచిన ప్రతి యువకుడూ యువతీ సమాధానాలు కనుగొనవలసిన కొన్ని ప్రశ్నలు.

అయితే, సాధారణంగా యువతీ యువకులు యీ సమస్యల గురించి పట్టించుకోరు మేము ప్రేమించుకున్నాము. కాబట్టి పెళ్ళి చేసుకుంటాము, ఇందులో ఆలోచించి బుర్ర పాడుచేసుకొనేందు కేమున్నది?" అంటారు వాళ్ళు.

అయితే, ఈ సమస్యలనుమాత్రం ఎవరూ తప్పించుకోలేరు ఎప్పుడో ఒకప్పుడు జీవితమే ఆ ప్రశ్నలు వేస్తుంది వాటికి సరియైన సమాధానాలు చెప్పడం ఏమంత సులభం కాదు.

జకోస్లొవేకియాలో సామ్యవాద సమాజం, వైవాహిక బృందాన్నీ, కుటుంబాన్నీ పటుతరం చేయడం వల్లనూ, బాలల సర్వతోముఖాభివృద్ధి వల్లనూ చాలా శ్రద్ధవహిస్తూంది. అందుకనే అది ప్రజలు వివాహం విషయంలోనూ, కుటుంబ విషయంలోనూ బాధ్యతాయుతంగా వ్యవహరించేటట్లు చేయడానికి వాటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోగలిగేటట్టు చేయడానికి ప్రయత్నిస్తూంది అందుకనే జాతీయ కమిటీలు (ప్రజా పరిపాలనా సంస్థలు) తమ ప్రాంతాలలో పెళ్ళి చేసుకోదలచుకున్నవారినీ, నూతన వధూవరులనూ సాధారణంగా రెండుమూడు మాసాలకొకసారి ఆహ్వానించి, వారి వైవాహిక, కుటుంబ సమస్యలను గూర్చి తెలుసుకుని సలహాలిస్తూ వుంటాయి జిట్ కోవ్ పట్టణంలో యిలాంటి చర్చలు జరగడం ఒక సాంప్రదాయమైంది.

పెళ్ళిచేసుకోదలచినవారూ, నూతన దంపతులే కాకుండా వారి తల్లితండ్రులూ, అనుభవజ్ఞులైన పెద్దలూకూడా యీ చర్చలలో పాల్గొంటూవుంటారు. ఈ చర్చలలో డాక్టర్లూ లాయర్లూ, ఆర్థిక శాస్త్రజ్ఞులూ వైవాహిక జీవితానికి సంబంధించిన ముఖ్యసమస్యలనుగురించి ప్రసంగిస్తారు శ్రోతలువేసే ప్రశ్నలకు సమాధానాలు మౌఖికంగాగాని, వ్రాతమూలకంగాగానీ యిస్తారు. ఒక ప్రశ్నచూడండి

హానా వెవెర్కోవా

"నా భార్య రెండు మాసాల గర్భవతి. అదివరకు మేము అన్యోన్యంగావుండేవారం, కాని తరువాత ఆమెకు చిరాకు ఎక్కువైంది. చీటికీ మాటికి కోపమే – ఆమె ఎల్లప్పుడూ యిలాగే వుంటుందా?"

ప్రాంతీయ స్త్రీ రోగ చికిత్సా ప్రవీణుడు డాక్టర్ మార్టినెక్, ఆ కాబోయే తండ్రిని సమాధానపర్చి గర్భవతి కావడంవల్ల స్త్రీ శరీరంలో వచ్చే మార్పులూ, దాని మూలంగా ఒకొక్కప్పుడు ఏర్పడే మానసిక పరిణామాల గురించి బోధపరుస్తాడు శరీరం కొత్త పరిస్థితికి అలవాటుపడేక అంతా సర్దుకుని మళ్ళీ మామూలు స్థితికివస్తుంది.గర్భిణీస్త్రీలు,ఉచితంగా ఏర్పాటు చేయబడిన శారీరక మానసిక విజ్ఞాన పాఠాలకు, హాజరు కావడం మంచిదని సలహా యిస్తాడు. వైవాహిక జీవితంలో పాటించవలసిన పారిశుద్ధ్యనియమాల గురించీ దంపతులలో ఉండవలసిన పరస్పర గౌరవభావం గురించీ, తెలుసుకోవలసిన అనేక యితర విషయాల గురించీ బోధపరుస్తాడు.

ప్రశ్నలు వేసేది డాక్టర్లకు మాత్రమేకాదు. లాయరుకూడా చెప్పవలసిన సంగతులున్నాయి. లాయరు చెప్పవలసిన దేమిటీ? విడాకులచట్టం గురించా? అబ్బే కాదు పూర్తిగా అన్యోన్యత వున్నవాళ్ళు వివాహం చేసుకున్న సందర్భాలు బహు తక్కువని ఆయన అంటాడు. అందుకనే వైవాహిక జీవితంలో అభిప్రాయభేదాలు, వైరుధ్యాలు తలెత్తుతూ వుంటాయి.

కాబట్టి అటువంటి విభేదాలు ఏర్పడకుండా చూసుకోవడం ముఖ్యం. దంపతులుఒకరినొకరు ప్రేమించుకోవాలి, గౌరవించుకోవాలి. మొదట చిన్నవిగా బయలుదేరే విభేదాలు క్రమంగా పెద్దవై యిద్దరి మధ్యా పెద్ద అఖాతం ఏర్పడవచ్చును కాబట్టి ముందె జాగ్రత్త పడాలి

ఏదైనా ఒక విషయంలో మీకు విభేదం ఏర్పడితే ప్రారంభంలోనే దానిని తొలగించుకునేందుకై మా సలహా తీసుకోండి. సందేహించకండి' అని ప్రముఖ న్యాయవాది శ్రీ కాబెల్కా, దంపతులకు విజ్ఞప్తి చేశారు –

ఇంకొక ప్రశ్న, 'మా ఆవిడ కారు కొందామంటుంది. నేను డబ్బు కూడబెట్టి ఇల్లూ ఫర్నిచర్ సంపాదించాలంటాను, మేము ఏకీభవించలేక పోతున్నాము "

స్థానిక సేవింగ్స్ బ్యాంక్ మేనేజరు శ్రీమతి స్త్రోక్లోవా దీనికి సమాధాన మిచ్చింది దంపతులమధ్య అన్యోన్య ప్రేమ చాల ముఖ్యం కాని, వారు పొదుపుగా సంసారం గడుపుకోవాలి యువతీయువకులు సాధారణంగా బాగా డబ్బు గడిస్తూవుంటారు కాని ఒక్కొక్కప్పుడు దాని నెలా సద్వినియోగం చేయ్యాలో తెలీదువారికి. దీనికికొక పథకం వేసుకోవాలి, ముందు అవసరమైన వస్తువులు కొనుక్కోవాలి ఇల్లుకట్టుకోవాలి ఇంట్లో వస్తువులు సమకూర్చుకోవాలి, ఆ తరవాత విలాసాలు, వైవాహిక జీవితంలో ఉత్పన్నమయే సమస్యలన్నిటికీ ఈ చర్చలలో [illegible] లభించక పోవచ్చును.

కాని వివాహమనేది బాధ్యతతో [illegible] వ్యవహారమనే భావాన్ని యువతీ యువకులలో కలిగిస్తాయవి. వారీ చర్చలలో అనేక [illegible]యాలు నేర్చుకుంటారు, తమ తమ [illegible] తోడ్పడేందుకు సిద్ధంగా వున్నవారిని [illegible]తుంటారు.

ప. బెంగాల్ లో గుర్తుతెలియని హెలికాప్టర్

కలకత్తా మార్చి [illegible]

పశ్చిమ బెంగాల్ లోని దినాజ్ పూర్ జిల్లాలో నేడు ఒక హెలికాప్టర్ ఏదోవచ్చి దిగి, మళ్ళీ కొద్దిసేపటికే తిరిగివెళ్ళిపోయినట్లు, ఆ సమీప గ్రామస్థులద్వారా జిల్లా కేంద్రానికి సమాచారం అందింది.

ఈ హెలికాప్టర్ లోని వారు పాక్ సైనికుల వలె కన్పించారనీ ఆ ప్రాంతానికి సంబంధించిన భౌగోళిక సమాచారం తమను అడిగారని ఆ గ్రామస్థులు చెబుతున్నారు.

వీరు తాము వచ్చిన హెలికాప్టర్ లో [illegible] తిరిగి పాకిస్తాన్ దిశగా వెళ్ళిపోయారు.

దేవరకొండ

గోకటోయిన గ్రామ సర్పంచ్ శ్రీ [illegible] వాసుదేవ్ నాయకత్వాన ఆ గ్రామంనుండి [illegible] మంది సత్యాగ్రహులు నేడు దేవరకొండ తహశీల్ కార్యాలయం ముందు పికెటింగు చేశారు.

5 వ తేదీన పెద అడిశర్లపల్లి గ్రామం నుండి 35 మంది వచ్చి పికెటింగు చేశారు.

2 వ తేదీన ఇక్కడ సత్యాగ్రహం చేసిన శ్రీమతి వి. శేషమ్మగారికి నిన్న [illegible] ఆడబిడ్డకు "సత్యాగ్రహి" అని పే[illegible]

[illegible]

(3 వ పేజీ తరువాయి)

తోటి 22 మంది చనిపోయారు.

— 5 ప్రదేశ్ కిసాన్ సమ్మేళన్, సంఘాలు నేడు సత్యాగ్రహం ప్రారంభించాయి

6— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద చెప్పిన అదనపు శిస్తు లెక్కలు అసంబద్ధమని అవాస్తవమని శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్యానించారు.

•• అత్యవసరపరిస్థితిని రద్దు చేయుట సాధ్యంకాదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా రాజ్యసభలో అన్నారు.

విదేశాలలో

ఫిబ్రవరి—29 ప్రత్యక్షదీన [illegible] చైనావారు చెప్తున్న రేఖ పొడవునా లడక్ ప్రాంతంలో రాతి దిమ్మలను పెట్టినందుకు భారత ప్రభుత్వం చైనాకు తన నిరసనను తెలిపింది

•• భారత – చైనా సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోడానికి కొలంబో ప్రతిపాదనలు ఆధారంగా భారతదేశంతో ముఖాముఖి సంప్రతింపులు జరపడానికి చౌఎన్ లై తన సంసిద్ధతను తెలియజేశారు.

మార్చి—1 భారతదేశంపై దురాక్రమణ చేసే ఉద్దేశం చైనాకులేదని, సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించాలని ఆదేశం కోరుతున్నదని పాక్ అధ్యక్షుడు అయూబ్ అన్నారు.

•• చైనా, పాకిస్తాన్ లమధ్య రూపొందుతున్న సంబంధాలపై అమెరికా ఆందోళన చెందుతూందని విదేశాంగ ఉపమంత్రి హారిమాన్ నేడు తెలియచేశారు

2—ప్రపంచ రాజకీయ రంగంలో పెద్దమార్పులు సంభవిస్తే భ్రాతృసమానులైన చైనా, సోవియట్ ప్రజలు కలసికట్టుగా వ్యవహరించ గలుగుతారని చౌ ఎన్ లై అన్నారు.

•• కాశ్మీరు సమస్య పరిష్కారానికి అమెరికాకు ఎలాంటి పథకం లేదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

3—మలేషియా ఆధిపత్యం క్రిందనున్న బోర్నియోలో యుద్ధవిరమణకు సంబంధించిన ఒప్పందానికి రాలేకపోయినందున ఫలితంగా మలేషియా ఇండోనేషియా ఫిలిప్పైన్స్ లమధ్య సంప్రదింపులు విఫలమయ్యాయి.

— 4 జమ్మూకాశ్మీరు సరిహద్దులలో పాకిస్తాన్ సైనికదళాలు, శకటాలు పంపుతున్నట్టు, కందకాలు త్రవ్వుతున్నట్టు రక్షణ మంత్రి శ్రీ చావన్ లోక్ సభలో చెప్పారు.

— 5 సైప్రస్ కు ఐరాస శాంతిదళాలను పంపాలని సంక్షోభపరిష్కారానికి మధ్యవర్తిని నియమించాలని భద్రతాసమితి నేడు తీర్మానించింది.

— 6 అంతర్జాతీయ సామ్రాజ్యవాద శక్తుల సృష్టియైన మలేషియాను ప్రపంచంలో గల అభ్యుదయకర దేశాలన్నీ వ్యతిరేకించాలని ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో అన్నారు.

•• రెండు మిగ్ ఫైటర్ విమానాలను, బహుళసంఖ్యలో తుపాకులు, ఫిరంగులు, ఆటోమేటిక్ ఆయుధాలను కాంబోడియాకు ఇవ్వడానికి సోవియట్ రష్యా నిశ్చయించినట్లు నేడు ప్రకటన వెలువడింది.

హైద్రాబాద్ నుండి నెల్లూరు, అనంతపురం, కడపలకు సరాసరి బస్సుసర్వీసులు

— మార్చి 10 వ తేదీనుండి

హైద్రాబాద్, మార్చి 7

ఈ నెల పదవ తేదీనుండి ఆంధ్రప్రదేశ్‌లోని మరో మూడు జిల్లా ముఖ్య పట్టణాలు అంటే, నెల్లూరు, కడప అనంతపురాలనురాజధానితో కలుపుతూ రోడ్డు రవాణా కార్పొరేషను సరాసరి బస్సులను వేస్తున్నారు

ఈ మూడు బస్సు సర్వీసులను ప్రవేశపెట్టిన తరువాత రాష్ట్రరాజధానితో సరాసరి బస్సు సర్వీసులు లేనివి ఇంకా నాలుగు జిల్లా ముఖ్యపట్టణాలు మాత్రమే వుంటాయి.

హైద్రాబాదునుండి నెల్లూరుకువెళ్లే బస్సును రాత్రిపూట ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా నడుపుతారు. నెల్లూరు వెళ్ళడానికి 12½ గంటల కాలం తీసుకొంటుంది.

ఒంగోలులో భోజనంకోసం ఒక అరగంట విరామం వుంటుంది. హైద్రాబాదునుండి నెల్లూరుకు బస్సు రేటు 15 రూపాయలు. నిర్ణయించారు. బస్సు నాగార్జునసాగర్ మాచర్ల, నర్సరావుపేట, ఒంగోలు, కావలి మీదుగా వెళుతుంది.

హైద్రాబాద్-నెల్లూరు బస్సు రాత్రి 9గంటలకు హైద్రాబాదులో బయలుదేరి నెల్లూరుకు ఉదయం 9-30 గంటలకుచేరుకొంటుంది. అలాగే నెల్లూరులో సాయంత్రం 4-45 గంటలకు బయలుదేరి హైద్రాబాదుకు ఉదయం 5-15 గంటలకు చేరుకొంటుంది.

కడప, అనంతపురం బస్సు సర్వీసులు

కడప, అనంతపురం సర్వీసులు పగలు ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడుపుతారు. కడపనుండి 14 రూపాయలు. అనంతపురంనుండి 14 రూపాయలు రేటు నిర్ణయించారు

హైద్రాబాద్-కడప బస్సు హైద్రాబాద్‌లో ఉదయం 10-30 కి బయలుదేరి సాయంత్రం 9-30 కి చేరుకొంటుంది. కర్నూలు, నంద్యాల, ఆళ్ళగడ్డ, మైదుకూరుల మీదుగా ఈ బస్సు వెళుతుంది. వచ్చేటప్పుడు బస్సు కడపలో ఉదయం 7-30 గంటలకు బయలుదేరి హైద్రాబాదుకు సాయంత్రం 6-30 గంటలకు చేరుకొంటుంది.

హైద్రాబాద్-అనంతపురం బస్సు హైద్రాబాద్‌లో మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి రాత్రి 9-40 కి అనంతపురం చేరుకొంటుంది. కర్నూలు, డోన్, గుత్తిమీదుగా బస్సువెళుతుంటుంది. తిరుగు ప్రయాణంలో బస్సు అనంతపురంలో ఉదయం 6 గంటలకు బయలుదేరి హైద్రాబాద్‌కు సాయంత్రం 3-40 గంటలకు చేరుకుంటుంది.

హైద్రాబాద్‌కు నెల్లూరు, కడప, అనంత [illegible] వస్తాయి.

[illegible] మార్పులు

ప్రయాణీకుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్‌వారు కొన్ని బస్సుసర్వీసుల వేళలలో కొద్దిపాటి మార్పులు చేశారు. ఈ మార్పులు కూడా మార్చి 10 వ తేదీ నుండి అమలులోకి వస్తాయి.

విజయవాడ - నిజామాబాద్ సర్వీసు

ప్రస్తుతం విజయవాడ - నిజామాబాద్‌కు మధ్యవున్న డీలక్సు సర్వీసు ఇకనుండి విజయవాడ-హైద్రాబాద్‌ల మధ్యనే వుంటుంది. ఈ మార్పుతో ఇక ఇప్పుడు విజయవాడకు హైద్రాబాదుల మధ్య కార్పొరేషన్‌వారు రోజూ-పది సర్వీసులను నడుపుతున్నారు.

హైద్రాబాద్ - భీమవరం సర్వీసు

హైద్రాబాద్ - భీమవరం బస్సు సర్వీసు వేళలను కూడా మార్చారు. ఈ మార్పువలన బస్సు భీమవరంకు మరికొంత ముందుగా చేరుకొని అక్కడనుండి ఇతరచోట్లకు వెళ్ళడానికి అవకాశం కల్పించబడుతుంది.

[illegible]వరంకు బయలుదేరే బస్సు ఇప్పటివలె హైద్రాబాద్‌లో ఉదయం 8-30 గంటలకు గాక, 6-30 గంటలకే బయలుదేరి సాయంత్రం 5-30 గంటలకు భీమవరం చేరుకుంటుంది. అలాగే హైద్రాబాద్‌కువెళ్ళేబస్సు భీమవరంలో ఉదయం 8 గంటలకు బయలుదేరి సాయంత్రం 6-50 కి హైద్రాబాద్‌కు చేరుకొంటుంది

హైద్రాబాద్ - తాడేపల్లిగూడెం సర్వీసులో కూడా మార్పు వుంది. ఈసర్వీసు యిక ఏలూరు వరకు మాత్రమే వుంటుంది. హైద్రాబాదునుండి ఉదయం 10-30 గంటలకు బయలుదేరి సాయంత్రం 7 గంటలకు ఏలూరు చేరుతుంది ఏలూరులో ఉదయం 9 గంటలకు బయలుదేరి హైద్రాబాదుకు సాయంత్రం 5-30 గంటలకు చేరుకొంటుంది.

[illegible]పురం-తిరుపతి సర్వీసు

తిరుపతి-ఏలూరుల మధ్య వున్న బస్సు సర్వీసును మార్చి 8 వ తేదీనుండి నరసాపురం వరకూ పొడిగించుతున్నారు.

ఈ సర్వీసువలన తూర్పుగోదావరిజిల్లాలోని ప్రయాణీకులకు ముఖ్యంగా రాజోలు, అమలాపురం తాలూకాలోని వారికి వుపయోగం వుంటుంది.

నరసాపురంలో ఈ బస్సు సాయంత్రం 5-30 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 7-15 గంటలకు తిరుపతి చేరుకొంటుంది. తిరిగి వచ్చేటప్పుడు తిరుపతిలో సాయంత్రం 7-30 గంటలకు బయలుదేరి నరసాపురానికి మరునాడు ఉదయం 11 గంటలకు చేరుకొంటుంది

పశ్చిమ గోదావరి జిల్లా నుండి వచ్చే ప్రయాణీకులకోసం ఈ బస్సు పాలకొల్లు, మార్టేరు, పెనుగొండలలో ఆగుతుంది. ఇక తిరుపతినుండి నరసాపురంకు రు 17-40 రేటు తీసుకొంటారు. ముందుగా టిక్కెట్ల బుకింగు ఏర్పాట్లు నరసాపురం, పాలకొల్లు, ఏలూరులలో వుంటాయి

లోకనాధన్ కమిటీ సిఫారసులు

శాసనసభలో ప్రణాళికా మంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 6

పది సంవత్సరాలలో రు 1700 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడితేగాని, ఆర్థికంగా వెనుకబడివున్న స్థితి నుండి ఆంధ్రప్రదేశ్ ముందుకు పోలేదని లోకనాధన్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నట్లు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రణాళికామంత్రి శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు

శ్రీ టి వి. ఎస్. చలపతిరావు అడిగిన ప్రశ్నకు శ్రీచెన్నారెడ్డి సమాధానంయిస్తూనాల్గవ ప్రణాళికాంతానికి రు 1200 కోట్లు పెట్టుబడి పెట్టగలుగుతామని ఆశిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ రు 1200 కోట్లలో రు. 220 కోట్లు ప్రైవేటు పెట్టుబడి గాను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడులు, రైల్వేలు మొదలైనవాటి క్రింద రు. 550 కోట్లు పెట్టుబడి ఉండగలదన్నారు.

4 వ ప్రణాళిక ఆఖరుకు సంవత్సరానికి తలసరి ఆదాయం రు. 400/- మూడవ ప్రణాళిక అంతానికి తలసరి ఆదాయం రు. 332, అయిదవ ప్రణాళిక ఆఖరుకు రు. 450/- ఉండగలదని అన్నారు.

విదేశీ పెట్టుబడులు స్వల్పమట

పార్లమెంటరీ సలహా సంఘంలో శ్రీ టి. టి. కె

న్యూఢిల్లీ, మార్చి 6

పబ్లిక్,ప్రయివేటురంగాలలోనికొన్నిప్రత్యేక పరిశ్రమలకే,భారతదేశం విదేశీప్రయివేటు పెట్టుబడులను తీసుకొంటుందనీ, ఆ పెట్టుబడులు కూడా మైనారిటీ కొద్దిగానే ఉంటాయని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ఆర్థికశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘ సమావేశంలో శ్రీ టి. టి కృష్ణమాచారి ఈ విషయాన్ని చెప్పినట్లు తెలుస్తున్నది.

సభ్యులడిగిన అనేక ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ విదేశీ ప్రయివేటు పెట్టుబడులను అనుమతించడానికి రెండు కారణాలున్నాయని అన్నారు

వచ్చేకొలదిసంవత్సరాలలోభారతప్రభుత్వం తీర్చవలసిన అప్పులు చాలా వుండటం, నాల్గవ ప్రణాళికలో పరిశ్రమల కవసరమయిన విదేశీ మారకం కొరత ఆ కారణాలన్నారు. ఈ బడ్జెట్టులో అందుకవసరమయిన వాతావరణం సృష్టించడానికి ప్రయత్నించామని అన్నారు.

ఈ సమావేశంలో ధరల పెరుగుదల విషయంకూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది

నిత్యావసర సరకుల విషయంలో హోల్‌సేల్ దశలో ఏదో ఒక రకం కంట్రోలు విధించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు దీనికి రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, ప్రజలలో క్రమశిక్షణ అవసరమని అన్నారు. ఈ రెండూ లేకపోతే ధరల కంట్రోలు అసాధ్యమన్నారు. అధికోత్పత్తి ఒక్కటే ధరల కంట్రోలుకు కట్టుదిట్టమైన పరిష్కారమార్గం అన్నారు.

నాసిరకం కిరోసిన్ ధరను తగ్గించాలని, అందువలన పేద ప్రజలకు కొంత మేలు జరుగుతుందని కొందరు సభ్యులు కోరారు

దానికి ఆర్థికమంత్రి సమాధానమిస్తూ దేశంలో కిరోసిన్ వాడకం పెరిగిందనీ, డీసిల్ ఆయిల్ ధర పెరిగినదృష్ట్యా, మొబైల్ ఆయిల్‌తో నాసిరకం కిరోసిన్ కలిపి మోటారు బండ్లకు వాడుతున్నట్లు తెలుస్తున్నదనీ. అందువల్ల ఇంకా కిరసిన్‌ధర తగ్గిస్తే లారీ యజమానులకు మరింత లాభం చేకూర్చిన వాళ్ళమవుతామని అన్నారు

బర్మా, ఈజిప్టు బియ్యం ధర చాలా హెచ్చుగావున్నదృష్ట్యా ఆ దేశాలనుండి పెద్ద ఎత్తున బియ్యం కొనడానికి ఆయన తిరస్కరించారు.

మన దేశంలో ప్రవేశిస్తున్న విదేశీ పెట్టుబడుల వివరాలను కూడా ఆయన సభ్యులకు తెలియజేశారు

1961 లో మొత్తం 70 కోట్ల మేరకు విదేశీ పెట్టుబడులు మన దేశంలోకి వచ్చాయి అందులో 30-35 కోట్లు ప్రయివేటు పెట్టుబడులుగానూ, మిగతావి ప్రభుత్వ స్థాయిలో తియ్యన్న అప్పులుగానూ ఉన్నాయి 1961 లో 30-40 కోట్ల మేరకు విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వాలని అసలు అంచనా

1962 లో ఆ పెట్టుబడిలో 29.61 కోట్లు కాగా 1963 తిరిగి 37.36 కోట్లు మేరకున్నదని అన్నారు

రాజ్యసభకు ఆంధ్ర కాంగ్రెస్ అభ్యర్థులు

న్యూఢిల్లీ, మార్చి 6

రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో ఆంధ్రనుండి పోటీచేసే నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులలో కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఒకరని కేంద్రకాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడిక్కడ ప్రకటించింది.

మిగతా ముగ్గురు నార్ల వెంకటేశ్వరరావు శ్రీమతి సీతాయుధ్వీర్, కుమారి మేరీనాయుడు

ద. వియత్నాం పరిస్థితి ప్రమాదకరమట

అమెరికా రక్షణమంత్రి మెక్‌నమారా ప్రకటన

వాషింగ్టన్, మార్చి 5

దక్షిణ వియత్నాంలో పరిస్థితి ప్రమాదకరంగానూ, తీవ్రంగానూ ఉన్నదని, ఆదేశాని కవసరమైన ఆర్థిక సహాయం,సైనిక వ్యూహ రచన, అవసరమైనంత కాలం సైనిక శిక్షణ ఇవ్వడానికి తాలిచ్చిన వాగ్దానానికి అమెరికా కట్టుబడి వుంటుందని అమెరికా రక్షణమంత్రి రాబర్ట్‌మెక్‌నమారా నేడిక్కడ చెప్పారు

రాజ్యసభ నాయకుడుగా శ్రీ చాగ్లా నియామకం

న్యూఢిల్లీ, మార్చి 6

కేంద్ర విద్యామంత్రి శ్రీ యం సి చాగ్లా రాజ్యసభ నాయకుడుగా ప్రధాని నెహ్రూచే నియమించబడ్డారు

ఇంతవరకు సరఫరాలు సాంకేతికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జైసుక్‌లాల్‌హాథీ రాజ్యసభ తాత్కాలిక నాయకుడుగా వ్యవహరించారు.

బ్యాంకుల జాతీయకరణపై గోష్ఠి

ఢిల్లీలో శనివారం నాడు

న్యూఢిల్లీ, మార్చి 6

"బ్యాంకుల జాతీయకరణపై ఇక్కడ నేటి నుండి రెండురోజులు జరిగే గోష్ఠిని పార్లమెంటు సభ్యులు శ్రీ డాక్టర్ గ్యాన్‌చంద్ ప్రారంభిస్తారు

ఈ గోష్ఠికి 60 మందికి పైగా పార్లమెంటు సభ్యులు, అనేకమంది ప్రముఖ ఆర్థికవేత్తలు పాల్గొంటారని శ్రీమతి సుభద్రాజోషి నేడిక్కడ పత్రికాగోష్ఠిలో తెలియచేశారు

ఒక రాజకీయవేదికగా ఈ గోష్ఠిని ఉపయోగించటం తమ అభిమతం కాదనీ, బ్యాంకుల జాతీయకరణ విషయాన్ని అన్ని కోణాలనుంచి పరిశీలించటం, ఆ విషయమై అందరిదృష్టిని కేంద్రీకరింపచేయటం గోష్ఠి లక్ష్యమనిఅన్నారు

ఒక పార్టీగా బ్యాంకుల జాతీయకరణకు ప్రజలను మేము సన్నద్ధం చేయవలసి వుందని ఆమె అన్నారు.

దున్నేవానికే భూమిపై హక్కుకల్పించాలి

లోక్‌సభలో ఆనందనంబియార్ తీర్మానం;

ఆంధ్రలో భూసంస్కరణలు సరిగా అమలు జరగలేదని కాంగ్రెస్ సభ్యుని ఒప్పుకోలు

న్యూఢిల్లీ, మార్చి 6

దున్నేవానికే భూమిపై హక్కు కలిగించాలని, గ్రామీణ ప్రజల రుణభారాన్ని తొలగించాలని, వ్యవసాయోత్పత్తికి తోడ్పడే ధరలు, మార్కెటింగ్ సౌకర్యాలు కలిగించాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆనందన్ నంబియార్ ప్రతిపాదించిన తీర్మానాన్ని లోక్‌సభ నేడు మూజువాణీ వోటుతో నిరాకరించింది

ఈ విషయాలపై వ్యవసాయదారునికి సహాయం చేయడానికి ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకొన్న చర్యలను వ్యవసాయ మంత్రి డా॥ రామ్ సుభగ్ సింగ్ వివరించినమీదట తీర్మానంపై వోటింగ్ తీసుకోబడింది.

శ్రీ ఆనంద నంబియార్ తన తీర్మానాన్ని ప్రతిపాదించుతూ కాంగ్రెసువారు సాగుచేసే రైతులకు న్యాయం కలుగజేయాలనే వాంఛపట్ల శ్రద్ధను కనపరచనందున వివిధరాష్ట్రాల్లో భూ సంస్కరణల కార్యక్రమం అమలు జరుగకుండా అడ్డుపడ్డారన్నారు

రైతుల వోట్లను సంపాదించేందుకు కాంగ్రెసువారు తమ ఎన్నికల ప్రసంగాల్లో మాత్రం భూసంస్కరణలను వాగ్దానం చేశారు. ఎన్నికలు పూర్తి కాగానే రైతాంగ ప్రయోజనాలను విస్మరించి బడా భూస్వాములు మంత్రులయ్యారు

భూకమతాల పరిమితిని నిర్ణయించిన రాష్ట్రాల్లో కూడా శాసనం ఉద్దేశించిన ప్రయోజనాలను వమ్ము చేసేందుకు చట్టంలో తగిన అవకాశాలను అట్టేపెట్టుకొన్నారు. అధికారుల లాలూచీతో పెద్దఎత్తున బేదఖళ్లు దేశవ్యాపితంగా సాగించబడుతున్నాయి.

ధరల స్థిరత్వాన్ని సాధించేందుకు తిండిగింజల్లో ప్రభుత్వ వ్యాపారాన్ని ప్రవేశ పెట్టాలని శ్రీ నంబియార్ కోరారు.

ఈ విధంగా మధ్య దళారుల విపరీతమైన లాభాలను అరికట్టేందుకు వీలవుతుంది

శ్రీ పి. వెంకట సుబ్బయ్య (కాంగ్రెసు - ఆంధ్ర) మాట్లాడుతూ వ్యవసాయ సంస్కరణలు రాష్ట్రాల్లో అంతగా అమలు జరుగలేదన్నారు. అందుకు సంబంధించిన ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించి, పునర్వ్యవస్థీకరించాలని సూచించారు

రంగాగారి వింతవాదన

ఆచార్య రంగా (స్వతంత్ర-ఆంధ్ర) భూములున్నవారి నందరినీ సాగుచేసే రైతులుగానే పరిగణించాలనీ, రైతుల యాజమాన్య హక్కులను గౌరవించాలని కోరారు.

జమిందారీ విధానాన్ని రద్దుచేసిన తరువాత దేశంలో అసలు భూస్వాములే లేరని ఆచార్య రంగా అన్నారు

శ్రీ ముత్తు గౌండర్ (డియమ్ కె మద్రాసు) తాను సమిష్టి వ్యవసాయానికి వ్యతిరేకమన్నారు ఉత్పత్తికి దెబ్బలేని విధంగా భూసంస్కరణలు ప్రవేశపెట్టాలని కోరారు. పంటలు బాగా పండించేందుకు తగిన ఉత్సాహన్ని యిస్తూ భూసంస్కరణలను ఖచ్చితంగా అమలు జరపాలని ఆయన కోరారు.

శ్రీ అన్నాసాహెబ్ షిండే (కాంగ్రెసు - మహారాష్ట్ర) తీర్మానాన్ని వ్యతిరేకించుతూ, వ్యవసాయోత్పత్తి పెరగలేదని చెప్పడం తప్పన్నారు భూసంస్కరణలను ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం తీసుకొన్న వైఖరి సరిగా వుందని చెప్పారు చేసిన చట్టాల్లో ఏవైనా లోపాలు కనపడితే సర్దుకోవచ్చునన్నారు

భూసంస్కరణల విషయంలో అన్ని అధికారాలను కేంద్రప్రభుత్వం తీసుకోవాలని అంగీకరించడం తప్పన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ బాధ్యతలను నిర్వహించవలసివుంటుందన్నారు

శ్రీరామసేవకయాదవ్ (సోషలిస్టు-యు.పి) ప్రసంగిస్తూ దున్నేవాడే భూమికి ఖామందుకానంతకాలమూ సోషలిజం అనే మాటలు కేవలం కల్లలేనని అన్నారు.

కేంద్ర ప్రభుత్వంలోని ఒక మంత్రి రాజస్థాన్‌లో తప్పుడు మార్గాలద్వారా భూమిని సంపాదించుకొన్నారని ఆయన ఆరోపించారు

భూ కమతాలకు పరిమితులను పెట్టడం ద్వారా ఏమాత్రం భూమిని స్వాధీనం చేసుకోగలిగిందీ ప్రభుత్వం చెప్పాలన్నారు.

శ్రీ గౌరీ శంకర్ కక్కర్ (ఇండి-యు.పి.) ఇరిగేషన్ సౌకర్యాలను యింకా ఎక్కువ చేయాలనీ, గ్రామసీమల్లో రుణ సౌకర్యాలను ఇతోధికం చేయాలనీ, రైతులకు ఎరువులను లభ్యం అయ్యేలా చేయాలని కోరారు

జమిందారీ విధానాన్ని రద్దుచేసిన తరువాత భూస్వాములనే నూతనవర్గ మొకటి బయలు దేరిందనీ, నిజంగా భూమిని సాగుచేసేవారు విపరీతమైన అప్పులకు పాల్పడ్డారనిని వివరించారు

శ్రీ శివనారాయణ (కాంగ్రెసు యు పి) మాట్లాడుతూ భూసంస్కరణలు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యనీ. అందువలన ఈ తీర్మానాన్ని ఇక్కడ చర్చించడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూసంస్కరణలు సరిగానే వున్నాయనీ అయితే అమలు జరగడంలో లోట్లు జరుగుతున్నాయనీ అన్నారు.

చర్చసందర్భంలో వ్యవసాయమంత్రిడాక్టర్ రామసుభగ్‌సింగ్ జోక్యంకల్పించుకొని మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో లక్షలాదికౌలుదార్లకు భూమిపై హక్కు ఏర్పడుతున్నాదని సాగుదార్లను భూములనుండి తొలగించకుండా తాము అడ్డుపడ్డామన్నారు.

బంజరు భూములను నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వాలు పంచిపెడుతున్నాయనీ, రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంటులను మంజూరు చేసి కేంద్ర ప్రభుత్వం సహాయపడుతున్నదనీ డాక్టర్‌సింగ్ చెప్పారు.

బంజరు భూముల నన్నింటినీ సాగుకోసం తీసుకోవడం తప్పనీ. కొంత భూమి అటవయుగా వుంచటం మంచిదని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

గ్రామసీమల్లో అప్పుల బాధలను నివారించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదనీ, 1964-65 లో 400 కోట్లవరకూ సంఘాల ద్వారా అప్పులివ్వ బడినాయని చెప్పారు.

జనపనార విషయంలో ఇప్పుడు ప్రభుత్వ వ్యాపారం వుందనీ, తరువాత ఎరువులకు కూడా క్రమంగా దానిని వర్తింప చేస్తామని ఆయన చెప్పారు.

సత్యాగ్రహం కొనసాగింపు

[1 వ పేజీ తరువాయి]

నిర్ధారించారు. ఈ సత్యాగ్రహులలో ఎక్కువ మంది కాంగ్రెసు వారూ ఉన్నారు.

నాగర్ కర్నూలు

నాగర్ కర్నూలులో మార్చి 6 వ తేదీన గోపాల్‌పేట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నారాయణ నాయకత్వాన 26 మంది సత్యాగ్రహం చేశారు.

హుజూర్‌నగర్

ఈరోజు హుజూర్‌నగర్‌లో సత్యాగ్రహం చేసిన 133 మందిలో 72 మంది స్త్రీలువున్నారు

ఈ దళాలకు శ్రీమతి జి లక్ష్మమ్మ, శ్రీ వి. హనుమంతరావు, శ్రీ బొల్లు రంగయ్య తదితరులు నాయకత్వం వహించారు. పొనుగోలు, గొండ్రియాలమిర, మిర్యాల, తదితర గ్రామాలనుండి ఈ వాలంటీర్లు వచ్చారు.

ఇల్లెందు

మాధవాపురం, ముకుందపురం గ్రామాల నుండి వచ్చి ఇల్లెందులో పికెటింగ్ జరిపిన 14 మంది సత్యాగ్రహులలో ఇద్దరు నాయకులను రక్షణ చట్టం క్రింద పోలీసులు అరెస్టుచేశారు ఈ దళాలకు వేల్పాద్రి, వడ్డే భద్రయ్యగార్లు నాయకత్వం వహించారు.

తాడేపల్లిగూడెం

విప్పర్రు గ్రామం నుండి వచ్చిన 236మంది వలంటీర్లు నేడిక్కడ సత్యాగ్రహం చేశారు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజుగారు నాయకత్వం వహించిన 13 గురి జట్టును మాత్రమే పోలీసులు అరెస్టుచేసి, శ్రీ సుబ్బరాజు మినహా మిగతావారిని విడుదల చేశారు.

అంతకుముందు విప్పర్రు గ్రామంనుండి 1500 మంది రైతులు, వ్యవసాయ కార్మికులు వాయిద్యాలతో సత్యాగ్రహులతోబాటు ఊరేగింపుగా వచ్చారు.

నేటి జట్టులో సత్యాగ్రహం చేసినవారిలో శ్రీయుతులు బి. శేషగిరిరావు, కె. సత్యనారాయణరాజు, మంతెన వెంకటరామరాజు, పసల గంగన్న ప్రభృతులున్నారు

మార్కాపురం

ఈ నెల 2 వ తేదీన శ్రీ నిడదమూరు లక్ష్మయ్య, శ్రీ ముత్తారెడ్డి వెంకటరెడ్డిగారల నాయకత్వాన 39 మంది, 3 వ తేదీన శ్రీ అడకవర్తి బాలయ్యగారి నాయకత్వాన 42 మంది, 4 వ తేదీన దమ్మనపల్లి, పాలచీమలపాడు గ్రామస్థులు శ్రీయుతులు గన్నా వెంకటరెడ్డి, గన్నా గోపాలరెడ్డి గారల నాయకత్వాన 84 మంది. 5 వ తేదీన 29 మంది, 6 వ తేదీన భోగిరెడ్డి వెంకటరెడ్డి, షేక్‌నాబర్, భోగిరెడ్డి పాటయ్యగారల నాయకత్వాన 31 మంది ఇక్కడ సత్యాగ్రహం చేశారు.

నర్సాపురం

తాలూకా ఐక్య రైతు సంఘం కార్యదర్శి శ్రీ అల్లూరు సత్యనారాయణగారి నాయకత్వాన నేడిక్కడ తహశీల్ కార్యాలయం ముందు 200 మంది వలంటీర్లు సత్యాగ్రహం చేశారు

వీరిలో 100 మంది పాలకొల్లు టౌనుకు చెందిన వలంటీర్లు, సత్యాగ్రహంలో పాల్గొనే ముందు సైకిళ్ళపై ఊరేగింపు జరిపారు వీరితోబాటు కొమ్ముచిక్కాల గ్రామం నుండి ముగ్గురు శ్రీ చల్లా దుర్గయ్యగారి నాయకత్వాన మత్స్యపురిపాలెం నుండి మరో 30 మంది కూడా వున్నారు

సత్యాగ్రహులకు స్థానిక అఖిలపక్ష రైతు నాయకులు, తదితర ప్రముఖులు ఘనంగా వీడ్కోలిచ్చారు.

నేడు అరెస్టులు జరుగలేదు.

నాగార్జున సాగర్

నల్లగొండజిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మోటూరు ఎరంధామయ్యగారి నాయకత్వాన నాగార్జునపేట, చింతలపాలెం, నెల్లికల్లు గ్రామాలకు చెందిన 100 మంది రైతాంగమూ బంజరుసాగుదార్లు నేడు సాయంత్రం 6 గంటల నుండి, విజయపురిలోని స్పెషల్ కలెక్టర్ కార్యాలయముముందు నిరాహారవ్రతం ప్రారంభించారు. వీరంతా రేపు సాయంకాలం 6 గంటల వరకు దీక్ష కొనసాగిస్తారు.

7 వ తేదీన శ్రీయుతులు నాజరయ్య, బదేనాయక్ అనే వారి నాయకత్వాన యిక్కడ సత్యాగ్రహం జరుగుతుంది.

కళ్యాణదుర్గం

సెట్టూరు, కరిడిపల్లి, చింతర్లపల్లి, అయ్యగారిపల్లి మొదలైన గ్రామాల నుండి 9 మంది స్త్రీలతోసహా 109 మంది వలంటీర్లు. నేడిక్కడ శ్రీయుతులు లక్ష్మణశర్మ, బోసప్పగారల నాయకత్వాన సత్యాగ్రహం చేశారు. వారందర్నీ పోలీసులు అరెస్టుచేశారు.

నూజివీడులో 260 మంది మహిళల సత్యాగ్రహం

5వ తేదీన నూజివీడులో 10 గ్రామాలకు చెందిన 260 మంది మహిళలు సత్యాగ్రహం చేశారు.సత్యాగ్రహుల్నిపోలీసులుఅరెస్టుచేశారు. దళనాయకుల పేర్లు శ్రీమతి అడుసుమిల్లి మల్లికాంబ, శ్రీమతి ఆత్మం సౌభాగ్యమ్మ, శ్రీమతి కాట్రగడ్డ భాస్కరమ్మ, శ్రీమతి నాగళ్లరవి అన్నపూర్ణ, శ్రీమతి అద్దనేని విమల, శ్రీమతి చలసాని రాజరత్నం, శ్రీమతి కోనేరు పద్మిని, శ్రీమతి కొలదుగు వెంకట స్వరాజ్యలక్ష్మి, శ్రీమతి ఈదర లక్ష్మి, శ్రీమతి కోటమ్మ, శ్రీమతి భాగ్యమ్మ, శ్రీమతి అక్కమ్మ.

అంతకుముందు నూజివీడు పట్టణంలో గొప్ప ఊరేగింపు జరిగింది. ఈ మధ్యకాలంలోనే ఇంత పెద్ద ప్రదర్శన జరగలేదు. 2 వేలకు పైగా ఉన్న ఈ ప్రదర్శనలో 400 మందికిపైగా మహిళలు ఉండటం ప్రత్యేక విశేషం.

సత్యాగ్రహ ఆశయాలను, లక్ష్యాలను ప్రతిబింబించే ప్లేకార్డులు, బానర్లు ప్రదర్శకులు చేపట్టి ఎర్రజెండాలతోసహా సాగిన ఈ ఊరేగింపు పట్టణాన్నే ఊపివేసింది. సాయంత్రం శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ చండ్ర రాజేశ్వరరావు పట్టణంలోకి అడుగిడంగానే ఈ ప్రదర్శకులు వారికి బ్రహ్మాండమైన స్వాగతం పలికారు. దాదాపు 10 వేలమంది జనం ఈ ప్రదర్శనను తిలకించారు

తాలూకాలో పంటలు దాగా దెబ్బతినటంవల్ల శిస్తు రెమిషన్ ఇవ్వాలని, బంజర్లు సాగుకై ఇచ్చిన తాత్కాలిక పట్టాలను ఉపసంహరించుకోకూడదని, శిస్తు వసూళ్లు వాయిదావేయాలనే డిమాండ్లు గల వినతి పత్రాన్ని శ్రీయుతులు దాసరి నాగభూషణరావు, శ్రీ పల్లిపెద్ది దశరథరామయ్య శ్రీ మాదల వెంకటప్పయ్య శ్రీ గోగినేని వెంకట్రావు, శ్రీ దారా సత్యవేదం, శ్రీ అడుసుమిల్లి వెంకటప్పయ్యగారలు ఆర్. డి. ఓ. కు సమర్పించారు.

నూజివీడు తాలూకాలో పంటలు దెబ్బతినటం, బంజర్లకు ఇచ్చిన పట్టాలను ఉపసంహరించుకోవటంతో ఆందోళన చెందుతున్న ప్రజానీకానికి ఈ అదనపు శిస్తు పెద్ద గుదిబండగా తయారయింది. ఆంధ్రప్రదేశ్‌లో సత్యాగ్రహం ప్రారంభమయిన తొలి కేంద్రాలలో నూజివీడు ఒకటి. అనాటినుండి నేటివరకు ఈ కేంద్రంలో 1605 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

అదే సందర్భంలో నేడు 260 మంది మహిళలు పాల్గొనడం ప్రత్యేకత. రాజకీయంగా ఈ ప్రాంతాన్ని వెనుకబడినదిగా గతంలో పరిగణిస్తున్నప్పటికీ ఈనాటి సత్యాగ్రహ ఉద్యమంలో నూజివీడు సర్కారుజిల్లాల్లో ప్రముఖ స్థానమాక్రమించింది. ముక్కొల్లపాడు, పోయిరెడ్డిపాలెం, కొర్లగుంట, నర్సాపూడి, హనుమంతులగూడెం, కొలకటూరు గ్రామాలకు గ్రామాలేఈసత్యాగ్రహంలోపాల్గొన్నాయి ప్రతి కుటుంబంనుండి ఒకవ్యక్తి ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. రాజకీయ విభక్షతలులేకుండా సత్యాగ్రహ ఉద్యమాన్ని ద్విగుణీకృతం చేయటానికై ఇంకా అనేక గ్రామాలకు గ్రామాలే ముందుకు వస్తున్నాయి.

నూజివీడు తాలూకాలో సత్యాగ్రహానికి పెద్ద అండగా ఉండి, స్వయంగా పాల్గొంటూ ఉద్యమాన్ని విస్తృతం చేయటంలో గణనీయ పాత్రవహిస్తున్న కాంగ్రెసు ప్రముఖులు నేటిరాత్రి జరిగిన ఊరేగింపులో సత్యాగ్రహులకు శ్రీ దాసరి నాగభూషణరావు సభికులకు పరిచయం చేశారు

వారిలో మండల కాంగ్రెసుకమిటీ సభ్యులు, గ్రామ మునసబులు, పంచాయతీ బోర్డు అధ్యక్షులు, కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు కూడ ఉన్నారు వారిపేర్లు శ్రీయుతులు దామెర్ల జగన్నాథరావు, కలగర సుబ్బారావు, అడుసుమిల్లి సుబ్బారావు (వీరు 1924 సత్యాగ్రహంలో కూడ పాల్గొన్నారు) పొట్లూరి శ్రీ రాములు, తొట్టపల్లి సూర్యప్రకాశరావు, కె విశ్వనాథం, షేకు బుడేసాహెబ్, చలసాని అంజయ్య, కోగంటి పిచ్చయ్య, ఎర్నేనేని ఎత్వేశ్వరరావు, శెట్టిపల్లి జగన్నాధరావు, కొల్లిపాటి అయ్యన్న, వెంకటప్పయ్య, మల్లిపెద్ది దశరథరామయ్య, గారపాటి జయరామయ్య కమ్మల శ్రీరాములు, రావర్ల సూర్యనారాయణ, అంజనేయులు, గోగినేని వెంకటాద్రి, మాదల వెంకటస్వామి ప్రభృతులు.

ఉరవకొండ

శ్రీయుతులు లక్ష్మిరెడ్డి, నీలకంఠారెడ్డి, నరసింహారెడ్డి గారల నాయకత్వాన ఎత్తిపాడు గ్రామానికి చెందిన 45 మంది రైతులు నేడిక్కడ సత్యాగ్రహం చేశారు.

వీరిలో 100 రూపాయలకుపైగా భూమిశిస్తు చెల్లించే రైతాంగము, వయోవృద్ధులు కూడా అనేకమంది వున్నారు.

ఖమ్మం

ఖమ్మం బాణాపురం, కమలాపురం, పెద్ద మండవ, ఎమ్మి గ్రామాలకు చెందిన మొత్తం 33 గ్గురు వలంటీర్లు యీరోజు యిక్కడి కలెక్టర్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు, బాణాపురం పంచాయతీ అధ్యక్షులు గింట్లాం కృష్ణారావు, కమలాపురం పంచాయతీ అధ్యక్షులు శ్రీ నాసర్ సాహెబ్, పాలేరు బ్లాక్ రైతు సంఘ నాయకులు శ్రీ జిల్లారి వైకుంఠం, వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ బుగ్గవల్లి నరసింహారావు ప్రభృతులు సత్యాగ్రహులకు నాయకత్వం వహించారు.

సత్యాగ్రహులందర్నీ రక్షణ చట్టంక్రింద పోలీసులు అరెస్టు చేశారు.

మధిరలో సత్యాగ్రహులపై రక్షణ చట్టం

మధిర, మార్చి 6

ఈ నెల 6వ తేదీన శ్రీ అక్కి చినపుల్లయ్య నాయకత్వాన 15 మందిగల పెదబీరవెల్లి దళం వారు కార్యాచరణ సమితి యిచ్చిన ఒక గంట గడువులో 10 మైళ్ళు నడచి మధిర వచ్చి సత్యాగ్రహం చేశారు. గేటువద్ద పోలీసులు అటకాయించారు. శాంతియుతంగా పికెటింగు చేస్తున్న వారిని అరెస్టుచేసి 5 గురిని దేశరక్షణ చట్టం క్రింద, తక్కిన 10 మందిని 151 సి. ఆర్.పి.సి క్రింద కేసులు పెట్టారు.

దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు చేయబడిన వారిలో శ్రీయుతులు అక్కి చినపుల్లయ్య, అక్కి సీతారామయ్య, వలగొండ వరసింహారావు, పేరాబత్తుని భూషణం, షేక్ కొండ్‌గార్లున్నారు.

ఈ నెల 4 వ తేదీన శ్రీ పోతినేని సూర్యనారాయణ, వారి పత్నిమణి లక్ష్మీదేవమ్మగార్ల నాయకత్వాన 30 మంది దెందుకూరు నుంచి ఊరేగింపుగా మధిర వచ్చి తహశీలు ఆఫీసు ముందు సత్యాగ్రహం చేశారు. మొత్తం ముప్పయిమందిలో 6 గురినిమాత్రం దేశరక్షణ చట్టంక్రింద అరెస్టుచేసి వరంగల్ సెంట్రలు జైలుకు పంపారు. వరంగల్ పంపినవారిలో శ్రీయుతులు గుర్రంరాజయ్య, బాజా రంగయ్య, మున్నసాని పుల్లయ్య, షేక్ దాదాసాహెబ్, పెనుమత్స వెంకటేశ్వరరావు. పోతినేని సూర్యనారాయణ గార్లున్నారు సత్యాగ్రహుల వద్ద బ్యాడ్జీలు, జండాలు, బ్యానరులు లాగుకొని స్వాధీనం చేసుకొన్నారు.

యీనెల 5 వ తేదీన శ్రీయుతులు దుక్కూరి రత్తయ్య, సెంటాల నారాయణ, నల్లమోతు లక్ష్మయ్యగార్లు, ఈటికుంట్ల గ్రామంనుంచి, తోట వెంకటేశ్వర్లు చిత్తారి మోతి వీరయ్య, రాఘ్రాపురంనుంచి జేటీ చిన పుల్లయ్య, వల్లాపురంనుంచి మధిరవచ్చి సత్యాగ్రహం చేయగా దేశ రక్షణ చట్టంక్రింద పైఅగ్గురిని అరెస్టుచేసి రిమాండులో వుంచారు

మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్‌లో మార్చి 6 వ తేదీన శ్రీ బాలకృష్ణ నాయకత్వాన 50 మంది సత్యాగ్రహం చేశారు.

రాజమండ్రి

అఖిలపక్ష కార్యాచరణ సమితి పిలుపునందుకొని శ్రీయుతులు ద్విభాష్యం కనకదుర్గం, బూదవరపు సూర్యనారాయణమూర్తిగార్ల నాయకత్వాన ఈనెల 6 వ తేదీ రాజమండ్రి తహసీల్‌కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిగింది.

దీనికిముందు మాజీ మంత్రి శ్రీ వి వి. నాగేశ్వరరావు, చిట్టూరి ప్రభాకరచౌదరి తదితర ట్రేడ్‌యూనియన్ కార్యకర్తల అధ్వర్యాన ఎట్టూ ప్రధానవీధులలో ప్రదర్శన జరిగింది. ప్రదర్శకులు అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దు చేయాలని, బంజర్లను సత్వరమే పేదలకు పంచాలని నినాదాలు యిస్తూ తాలూకా కార్యాలయం ముందుకు చేరగానే పోలీసులు అటకాయించారు. సత్యాగ్రహులు తాలూకా కార్యాలయం ద్వారం వద్ద పైకాయించి నినాదాలు యిచ్చారు

కార్యాచరణ సమితి తరఫున శ్రీయుతులు ఎ. బి. నాగేశ్వరరావు (మాజీ మంత్రి) చిట్టూరి ప్రభాకరచౌదరి తాలూకా ఆఫీసులోనికి వెళ్లి తహశీల్దారుకు సత్యాగ్రహ లక్ష్యాలను వివరించారు. గోకవరం గ్రామానికి చెందిన గ్రామ మాజీ కరణం గత 15 సంవత్సరాలుగా బంజరు భూములను సాగు చేసుకుంటున్న రైతులవద్దనుండి రశీదులు యివ్వకుండానే పెనాల్టీలు వసూలు చేస్తున్నారనీ. ఈ విషయంలో జోక్యం కలిగించుకుని రైతులకు న్యాయం చేకూర్చవలసినదిగా తహసీల్దారును కోరారు.

శ్రీ ద్విభాష్యం కనకదుర్గం నాయకత్వాన సత్యాగ్రహం చేసిన వారిలో శ్రీయుతులు సిద్దా వీరరాజు, వలిశెట్టి వెంకగోపాలరావు, పూజల చినవెంకన్న, కొంత అనుసున్న, రామోజు గింగయ్య, నాగోజు సోములు ఉన్నారు

శ్రీ బూదవరపు సూర్యనారాయణమూర్తి దళంలో సత్యాగ్రహం చేసిన వారిలో అంబర్కు సూర్యారావు ఇమ్మండి శ్రీరాములు, మేబూరిపాటి వెంకట్రామ కొండయ్యగార్లు ఉన్నారు

జాతీయ సత్యాగ్రహసమితికి చెందిన ఇద్దరు సభ్యులు శ్రీయుతులు శ్రీరంగపురం వెంకటశ్రీనివాసాచారి, బార్లంక సింహాచలం నేడు రాజమండ్రి సబ్‌కలెక్టరు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు.

కొవ్వూరు

పెల్లచింతలగూడెం గ్రామానికి చెందిన 19 మంది రైతులు శ్రీయుతులు అన్నమాన బ్రహ్మానందం, పల్లూరు భాస్కరరావుల నాయకత్వాన కొవ్వూరు తాలూకా కార్యాలయం ముందు ఈనెల 6 వ తేదీన సత్యాగ్రహం చేశారు.

పాలకొండ

పాలకొండ తాలూకాలో, పువ్వాడ, తుంబూకొండ, న్యామిల్లి, వల్లంకి, బుంబూరు గ్రామాలకు చెందిన 47 మంది శ్రీ కొరంగి కోమలయ్య నాయకత్వాన ఈ నెల 6 వ తేదీన పాలకొండ తహసీల్‌కార్యాలయముముందు సత్యాగ్రహం చేశారు. పోలీసులు వీరిని తాలూకా కార్యాలయం పరిసరాల్లో అటకాయించారు.

నర్సరావుపేట సామూహిక సత్యాగ్రహం

నరసరావుపేట తాలూకా అఖిలపక్ష కార్యాచరణసమితి కార్యదర్శి శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు నాయకత్వాన 8 వందల మంది సత్యాగ్రహులు నర్సరావుపేట తహసీల్ కార్యాలయం ముందు, ఆర్. డి. వో. కార్యాలయం ముందు ఈనెల 5 వ తేదీనసామూహిక సత్యాగ్రహం చేశారు. దీనికిముందు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది

ఈ సందర్భంలో అధికారులు తీవ్రమైన పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు

సత్యాగ్రహులు ఆర్. డి వో కార్యాలయం ఆవరణలో ప్రవేశించగానే పోలీసులు 50 మందిని అరెస్టుచేసి సాయంత్రం వదలివేశారు

తాలూకా ఆఫీసు మూసివేశారు. సత్యాగ్రహులు సాయంత్రం 5 గంటలవరకూ ఆఫీసు వరండాలో నినాదాలుయిస్తూ ఉన్నారు 2 వేలమందిప్రజలు, ఉద్యోగులు ఈ అపూర్వ దృశ్యాన్ని సానుభూతితో తిలకించారు.

ఈ సందర్భంలో ఖాశింరజిం బుర్రకథకూడ చెప్పించి ఇక్కడ జరిగిన సభలో శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు అదనపుశిస్తు భారాన్ని గురించి, సత్యాగ్రహ లక్ష్యాలనుగురించి ప్రసంగించారు. స్థానిక నాగార్జున ట్యుటోరియల్ కళాశాల, నవ్యాంధ్ర ట్యుటోరియల్ కళాశాలవారు సత్యాగ్రహులకు భోజనం ఏర్పాట్లు చేశారు.

పేలూరుకు చెందిన శ్రీయుతులు కందిమళ్ల రామయ్య, కందిమళ్లరాములు, మానికొండవారి పాలెం, గ్రామానికిచెందిన శ్రీ బద్దూరి వెంకటరెడ్డి, చిలకలూరిపేటకు చెందిన శ్రీ యుతులు మేకపోతుల నాగేశ్వరరావు, సయ్యద్ అజీజ్, పేరుపోయిన రాములు, గన్నవరం గ్రామానికి చెందిన శ్రీ మేడూరి కృష్ణారావు, గంగినపాలెం గ్రామానికి చెందిన చంద్రాజుపల్లి డేనియల్, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన చంద్రశేఖరం, యెండుగుంపాలెం గ్రామానికి చెందిన శ్రీ గట్టినేని రాఘవయ్య, యొద్దనపూడికి చెందిన బండారు వెంకట్రాయుడు ఈ సత్యాగ్రహ దళాలకు నాయకత్వం వహించారు. వీరు గాక కొన్నలగడ్డ, సంతమాగులూరు గ్రామాలకు చెందినవారు కూడ ఈ సామూహిక సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

గిద్దలూరు

శ్రీయుతులు పాదం వెంకటరంగయ్య, చెవ్వా వెంకటస్వామి, సిద్దం చిన్నబాలయ్య నాయకత్వాన జిల్లల చెరువు గ్రామానికిచెందిన 41 మంది కాలినడకన ఊరేగింపుగా గిద్దలూరు చేరి, తాలూకా కార్యాలయంముందు పికెటింగ్ చేశారు.

దీనికి ముందు గిద్దలూరు పట్టణంలో ప్రధాన వీధులగుండా మేళతాళాలతో, నినాదాలతో గొప్ప ఊరేగింపు జరిగింది.

సత్యాగ్రహులు తాలూకా కార్యాలయం ద్వారంముందు పికెటింగ్ జరుపుతుండగా పోలీసులు సత్యాగ్రహుల నందరినీ అరెస్టు చేశారు. సత్యాగ్రహుల వివరాలు తీసుకొని తరువాత వదలివేశారు.

సూర్యాపేట

సూర్యాపేట తాలూకా అన్నారంనుండి 60 మంది, సింగారంనుండి 21 మంది మొత్తం 81 మంది ఒక మహిళతోసహా నేడిక్కడ (7 వ తేదీ) సత్యాగ్రహం చేస్తున్నారు. ఇంతవరకు అరెస్టులు లేవు.

రు 24 కోట్ల మేరకు సప్లిమెంటరీ పద్దు

శాసనసభలో ఆర్థికమంత్రిచే ప్రతిపాదన

వ్యవసాయదార్లకు ఋణాలిస్తామని వివరణ

హైద్రాబాద్, మార్చి 7

రూ 24 కోట్ల మేరకు సప్లిమెంటరీ పద్దును ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇందులో రు. 7 కోట్ల 65 లక్షల మేరకు రైతులకు అప్పులివ్వడానికి ఉద్దేశించబడినట్లు మంత్రి చెప్పారు.

ఈ నిధుల నుండి స్థానిక సంస్థలకు, స్వర్ణకారులకు, సహకార సంఘాలకు, రాష్ట్ర విద్యుత్ బోర్డుకు, రైతులకు అప్పులిస్తామని ఆయన తెలియ చేశారు.

యిందులో 7 లక్షల మేరకు ఏలేరు పథకానికి, మరొకమొత్తాన్నినాగార్జున సాగర్‌కు ఉద్దేశించ బడిందని ఆయన అన్నారు.

సత్యాగ్రహులపై పోలీసుజులుం లేదట

హోంశాఖ పద్దుపై చర్చలో మంత్రి బుకాయింపు

హైద్రాబాద్, మార్చి 7

హోంశాఖపద్దుపై జరిగిన చర్చకు హోం మంత్రి నేడు సమాధానం చెప్పారు.

సత్యాగ్రహులపై లాఠీచార్జీలు జరుపుతున్నారని ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను గురించి ప్రస్తావించి పోలీసులు రైతులపట్ల చాల ఉదారంగానూ ఓర్పుగానూ వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

సత్యాగ్రహులు గేటు ప్రక్కన ఉండి సత్యాగ్రహం చేస్తున్నంతసేపు పోలీసులు జోక్యం కల్పించుకోవటం లేదనీ, గేటుకడ్డంగా నిలబడి అధికారులను తదితరులను లోనికి వెళ్ళనీయకుండా అడ్డుతున్నప్పుడే పోలీసులు ఈ జోక్యం చేసుకుంటున్నారని ఆయన అన్నారు.

నల్గొండ జిల్లాలో పరిస్థితి ప్రశాంతంగా వున్నదని చెప్పారు

ప్రతిపక్షాలు పెట్టిన కోత తీర్మానాలు వీగిపోయాయి.

ఇరిగేషన్ పద్దుపై చర్చ ప్రారంభం

హైద్రాబాద్, మార్చి 7

ఇరిగేషన్ పద్దుపై శాసనసభలో నేడు చర్చ ప్రారంభం అయ్యింది

ఎరిక్రపిలకాలు పనిపై ఈవేళ ఒక అర గంట చర్చజరిగింది

తంజావూరు సరస్వతీ గ్రంథాలయం

హైద్రాబాద్, మార్చి 7

తంజావూరుసరస్వతీగ్రంథాలయంలోనితెలుగుగ్రంథాలనుతీసుకురావడానికిప్రభుత్వంఏచర్యలు తీసుకున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సర్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం చెబుతూ, ఆ లైబ్రరీ ఇప్పుడు ప్రయివేటు లైబ్రరీగా మారినందున ఏచర్యా ఇంతవరకు తీసుకోలేదన్నారు.

రాష్ట్రాలపునర్విభజనజరిగినపుడు ఈలైబ్రరీలోని పుస్తకాల విషయమై ఒక అంగీకారం అటూ ఏమీచేసుకోలేదని, అయినా సభ్యులు ప్రదర్శింపచున్న ఆసక్తి దృష్ట్యా మద్రాసు ప్రభుత్వంతో ఈ విషయమై సంప్రదింపులు జరుపుతామని అన్నారు.

సైప్రస్ అమెరికా దేశాల మధ్య యింత వరకూ ఏ ఒప్పందమూ కుదరకపోయినప్పటికీ ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలు త్వరలోనే పునరుద్ధరించబడతాయని డీసౌమ్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

'సామ్రాజ్యవాదుల సృష్టి మలేషియానుఎదుర్కోండి'

ప్రపంచ అభ్యుదయకర దేశాలకు ఇండొనేషియా అధ్యక్షుడు సుకర్నో విజ్ఞప్తి

జకర్తా, మార్చి 6

అంతర్జాతీయ సామ్రాజ్యవాద శక్తుల సృష్టియైన మలేషియాను ప్రపంచంలోగల అభ్యుదయకర దేశాలన్నీ వ్యతిరేకించాలని ఇండొనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుతం జకర్తాను సందర్శిస్తున్న పోలెండు పార్లమెంటరీ ప్రతినిధి వర్గంతో సంభాషిస్తూ డా సుకర్నో ఈ విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రతినిధివర్గంవారు నిన్న ఇక్కడికి వచ్చారు, వారు ఈ ఉదయం డా సుకర్నోను సందర్శించారు.

సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడంకోసం అంతర్జాతీయ శక్తులన్నింటిని సమీకరించే బాధ్యతను ఇండోనేషియా స్వీకరించినదని అధ్యక్షుడు సుకర్నో ఆప్రతినిధివర్గంతో చెప్పినట్లు ఇండొనేషియా అధికార వార్తా సంస్థ 'అంటారా' తెలియజేసింది.

రేడియో

సోమవారం, మార్చి 9

శక 1885 ఫాల్గుణ 19

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం వా; 6-45 హై రిలే 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె వా 7-15 చతురంగం, 7-30 ఎమ్. రాధా శ్రీహరి 8-00 అం. వా, 8-15 హై రిలే, 8-30 హై వలె 9-00 సమాప్తి

మధ్యాహ్నం 11-30 రాష్ట్ర గానం, 11-40 హై రిలే 12-10 వార్తలు- వాఖ్యలు, 12-20 లలితసంగీతం 12-30 కార్మికులకు; 1-00 ఎం రాధా శ్రీహరి 1-30 ఫిల్మ్‌సంగీతం, 1-40 ఆం వా 1-50 తె. వా, 2-00 వాతావరణ సూచన, సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 గ్రాం వా, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకు, 7-00 తె వా, 7-15 గ్రామస్థులకు 7-30 విజయవాడలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు, 8-30 రాజకీయ వార సమీక్ష, 8-40 విజయవాడలో జరిగిన సంగీత కచేరిలనుండి కొన్ని ఘట్టాలు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం వా, 9-15 ఆంగ్లమున; 9 25 వాద్యబృందం 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-45 హై రిలే, 10-00 అఖిల భారత రూపక కార్యక్రమం, 10-30 అం వా, 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం. వా, 6-45 పెద్దింటి కొండదాసు నిర్గుణ వచనాలు, 6-55 [illegible] 7-00 తె వా, 7-15 వీణ, 8-0 అం వా 8-15 లలిత సంగీతం; 8-30 ఖయాల్ 9-0 వాతావరణసూచన, సమాప్తి

మధ్యాహ్నం 11-40 విశ్వ విద్యాలయాలకు 12-10 హై బి. వలె, 12-30 వి. రిలే; 1-00 ఖయాల్, 1-30 లలితసంగీతం, 1-40 ఆం వా, 1-50 తె. వా, 2-00 హై బి.వలె, 2-10 ఉ. వా, 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 గ్రాం. వా, 6-15 ప్రస్తుతాంశం; 6-20 కదంబ కార్యక్రమం, 7-00 తె వా, 7-15 ఖ్యామీగీత్, 7-30 హై బి. వలె 8-50 ఈ రోజు పార్లమెంటుసమీక్ష 8-55 ప్రస్తుతాంశం 9-0 అం వా, 9 15 ఉ. వా, 9-30 ఖయాల్, 9-45 నాటకకార్యక్రమం, 10-00 వి. రిలే 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ. వలె; 7.45 సమాప్తి

49 02 మీ (4990 కిలోసై)

8-00 హై. ఎ. వలె 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై ఎ వలె, 12-10 టి. ఎస్ బాలసుబ్రహ్మణ్యం 12-30 హై. ఎ. వలె; 2-00 మీనాక్షి - రామనాథన్; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 వి. రిలే, 8-30 రాజకీయ సమీక్ష వి. రిలే, 8-40 వి. రిలే 8-55 హై ఎ వలె; 9-15 ఆంగ్లమున, 9-25 విరామ సంగీతం 9-30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి - జన గణ మన;

మద్రాస్ - బి

211 8 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా; 6-45 మంగళగానం 7-00 తె వా; 7-15 వాద్యగోష్ఠి 7-30 వీణ; 8-0 అం. వా; 8-15 సమాప్తి.

211 8 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

మధ్యాహ్నం 12-00 కార్మికులకు; 12-30 1-00 కదంబం; 1-30 అం. వా; 1-40 గీత మంజరి; 1-50 తె వా; 2-00 సమాప్తి.

211.8 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా, 6-05 మ. ఎ వలె, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ తమిళం; 6-35 ముదికొండాన్ ఎల్. కృష్ణమూర్తి, 7-00 తె. వా; 7-15 సంగీతమాల, 7-30 నాద వాద్య కచేరీ, 7-50 శ్రోతల పరిచయం, 8-00 కోరిన పాటలు 8-30 ఎస్. ఎల్. గానసరస్వతి, 8-50 ఈ రోజు పార్లమెంటు సమీక్ష, 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా; 9-15 ఆంగ్లమున, 9-30 మూడవ తరగతి పెట్టె - నాటిక - తెలుగు, 9-45 సాహిత్య కార్యక్రమం; 10-00 అఖిల భారత రూపక కార్యక్రమం 10-30 అం వార్తలు 10-35 సమాప్తి - జన గణ మన.

మీరు ఎక్కడవున్నాసరే హైద్రాబాద్‌లో మీ అన్ని పనులు త్వరగాను, సులువుగాను, స్వల్పఖర్చుతోను జరిపించుకొనవచ్చును.
కావలసినవిషయముల వివరములతో వెంటనే
[illegible]- పోష్టుబాక్సు నెం 169,
హైదరాబాద్ అని వ్రాయండి

అమ్మకమునకు
తెనాలిలో డ్రైక్లీనింగ్ షాపు ఎక్విప్‌మెంట్- మెషినరీతో సహా వివరములకు:
ట్రిప్లెక్స్-స్టేషన్ రోడ్ - గుంటూరు.

[illegible] లేహ్యం
బంగారు చేరినది మేహము, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధినికలిగించును 20తు డబ్బీ రు 8-8-0
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భపాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-4-0, పోస్టేజి రు 1-1-0; మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం పి సి ఏ. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

ఫిలిం పరిశ్రమ జాతీయకరణ

లోక్‌సభలో అనధికార తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 6

ఫిలిం పరిశ్రమను జాతీయం చేయాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. జి. దూబే లోక్‌సభలో నేడు ఒక అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఈతీర్మానం అనధికార బిల్లులతీర్మానాలకు కేటాయించిన రోజున చర్చకువస్తుంది.

చేనేత సప్తాహము, వస్త్ర ప్రదర్శనము
1-3-64 నుండి 8-3-64 వరకు
విజయవాడ ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో జరుగును.
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ. పైన. 10 న. పైలు.
8-3-64 సాయంత్రం వినోద కార్యక్రమం
5.30 గం. నుండి 7 గం వరకు బహిరంగసభ
7 గం. నుండి 9 గం. వరకు నృత్యకళా నికేతన్, విజయవాడ వారిచే 'నీలినీడలు' నాటకం
9 గం నుండి 11 గం. వరకు ర. స సమాఖ్య, విజయవాడ వారిచే 'కీర్తిశేషులు' నాటకం



హోల్ సెల్లింగ్ ఏజంట్సు
నోగి సేల్సు కార్పొరేషను,
177 జగన్నాథ్ శంకర్ సేట్‌రోడ్, బొంబాయి

అదనపుశిస్తు చట్టానికి ఆంధ్ర రైతాంగం తీవ్ర వ్యతిరేకత

కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం కల్గించుకోవాలని లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి విమలాదేవి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 6

అదనపు శిస్తు భారానికి వ్యతిరేకంగా నేడు ఆంధ్ర రైతాంగంలో అసంతృప్తి పెల్లుబుకుతూందనీ, అన్ని రాజకీయాభిప్రాయాలకు చెందినవారు వేలకొలదిగా రెవెన్యూ కార్యాలయాల ఎదుట సత్యాగ్రహం చేస్తున్నారనీ, రైతాంగంలో ఎంత అసంతృప్తి ఉన్నదో ఆంధ్రప్రభుత్వం గుర్తించడంలో విఫల మౌతూంది గనుక కేంద్ర ఆహారమంత్రి వెంటనే ఆంధ్రప్రదేశ్ వెళ్లి అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి జోక్యం కల్గించుకోవడం అవసరమని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి వీరమాచనేని విమలాదేవి లోక్‌సభలో హెచ్చరించారు.

మార్చి 3 వ తేదీన బడ్జెట్‌పై సాధారణ చర్చలో పాల్గొంటూ శ్రీమతి విమలాదేవి ఇలా ప్రసంగించారు

ఇటీవల కాలంలో హెచ్చింపబడిన భూమి శిస్తు రైతాంగానికి తీవ్రాందోళన కల్గిస్తోంది రైతాంగం ఈ అదనపు శిస్తులను చెల్లించలేక పోతున్నారు. నూటికి 62మందిరైతులు రుణాల పాలై ఉన్నారని రిజర్వుబ్యాంకు రిపోర్టువలన తెలుస్తూంది. మహలనోబిస్ కమిటీ నివేదికలో గ్రామీణ ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో భూమి శిస్తు ఏ విధంగా పెరిగిందో చూడండి. 1956-57 లో 6 కోట్ల 96 లక్షలు, 1957-58 లో 9 కోట్ల 68 లక్షలు, 1958-59 లో 9 కోట్ల 84 లక్షలు, 1959-60 లో 10 కోట్ల 62 లక్షలు, 1960-61 లో 8 కోట్ల 58 లక్షలు, 1961-62 లో 9 కోట్ల 55 లక్షలు, 1962-63 లో 15 కోట్ల 66 లక్షలు, 1963-64 లో 17 కోట్లు వున్నది. ఈ అదనపు శిస్తుగాక లోకల్‌ఫండ్, విద్యా సెస్సులు చెల్లిస్తున్నారు. పరోక్ష పన్నులు రైతాంగంమీద ఏ విధంగా పడతాయో నేను చెప్పనక్కరలేదు. ద్వితీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా విధింతవలసినదిగా కేంద్రం చెప్పిన పన్ను రు 11 కోట్లు కాగా, ఇప్పుడు రు 21 కోట్లు విధించారు. రాష్ట్రం మొత్తం ఆదాయం 98కోట్ల 64లక్షలు, ఇందులో రు. 48 కోట్లు రైతాంగమే చెల్లిస్తున్నారు. ఈ అదనపు శిస్తులు గ్రామీణ ఆర్థికజీవితాన్ని, వ్యవసాయోత్పత్తిని తల్లక్రిందులుచేస్తాయి. గతసంవత్సరం 9 కోట్ల మేరకు అదనపుశిస్తు రైతాంగంపై విధింపబడింది. ఇటువంటి ప్రభావమైన బిల్లు పై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనాలని కూడా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి భావించలేదు. కదా సెలెక్టు కమిటీకి తగు వ్యవధి కూడా ఇవ్వలేదు. శాసనసభ ఉదయం సమావేశమైతే సెలెక్టు కమిటీ సమావేశం సాయంత్రం జరిపారు. శాసనసభ సాయంత్రం జరిగితే సెలెక్టుకమిటీ ఉదయం జరిపారు. ఇంత హడావుడిగా, [illegible] విధంగా దీనిని శ్రీ సంజీవరెడ్డి చట్టమొనర్చారు ఇందువలన రైతాంగంలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. తమ అసమ్మతి తెలియజేయడానికి ఆంధ్ర రైతాంగం సత్యాగ్రహం ప్రారంభించాలని నిశ్చయించారు కాని ఆనాడు దేశంలో అత్యవసర పరిస్థితి ఉండటంవలన సత్యాగ్రహాన్ని విరమించారు. ముఖ్యమంత్రి దీనిని అవకాశంగా తీసుకొని బిల్లును అప్పటికప్పుడే శాసనసభచే ఆమోదింపజేసి చట్ట మొనర్చారు.

సత్యాగ్రహోద్యమం

ఈ అదనపు శిస్తును రైతాంగం చెల్లించుకోలేని పరిస్థితిలో పడింది. వ్యవసాయం ఏమీ కిట్టుబాటు కానిదిగా తయారైంది. సామాన్య రైతాంగందివాలాతీశారు. జీవనాధారంకోసం వారు మరోచోటికి వెళ్లలేరు. మరోపని చేయలేరు అందుచేత వారు ఈ అదనపు శిస్తుకు తమ అసమ్మతి తెలియజేయాలని నిశ్చయించారు. ఫిబ్రవరి 8 వ తేదీ నుండి అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆంధ్ర ప్రదేశ్ అంతటా సత్యాగ్రహం ప్రారంభించింది. కమ్యూనిస్టు పార్టీ, ప్రజాపార్టీ, సోషలిస్టుపార్టీ, కలిసి ఈ ఉద్యమాన్ని సాగించుచున్నాయి. ఇప్పటికి (ఫిబ్రవరి నెలాఖరుకు) 50 వేల మంది సత్యాగ్రహంలో పాల్గొని జిల్లా, తాలూకా ఆఫీసుల ముందు శాంతియుత పికెటింగ్ సాగించారు. వేలాది స్త్రీలు ఇందులో పాల్గొంటున్నారు. సత్యాగ్రహంలోపాల్గొన్నది 50 వేలు అయినా ప్రదర్శనలలోను, ఊరేగింపులలోను లక్షలాది ప్రజలు పాల్గొంటున్నారు. అయితే ఈ ఉద్యమ తీవ్రస్వభావాన్ని ప్రభుత్వం యింకా గుర్తించలేదు. ఈ సత్యాగ్రహం చట్టవిరుద్ధమైనదిగా పరిగణిస్తామనీ, ఇది దేశభక్తి విరుద్ధం జాతీయ వ్యతిరేకం అని అన్నారు. ఇప్పుడు ఆమాట అనడంలేదు. దీనిని అణచివేయడానికి పూనుకున్నారు రాష్ట్రంలోఉన్న పోలీసు బలగాన్నంతనూ సమీకరించారు పోలీసులు తమ రోజువారీ పనులు చూడటంలేదు సత్యాగ్రహానికి వ్యతిరేకంగా సమాయత్తం చేశారు నల్గొండ, శ్రీకాకుళం, మెదక్, కృష్ణా మొదలైన జిల్లాల్లో పోలీసులు సత్యాగ్రహులపై లాఠీఛార్జి చేశారు మెదక్‌లో బాష్పవాయువుకూడాప్రయోగించారు. కృష్ణాజిల్లా గన్నవరంలో స్త్రీలను పోలీసులు బూటుకాళ్ళతో తన్నారు. ఇదీ ప్రభుత్వం అవలంబించుచున్న వైఖరి.

బంజర్ల పంపకం

మార్చి 6 వ తేదీనుండి స్వతంత్రపార్టీ రిపబ్లికన్‌పార్టీ జనసంఘంకూడా సత్యాగ్రహం ప్రారంభించుతున్నాయని తెలుపటానికి ఎంతో సంతోషిస్తున్నాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అన్ని విషయాలను దృష్టిలోపెట్టుకొని ఆలోచించడానికి బదులు ఈ ఉద్యమంలో పాల్గొనే రైతాంగాన్ని అణచివేయడానికి పూనుకొంది. రైతులెవరూ ఈ సత్యాగ్రహోద్యమంలో పాల్గొనడంలేదని ప్రభుత్వంఅంటూంది. రైతులు వివిధ రాజకీయాభిప్రాయాలకు చెందినవారు తమతమ జెండాలతో వచ్చి సత్యాగ్రహం చేస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించడానికికూడా ప్రభుత్వం నిరాకరిస్తూంది కేంద్ర ఆహారమంత్రి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళి అక్కడి పరిస్థితిలో జోక్యం కలిగించుకోవలసిందిగా కోరుతున్నాను ఇక్కడ కూచుంటే రాష్ట్ర ప్రభుత్వం పంపించే రిపోర్టులను మాత్రమే ఆయన చూడగలరు. దురదృష్టవశాత్తు మేము ఇచ్చే నివేదికలను ఆయన పరిశీలించరు అసలు సత్యాగ్రహమూలేదు. రైతులు పాల్గొనటమూ లేదు అని వీరు అంటారు. అందుచేత కేంద్ర ఆహార మంత్రి అక్కడకు వెళ్ళి ఎంత మంది రైతులు పాల్గొంటున్నారో, రైతాంగం ఎంత ఆందోళన చెందుతున్నారో స్వయంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

కిసాన్ సమ్మేళన్

భూమి శిస్తు సమస్యను బంజరు భూముల పంపకం సమస్యను జోడించి పరిశీలించాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో పేదలకు పంచడానికి 40 లక్షల ఎకరాల బంజరు భూమి ఉందని అధికారపూర్వకమైన లెక్కల వలననే తెలుస్తూంది. 1952 లో ఆంధ్ర ప్రభుత్వం ఈ భూములను పేదలకు పంచాలని ఆనాటి శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. 1954 లో ఈ పంపకం ప్రారంభించారు. ప్రస్తుతం కేంద్ర కార్మిక శాఖామంత్రిగా ఉన్న శ్రీ సంజీవయ్య, అప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన పేదలకు బంజరు భూములన్నిటిని పంచిపెట్టడానికి తగు చర్య తీసుకుంటానని అన్నారు.

శ్రీ సంజీవయ్య : పూర్తిగా కాదు.

శ్రీమతి విమలాదేవి : కొంతవరకు పంచారని నేను అంగీకరిస్తాను. కాని ఇప్పటికీ విశాలమైన [illegible], సాగుబడియోగ్యమైన బంజర్లు నిరుపయోగంగాపడిఉన్నాయి భూములు సాగుచేయడానికి ప్రజలున్నారు. కాని భూములు మాత్రం పంచరు. యుద్ధంలోకి వెళ్ళిన సైనికులు తిరిగి వచ్చేంతవరకు బంజరుభూముల పంపకం నిలుపుదలచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. సైనికులు తిరిగి వచ్చేవరకు బంజరు భూముల పంపకాన్ని యుద్ధ నిమిత్తం వాయిదావేయాలని కేంద్రం ఏమైనా ఆదేశం యిచ్చిందా? అని నేను అడుగుతున్నాను. అత్యవసర పరిస్థితి ఒక సంవత్సరం కొనసాగవచ్చు రెండేళ్ళు కొనసాగవచ్చు - ఆఖరికి యాభై వంద సంవత్సరాలుకూడా కొనసాగవచ్చునని ప్రధాని నెహ్రూ యిదివరకు చెప్పారు. అందుచేత సైనికులు ఎప్పుడు తిరిగివచ్చేదీ తెలియదు తిరిగివచ్చే సైనికులకు, భూమిలేని పేదలకుకూడా పంచడానికి తగినంత భూమి ఆంధ్రప్రదేశ్‌లో వుంది. అందుచేత వెంటనే ఈ బంజర్లను పంచడానికి తగు చర్యలు తీసుకోవాలి"

భూసంస్కరణలు

అంతకుముందు శ్రీమతి విమలాదేవి తన ప్రసంగంలో మన దేశంలో ఆహారోత్పత్తి, ఇతర వ్యవసాయోత్పత్తులు వెనుకబడి ఉండటానికి భూసంస్కరణలు సక్రమంగా అమలు జరగకపోవడమే కారణమన్నారు. గ్రామాలలో నూటికి ముగ్గురి చేతుల్లో నూటికి 30 వంతుల భూమి కేంద్రీకరింపబడి ఉందనీ, నూటికి 70 మంది గ్రామీణ ప్రజలు భూమిలేని లేదా కిట్టుబాటుకాని వ్యవసాయం చేస్తున్న వారు అయి ఉన్నారని, అందుచేత ఉత్పత్తి మందకొడిగా ఉంటూన్నదని అన్నారు.

ఒకవైపున గుత్త పెట్టుబడిదారులకు కోట్ల కొలది రూపాయలు వడ్డీ లేకుండా రుణాలు యిస్తారనీ, కాని రైతాంగానికి చిన్నచిన్న రుణాలు యివ్వడానికి ప్రభుత్వంవద్ద డబ్బు ఉండదని అన్నారు. బంగారు కంట్రోలు ఉత్తర్వుద్వారా గ్రామ సీమలలో సామాన్య రైతాంగానికి రుణ సౌకర్యం చంపివేసిందనీ అట్టి పరిస్థితులలో పెట్టుబడిలేక రైతాంగం వ్యవసాయాలు చేయలేకపోతూందని శ్రీమతి విమలాదేవి అన్నారు "రైతుకు రుణసౌకర్యాలు, అన్ని సౌకర్యాలు యిస్తున్నామని మంత్రులు చెబుతారు నేను పశ్చిమగోదావరి జిల్లానుండి వచ్చాను, అక్కడ ప్యాకేజీ పథకం అమలు జరుగుతోంది కాని, ఈ అన్ని పథకాలవలన గ్రామాలలోని ధనికరైతాంగానికి, పలుకుబడి గల్గినవారికి మాత్రం సౌకర్యాలు లభించుతున్నాయి. సామాన్యుడు ప్రణాళికకు వెలుపలే ఉన్నాడు అతను ప్రణాళికకు [illegible]" అన్నారు.

నాగార్జునసాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు

ధరలను తగ్గించడంలో కూడా ప్రభుత్వం విఫలమయిందనీ, ఫిబ్రవరి 20, 22 తేదీలలో దేశమంతటా 50 వేల మంది కార్మిక ప్రతినిధులు అధిక ధరలకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష సాగించారనీ ప్రభుత్వం ఈ ధరల సమస్యను పరిష్కరించకపోతే దొంగ వ్యాపారులు, అధిక లాభార్జనపరులు ప్రభుత్వంలో వున్న వారి మిత్రులు ప్రజావెల్లువలో కొట్టుకొనిపోక తప్పదనీ అన్నారు.

బొంబాయి ఈతకొలనువద్ద వర్ణ వివక్ష రద్దు

బొంబాయి, మార్చి 8

యూరపియనేతర జాతులవారి ప్రవేశానికి కూడా వీలుకలుగచేస్తూ బొంబాయి బ్రీచ్‌క్యాండ్ ఈతకొలను నిబంధనావళిని సవరించడానికి ఆ క్లబ్బు ధర్మకర్తలబోర్డు అంగీకరించిందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. పట్నాయక్ నేడు శాసనసభలో ప్రకటించారు.

ఈ కొలనువద్ద ప్రదర్శించుతున్న వర్ణ వివక్షకు నిరసనగా గత వారంరోజులుగా ఆందోళన జరుపుతున్న పరిస్థితులలో క్లబ్ ట్రస్టీబోర్డుకూ, ముఖ్యమంత్రికీ మధ్య ఈ ఒప్పందం కుదిరింది.

ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ట్రస్టీబోర్డు ధృవీకరించిన అనంతరమే తాము ఆందోళన విరమిస్తామని జాతి వివక్ష వ్యతిరేక ఆందోళనా కమిటీ ప్రకటించింది.

ముఖ్యమంత్రి ప్రకటనలో వివరించబడకుండా అస్పష్టంగావున్న విషయాలను గురించి చర్చించడానికి ఆందోళనాకమిటీ ట్రస్టీబోర్డుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తాము వ్రాశామని వారన్నారు.

ప్రస్తుతమున్న క్లబ్బు నిబంధనలప్రకారం ఆదివారంనాడు యూరోపియనేతరులకుప్రవేశం వుండదు.

జైసుఖ్‌లాల్ హాథీ దేశ వ్యవహారాల సహాయ మంత్రిగా నియామకం

న్యూఢిల్లీ, మార్చి 8

ప్రస్తుతం సరఫరాలు, సాంకేతికాభివృద్ధికి సంబంధించిన శాఖకు మంత్రిగావున్న శ్రీ జైసుఖ్‌లాల్‌హాథీని దేశవ్యవహారాల సహాయ మంత్రిగా రాష్ట్రపతి నియమించినట్లు నేడొక పత్రికా ప్రకటన వెలువడింది

ఇప్పుడు దేశ వ్యవహారాల సహాయ మంత్రిగా పని చేస్తున్న శ్రీ ఆర్ యస్ హజర్నవీస్ సరఫరాల, సాంకేతికాభివృద్ధి శాఖమంత్రిగా నియమించబడ్డారు.

సైప్రస్ సమస్యా పరిష్కారానికై మకారియోస్ విజ్ఞప్తి

నికోషియా, మార్చి 8

సైప్రస్‌లో గ్రీకు జాతీయుల చేతులలో పట్టుబడ్డ సైప్రస్ టర్కీ జాతీయులను రేపటి కల్లా రెడ్‌క్రాస్ సంఘానికి అప్పచెప్పవలసిందిగా సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నేడు ఉత్తరువు జారీచేశారు.

అదేవిధంగా సైప్రస్‌లోని టర్కీ జాతీయులు కూడ ఇదే వైఖరి అవలంబించగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

దేశంలో శాంతి, భద్రతలనుకాపాడే పూర్తి బాధ్యత సైప్రస్ ప్రభుత్వానిదే నన్న వాస్తవాన్ని భద్రతాసంఘం గుర్తించిందని మకారియోస్ తెలియజేశారు. దీనికై అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా సైప్రస్ ప్రభుత్వాన్ని భద్రతాసంఘం కోరింది అవసరమైతే ఐరాస దళాలు ఈ కర్తవ్యంలో తోడ్పడగలవని ఆయన అన్నారు.

త్రిపుర సరిహద్దును దాటి తూర్పుపాకిస్తాన్ రైఫిల్‌దళాలు, వ్యక్తులు భారత భూభాగంలో ప్రవహించడంపట్ల త్రిపుర ప్రభుత్వం తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికి నిరసన తెలియజేసింది.

బియ్యం, గోధుమ ధరల పెరుగుదల

శాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి ఒప్పుకోలు

హైదరాబాదు, మార్చి 8

నేడు శాసనసభలో ఆహార వ్యవసాయశాఖ పద్దులపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ బలరామిరెడ్డి సమాధానమిస్తూ, రాష్ట్రంలో ఆహార ధాన్యాల ధరలు ముఖ్యంగా బియ్యం, గోధుమల ధరలు పెరిగినాయని ఒప్పుకున్నారు. బియ్యంధర రాజధానిలో కిలో 60 నయా పైసలు, ఇతరచోట్ల కిలో 56 న పై. లుగా ప్రభుత్వం నిర్ణయించిందనీ, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించే మిల్లర్లనూ, వర్తకులనూ కఠినంగా శిక్షిస్తామనీ అన్నారు.

ఆహార వ్యవసాయశాఖ పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చకు మంత్రి శ్రీ బలరామిరెడ్డి సమాధానమిస్తూ, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తృతీయ ప్రణాళికా లక్ష్యం 90 97 లక్షలని తెలిపినారు. ఇర్రిగేషన్ పథకాల ద్వారానూ, పరపతి సౌకర్యాల ద్వారానూ, రసాయనిక ఎరువుల సప్లయి ద్వారానూ యీ లక్ష్యం సులభంగా సాధించవచ్చునని అన్నారు వచ్చే సంవత్సరాంతానికి ఎరువుల సరఫరాలు 5 లక్షల టన్నులకు పెరగగలవనీ, యీ ఏడు నిల్వలు 4 లక్షల టన్నులు ఉండగలవనీ తెలిపినారు.

ఆహార ధాన్యాల ధరలు పెరిగినాయని మంత్రి ఒప్పుకున్నారు. ముఖ్యంగా బియ్యం, గోధుమల ధరలు పెరిగినాయనీ, గోధుమల ధరల విషయంలో మనం చేయగలిగింది ఏమీ లేదనీ, చౌకదుకాణాల ద్వారా, సహకార సంఘాల ద్వారా ప్రజల యిబ్బందులు తొలగించడానికి ప్రయత్నిస్తామనీ అన్నారు. బియ్యం ధర కిలో1 కి రాజధానిలో 60న పైలుగానూ, యితరచోట్ల 56 న.పై లుగానూ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అన్నారు.

మిల్లర్లూ వర్తకులూ చట్టబద్ధంగా వ్యవహరిస్తారా అని చాలామంది సభ్యులు వెలిబుచ్చిన సందేహాలకు సమాధానంగా, అటువంటివారిపైన కఠినశిక్షలు విధించడానికి ప్రభుత్వం వెనుకాడదని మంత్రి అన్నారు ప్రభుత్వం ధరలను అదుపులో పెడుతుందని మంత్రి హామీ యిచ్చారు.

కేంద్రప్రభుత్వం నిర్ణయించిన బియ్యం సేకరణధర అవాస్తవికంగానూ, గిట్టుబాటు కానట్టిదిగానూ ఉందని అంటూ, ధర పెంచాలని రాష్ట్రప్రభుత్వం చేసిన అభ్యర్థనను కేంద్రం అంగీకరించిందని మంత్రి అన్నారు.

రైతులకు రుణ సౌకర్యాలను గురించి మాట్లాడుతూ, స్వల్పకాలిక మధ్యకాలిక రుణాలు గత ఏడు 25 కోట్లకు పెంచినామనీ, ఈ ప్రణాళికాంతానికి 45 కోట్లు అవుతాయనీ, దీర్ఘకాలిక రుణాలు ప్రణాళికాంతానికల్లా 8 కోట్లు అవుతాయనీ మంత్రి అన్నారు.

బెల్లం ధరలు

బెల్లంధర తగ్గిందన్న ఆందోళనకు సమాధానంగా, బెల్లంధర నిరుడు టన్నుకు రు 54-30 వరకూ వుందనీ, అంతకుముందు సంవత్సరం టన్నుకు ఇరవై ఏనిమిదిరూపాయలు మాత్రమే వుందనీ ఈ ఏడు చిత్తూరులో రు 68, హిందూపురంలో రు 89 లు వుందనీ మంత్రి అన్నారు

పంచదార ఈ ఏడు 232 వేల టన్నులు ఉత్పత్తి కాగలదనీ, రెండేండ్ల క్రితం 171 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయిందనీ మంత్రి అన్నారు.

పొగాకు

పొగాకు కొనుగోలు చేసే ఉద్దేశంతో ప్రభుత్వవాణిజ్య సంస్థ ప్రతినిధి ఒకరు గుంటూరు వెళ్లుతున్నారని మంత్రి అన్నారు. వ్యవసాయశాఖ వారి హెచ్చరికలనూ, కొనుగోలుదార్ల హెచ్చరికలనూ వినకుండా రైతులు అదనంగా 85 వేల ఎకరాలలో పొగాకు వేసినందువల్లనే యీ నాడు యిబ్బందులు కలుగుతున్నాయని మంత్రి అన్నారు. తక్కువగ్రేడు పొగాకును కొనడానికికూడ రష్యా సమ్మతిస్తున్నదనీ, రష్యాకు సొంత సిబ్బంది లేనందువల్ల దళారులద్వారానే కొనుగోలుచేయబోతున్నదనీ మంత్రి అన్నారు.

హైదరాబాదునగరంలో 500 పాల సరఫరా కేంద్రాలు పెట్టదలచినామనీ, కోనసీమలో మత్స్యపరిశ్రమాభివృద్ధికి రు 46 లక్షల ప్రణాళిక తయారౌతున్నదనీ మంత్రి అన్నారు.

సైప్రస్‌లోని ఐరాస శాంతి సైనికదళాలకు కమాండరుగా భారతదేశానికిచెందిన లెఫ్టినెంట్ జనరల్ ప్రేమ్‌సింగ్‌గ్యానీ నియమించబడ్డారు.

ముఖ్యమంత్రి ప్రకటన యధార్థ విరుద్ధం

అ. భా. కిసాన్‌సభ సహాయకార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు ప్రకటన

హైద్రాబాద్, మార్చి 5

పంపిణీకి లాయికీ అయిన బంజరుభూములు 7 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నాయని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన చాలా ఆశ్చర్యకర మయినదిగా వుందని అది యధార్థ విరుద్ధ మయినదని అఖిలభారత కిసాన్ సభ సహాయ కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు నేడొక ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో యిలా వుంది:

"పంపిణీకి 7 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నదనిముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిచెప్పటం చాలా ఆశ్చర్యకరం. పంటల నివేదికలో ఒక అంకెవుంటే, ఆర్థిక గణాంకశాఖ మరొక అంకె చెబుతున్నది. వీటిలో ఏది సరియైన అంకె.

30 లక్షల ఎకరాల బంజరు ఒక తెలంగాణాలోనే ఉన్నదన్న సంగతి ముఖ్యమంత్రి మర్చిపోయారా?

చెట్లులేని అడివి పోరంబోకు పొలాలు, చెరువు లోతట్టు భూములు అనేక లక్షల ఎకరా లున్నాయి. వీటిలో అత్యధికభాగం ఇప్పటికే సాగులో వున్నాయి కాని ఈ భూముల సత్వర పంపిణీకి ప్రభుత్వ ఆర్డర్లు అడ్డంకిగా తయారయ్యాయి అందువల్ల ఈ భూములన్నింటినీ గణనలోకి తీసుకుంటే, పంచడానికి వీలయిన బంజరు 50 లక్షల ఎకరాల వరకూ ఉంటుందని ఈ భూము లన్నింటినీ సత్వరమే పేదలకు పంచాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం కోరుతున్నాయి ప్రభుత్వం తన వైఖరిని ఇప్పటికయినా పునః పరిశీలించి ఆయా భూములను ప్రస్తుతం సాగుచేస్తున్న పేదలకు పట్టాలిస్తుందని ఆశిస్తున్నాను. ఈ డిమాండ్ నెరవేరేవరకు సత్యాగ్రహాన్ని వ్యవసాయ కార్మికులు, రైతులు కొనసాగిస్తారని మరోసారి హెచ్చరిస్తున్నాను.

పెండ్లికానుక

దగ్గులూరు, మార్చి 8

పశ్చిమ గోదావరిజిల్లా దగ్గులూరు శ్రీ దాట్ల నర్సింహరాజు, శ్రీమతి వెంకట లక్ష్మీకాంతం గార్ల వివాహం సందర్భంలో వధూవరులు కమ్యూనిష్టుపార్టీకి రు 10 లు కానుకను యిచ్చినారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు: మంత్రి సంతృప్తి

హైదరాబాద్, మార్చి 8

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తృప్తికరంగా వున్నట్లు మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

అసెంబ్లీలో హోంశాఖ పద్దులను ప్రవేశ పెడుతూ, గత సంవత్సరంకంటె కొద్దిగా మాత్రమె ఈ పద్దు పెరిగిందని 6.96 కోట్ల రూపాయల పద్దు ప్రతిపాదించారు.

సమీక్షింపబడుతున్న సంవత్సరంలో [illegible] హత్యలు జరిగాయనీ అంతకు ముందు యేడు 840 జరిగినాయనీ మంత్రి అన్నారు.

మైసూరు, మహారాష్ట్రల దొంగలముఠాలు తెలంగాణా సరిహద్దు జిల్లాలలో బందిపోటు చర్యలు సాగిస్తున్నందువల్ల, వాటిసంఖ్య గతంలోకంటె 25 శాతం పెరిగిందనీ, ఈయేడు మొత్తం 55 బందిపోటు దొంగతనాలు జరిగినాయనీ మంత్రి అన్నారు. ఇళ్ళలో చోరీలు ఈయేడు 5382 జరిగినాయనీ, మామూలు దొంగతనాలు మొత్తం 9589 (గత సంవత్సరంకంటే 672 యెక్కువ)జరిగాయనీ మంత్రి అన్నారు.

సెక్యూరిటీ కేసులు 14 390 మంది మీద నమోదు చేయబడినాయనీ, 11,721 మంది నుండి సత్ప్రవర్తన హామీకత్తులు తీసుకోబడినాయనీ మంత్రి అన్నారు

రాష్ట్రంలో మొత్తం 1232 దోపిడీలు జరిగినాయనీ, గత యేడాదికంటె తగ్గినాయనీ మంత్రి అన్నారు.

బోగోలు పంచాయతీ (నెల్లూరుజిల్లా)

వేలం నోటీసు

బోగోలు గ్రామ పంచాయతీకి సంబంధించిన దినసరి మార్కెట్లో 1964-65 సంవత్సరమునకు ఫీజులు వసూలు చేసుకొనే హక్కును 20-3-64 తేది శుక్రవారం సా॥ 4 గంటలకు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగముగ వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు పంచాయతీ నిర్ణయించిన షరతులకు లోబడి, సరియైన [illegible] పాల్గొనవలయును.

1. బోగోలు [illegible] మార్కెట్టులో 1964-65 సం॥ [illegible]

పై తెలిపిన [illegible] యతీ ఆఫీసు పని వేళలందు [illegible] వచ్చును.

(సం॥) [illegible]
ఎగ్జిక్యూటివ్ ఆఫీ[illegible]
గ్రామ పంచాయతీ కార్యాలయం,
బోగోలు, 4-3-64

ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము
పనితో మీకు అలసిపోవటం...పనిచేయటానికి తగినశక్తిని పొందలేక పోవటం లేక జబ్బులతో బాధపడటం...లేక ఒక వేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.
ఈపరిస్థితులలో మీరుగమనిక రెండు చెంచాల మృతసంజీవనితో నాలుగు చెంచాల మహాద్రాక్షారిష్ట (6 సంవత్సరాల నాటిది) కలిపి సేవించిన యెడల మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.
సాధనా ఔషధాలయ-ఢక్కా
36 సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48
అధ్యక్ష డా॥ జోగేశ్ చంద్రఘోష్
ఎమ్. ఎ. ఆయుర్వేదశాస్త్రి.
ఎఫ్. సి. యస్ (లండన్)
ఎమ్. సి. యస్ (అమెరికా) భాగల్పూర్ కాలేజి మాజీ రసాయన శాస్త్రజ్ఞులు
మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(6 సంవత్సరముల నాటిది)
కలకత్తా కేంద్రము : డా॥ నరేశ్ చంద్ర ఘోష్ ఎం. బి. బి. యస్.(కలకత్తా)ఆయుర్వేదాచార్య.

సంపాదకవర్గం: [illegible] రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి. [illegible]. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్. [illegible] రాజగోపాలరావు. స్వతంత్ర ప్రెస్ (ప్రింటర్స్) విజయవాడ-4.